కపిల్ చిట్స్ తోడుంటే కనక మహాలక్ష్మి మీ వెంటే
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
46 Years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

ESTD: 1999
www.voodayam.com

# వుదయం

హైదరాబాద్ | 22-05-2026 శుక్రవారం | సంపుటి : 27 | సంచిక : 80
SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY
రూ. 3.00 | పేజీలు : 12 VOODAYAM Telugu DAily
Simultaneously Published from Hyderabad, Adilabad, Karimnagar, Khammam, Guntur & Warangal
Follow us on

కపిల్ చిట్స్ తోడుంటే కనక మహాలక్ష్మి మీ వెంటే
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
46 Years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

# ధరణి తెచ్చిన తిప్పలు తప్పిస్తాం...

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం
- రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పుల్లో ముంచినా.. సంక్షేమానికి వెనకడుగు వేయం

**రూ.8.18 లక్షల కోట్లు**




**వుదయం డెస్క్, మే 21 (వుదయం):**

గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు, ధరణి పోర్టల్‌లోని లోపాలతో పేదలు, రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు. నాడు గడీల పెత్తనంలో బందీ అయిన భూ రికార్డులను విడిపించి, భూములపై పేదలకే సర్వాధికారాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. గురువారం ఖమ్మం జిల్లా సత్తుపల్లిలోని ఎంఆర్ గార్డెన్స్ లో స్థానిక శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి మండలాలకు సంబంధించిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రజా దర్బార్' సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి.. వందలాదిగా తరలివచ్చిన ప్రజల నుంచి స్వయంగా వినతులు స్వీకరించి, గత ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**అకౌంట్లలోకి కాసులు**

ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని గత పాలకులు అడ్డగోలుగా రూ.8 లక్షల 18 వేల కోట్ల అప్పుల కుప్పగా మార్చారని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. అప్పులు ఉన్నాయని నెపంతో మేము చేతులు ముడుచుకుని కూర్చోలేదని చెప్పారు. ఉన్న వనరులతోనే పేదవాడికి భద్రత, భరోసా కల్పిస్తున్నట్లు వివరించారు. గత పాలకుల కాలంలో ఎన్నికలు రాగానే ఇందిరమ్మ ఇళ్ల పేరుతో బొమ్మలు చూపించి ఒట్టి కాగితాలకే పరిమితం చేశారన్నారు. కానీ తమ ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదిలోనే రూ.22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇళ్లు మంజూరు చేసిందని చెప్పారు. ఇప్పటికే 1.25 లక్షల ఇళ్లు పూర్తి కాగా, జూన్ నాటికి మరో లక్ష ఇళ్లు సిద్ధమవుతాయని వివరించారు. వచ్చే జూన్ 2న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీని ఘనంగా ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. హైదరాబాద్‌లో బటన్ నొక్కితే ఒక్క రూపాయి లంచం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే ప్రతి సోమవారం నిధులు జమ చేస్తున్నామన్నారు. ఇళ్లు కట్టుకునే పేదలకు ములకలపల్లి క్వారీ నుంచి నాణ్యమైన ఇసుకను ఉచితంగా అందిస్తామని చెప్పారు. గత పాలకుల హయాంలో నిరుద్యోగులను రోడ్డున పడేస్తే.. తమ ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్లలోనే 72వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, త్వరలోనే మరో కొత్త కొలువుల ప్రకటన రాబోతుందని తెలిపారు.

**కాలపరిమితి లోగా భూముల కొలతలు.. పహాణీల్లో పేర్లు**

సత్తుపల్లి పట్టణ పరిధిలోని 399 సర్వే నంబర్ అంశంతో పాటు, చుట్టుపక్కల 9 గ్రామాల్లో ఉన్న దాదాపు 6,500 ఎకరాల భూ సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు.

పేదపల్లి, నారాయణపురం పరిసరాల్లోని 5,500 ఎకరాల పైచిలుకు భూములను క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో కొలతలు (సర్వే) చేపట్టి, స్వాధీనంలో ఉన్న అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని, పహాణీలలో వారి పేర్లు ఎక్కించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియ వేగంగా పూర్తి కావడానికి రైతులు, స్థానికులు అధికారులకు సహకరించాలని కోరారు. పాత ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన నిధుల బకాయిలు, ఇతర పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని, ఒకట్రెండు రోజుల్లోనే ఫలితాలు వస్తాయని చెప్పారు.

**అటవీ అడ్డంకులు వద్దు...**

రుద్రాక్షపల్లి, కొకపాడు, తాళపెంట, రామచంద్రాపురం, వెంకటగిరి సహా సరిహద్దుల్లోని 1012 గ్రామాల్లో నెలకొన్న అటవీరెవెన్యూ భూముల వివాదాలపై మంత్రి కఠిన ఆదేశాలు జారీ చేశారు. "ఈ వర్షాకాలం ప్రారంభం అయ్యేలోపే అటవీ సరిహద్దులను కొలిచి తేల్చాలి. మిగిలిన రెవెన్యూ భూమిలో తరతరాలుగా సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాలు ఇచ్చే బాధ్యత నాదే" అని మంత్రి భరోసా ఇచ్చారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాలు పొందిన రైతులు సాగు కోసం బోర్లు వేసుకుంటుంటే అటవీ శాఖ అధికారులు ఎక్కడా అభ్యంతరాలు పెట్టవద్దని, జిల్లా అదనపు కలెక్టర్, ఉప కలెక్టర్లు ఈ వ్యవహారాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

# తెలంగాణ రైల్వే నెట్‌వర్క్ ను బలోపేతం చేస్తాం

## కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ మే 21 (ఎఎంఎస్) :**



తెలంగాణలో రైల్వే నెట్‌వర్క్ అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం పూర్తి అంకితభావంతో పనిచేస్తోందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. హైదరాబాద్ ప్రయాణికులకు ఎంతో కీలకమైన ఎంఎంటీఎస్ సేవలను మరింత మెరుగుపరిచేందుకు వీలుగా, త్వరలోనే ఉన్నతాధికారులతో ప్రత్యేక భేటీ నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి న్యూఢిల్లీలో గురువారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టుల పురోగతి, కొత్తగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, రైల్వే లైన్ల ఎలక్ట్రిఫికేషన్‌పై సుదీర్ఘంగా సమీక్షించారు. రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పన, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా సాగుతున్న సుమారు 42 ప్రధాన రైల్వే అభివృద్ధి పనుల ప్రస్తుత స్థితిగతులపై ఈ సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల సామాన్య, మధ్యతరగతి ప్రయాణికులకు అత్యంత కీలకమైన కొత్త రైల్వేలైన్లు, హైస్పీడ్ రైల్ కారిడార్ పనుల పురోగతి, ఎంఎంటీఎస్ రైలు సర్వీసుల విస్తరణ, వాటి పురోగతిపై ఇరువురు నేతలు చర్చలు జరిపారు.

# టెయిల్ స్ట్రైక్ కారణంగా ఎయిర్ ఇండియా విమానం నిలిపివేత

**న్యూఢిల్లీ, మే 21 (వుదయం):**




గురువారంనాడు ఢిల్లీ నుండి బెంగళూరు వెళ్తున్న ఒక ఎయిర్ ఇండియా విమానం ల్యాండింగ్ సమయంలో 'టెయిల్ స్ట్రైక్'కు గురైంది. ఈ ఘటన జరిగిన వెంటనే విమానాన్ని నిలిపివేశారు. విమానంలో ఉన్న ప్రయాణికులందరూ, సిబ్బంది క్షేమంగా ఉన్నారని విమానయాన సంస్థ తెలిపింది. ప్రయాణికులందరినీ సురక్షితంగా విమానం నుండి దించేశామని వారు పేర్కొన్నారు.

విమానంలో 179 మంది ప్రయాణికులు ఉన్నారు.

ఈ ఘటన తర్వాత, ఎఐ2651 విమానాన్ని నిలిపివేసినట్లు విమానయాన సంస్థ తన ప్రకటనలో తెలిపింది. దీనికి వివరణాత్మక తనిఖీ నిర్వహిస్తారు.

హిందుస్థాన్ టైమ్స్ నివేదిక ప్రకారం, ఆ విమానంలో 179 మంది ప్రయాణికులు ఉన్నారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ, నిర్దేశిత విధానాలకు అనుగుణంగా ఈ ఘటనపై విచారణ జరుపుతామని విమానయాన సంస్థ తెలిపింది.

తనిఖీల నిమిత్తం విమానాన్ని నిలిపివేశారు కాబట్టి, బెంగళూరు నుండి ఢిల్లీకి వెళ్లాల్సిన తిరుగు ప్రయాణ విమానం (ఎఐ2652) రద్దయింది. ప్రయాణికుల కోసం వీలైనంత త్వరగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు విమానయాన సంస్థ పేర్కొంది.బెంగళూరు విమానాశ్రయంలోని గ్రౌండ్ సిబ్బంది ప్రభావిత ప్రయాణికుల కోసం అన్ని అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారని ఎయిర్ ఇండియా ప్రతినిధి తెలిపారు. కలిగిన అసౌకర్యానికి ఎయిర్ ఇండియా చింతిస్తోంది. మా ప్రయాణికులు, సిబ్బంది భద్రతే మాకు అత్యంత ప్రధానమైన విషయం అని ఆయన అన్నారు.

**టెయిల్ స్ట్రైక్ అంటే ఏమిటి?**

అంతర్జాతీయ విమాన రవాణా సంఘం (ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్) ప్రకారం, టేకాఫ్, ల్యాండింగ్ లేదా గోఅరౌండ్ సమయంలో విమానపు తోక రన్‌వేను తాకినప్పుడు టెయిల్ స్ట్రైక్ సంభవిస్తుంది, దీని ఫలితంగా నియంత్రణ కోల్పోవడం (ఎల్ ఒసి), రన్‌వే నుండి పక్కకు వెళ్లడం (ఆర్ఇ) వంటి పరిణామాలు సంభవించవచ్చు.

ఇలాంటి సంఘటనలలో ప్రాణనష్టం జరిగే అవకాశాలు తక్కువగా ఉన్నప్పటికీ, తోక భాగం నేలను తాకడం వల్ల విమానానికి గణనీయమైన నష్టం వాటిల్లవచ్చు. దీనివల్ల విమానానికి నిర్వహణ, మరమ్మతులు అవసరమవుతాయి, ఫలితంగా ప్రభావిత విమానయాన సంస్థలకు ఆదాయ నష్టం వాటిల్లుతుంది.



**హైదరాబాద్, మే 21 (ఎఎంఎస్) :**

# మీ పాలనకు రోజులు దగ్గరపడ్డాయి

- ఈ నెల 23న కేబినెట్ సమావేశంలోనైనా రైతు సమస్యలపై చర్చించాలి
- చనిపోయిన రైతుల కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ప్రకటించాలి
- సీఎం రేవంత్ రెడ్డి కి కేటీఆర్ బహిరంగ లేఖ

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనకు రోజులు దగ్గరపడ్డాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో సంబరంగా సాగిన సాగును కష్టాల కడలిలో ముంచెత్తిన మీ పాపానికి ఇప్పటికే వెయ్యి మందికి పైగా రైతులు ఆత్మహత్యల పాలయ్యారని సీఎం రేవంత్ రెడ్డి పై మండిపడ్డారు. రైతుల ఆర్తనాదాలు ఏమాత్రం వినిపించుకునే తీరిక లేకపోవడం దారుణమన్నారు.వ్యవసాయాన్ని పాతాళంలోకి నెట్టిన మీ దద్దమ్మ పాలనపై ఇప్పటికే రైతుల్లో తిరుగుబాటు మొదలైందని చెప్పారు. 60 రోజులు గడిచినా కొనుగోలు కేంద్రాల్లో కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు మరణశాసనం రాసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రమంతా రైతుల నిరసనలు హోరెత్తుతున్న ఈ తరుణంలో 23న నిర్వహించే కేబినెట్ సమావేశంలోనైనా లెంపలేసుకుని దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సూచించారు. వేలాది కొనుగోలు కేంద్రాల్లో గుట్టలుగా పేరుకుపోయిన ప్రతి పంటను కొని వెంటనే రైతుల కష్టానికి ప్రతిఫలాన్ని అందించాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల వద్ద కన్నుమూసిన రైతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేకపోతే మీరు చరిత్రలో ఎప్పటికీ రైతు ద్రోహిగానే మిగిలిపోతారని హెచ్చరించారు. రాష్ట్రంలో పంటల కొనుగోళ్లలో నెలకొన్న తీవ్ర సంక్షోభం, రైతుల అవస్థలపై కేటీఆర్.. గురువారం సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. రెండు నెలలుగా కొనుగోలు కేంద్రాల్లో రైతులు అష్టకష్టాలు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం లేదని మండిపడ్డారు. ఈ నెల 23న జరగబోయే కేబినెట్ మీటింగ్‌లోనైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో తొమ్మిదిన్నరేళ్లపాటు కొండంత ధైర్యంతో బతికిన అన్నదాత నేడు ఆత్మవిశ్వాసం కోల్పోయి రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు దశాబ్దాల పాటు పడ్డ కష్టాలు శాశ్వతంగా తీరిపోయాయని సంబరంగా సాగుచేసుకుంటున్న రైతు నోట్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే

మిగతా 2లో..

# ప్రధాని మోడీకి ఆర్థిక వ్యవస్థపై కొత్త జ్ఞానం అవసరం కాంగ్రెస్

**వుదయం డెస్క్, మే 21 (ఎఎంఎస్)**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జ్ఞానంతో ఎన్నికలను నిర్వహిస్తున్నారేమో' కానీ, ఆర్థిక సవాళ్లను ఎదుర్కోవడానికి కొత్త జ్ఞానం అవసరమని ఆరోపిస్తూ, భారత ఆర్థిక వ్యవస్థపై కాంగ్రెస్ గురువారం ఆందోళన వ్యక్తం చేసింది. భారత ఆర్థిక వ్యవస్థపై సెంటిమెంట్ ఎంతగా దిగజారిందంటే, మోడీ ప్రభుత్వానికి గట్టి మద్దతుదారులు కూడా బహిరంగంగా తమ ఆందోళనలను వ్యక్తం చేయడం ప్రారంభించారని కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ పేర్కొన్నారు. ద్రవ్యోల్బణ అంచనాలు తీవ్రంగా పెరిగాయి, అయితే వృద్ధి అంచనాలు గణనీయంగా తగ్గాయి. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) క్షీణిస్తూనే ఉన్నాయి. వినియోగదారులు తమ వినియోగాన్ని తగ్గించుకోవాలని ప్రధానమంత్రి ఇప్పుడు బహిరంగంగా కోరారంటే సరఫరా గొలుసులను (సప్లై చైన్‌లను) ఎంత దారుణంగా నిర్వహించారో అర్థమవుతుందని ఆయన అన్నారు. ఈ ఆందోళనలలో కొత్తదనం ఏమీ లేదు. భారత జాతీయ కాంగ్రెస్ కొంతకాలంగా వీటిని లేవనెత్తుతూనే ఉంది. వీటిలో అత్యంత ముఖ్యమైనది మందకొడిగా ఉన్న పెట్టుబడుల వాతావరణానికి సంబంధించినది, అని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనికి ప్రధానమంత్రి చాక్లెట్లు బహూకరించడాన్ని ప్రస్తావిస్తూ, ప్రధానమంత్రి చాక్లెట్లు పంచుతూ, ప్రజలకు నీతిబోధలు చేయడంలో నిమగ్నమై ఉన్నారని రమేష్ వ్యాఖ్యానించారు. దేశం కాళ్ల కింద నేల కరిగిపోతోంది.ఆర్థిక విధాన రూపకల్పనలో మనకు ఒక సమూలమైన మార్పు అవసరం, కానీ మోడీ ప్రభుత్వానికి తనను తాను పొగడుకోవడం తప్ప మరే కొత్త ఆలోచనలూ మిగలలేదని ఎద్దేవా చేశారు. ప్రధానమంత్రి జ్ఞానేష్ ద్వారా ఎన్నికలను చక్కబెట్టుకుంటున్నారు గానీ, ఆర్థిక వ్యవస్థకు సంబంధించి ఆయనకు అత్యవసరంగా కొత్త 'జ్ఞానం' అవసరం, అని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను ప్రస్తావిస్తూ ఆ కాంగ్రెస్ నాయకుడు ఆరోపించారు.ప్రైవేట్ పెట్టుబడుల రేటులో గణనీయమైన పెరుగుదల లేకుండా, ఆర్థిక వృద్ధిని ఉన్నత స్థాయిలలో వేగవంతం చేయడం, నిలబెట్టడం సాధ్యం కాదని, వాస్తవానికి అది తప్పనిసరి అని ఆయన అన్నారు.

మిగతా 2లో..

# అబద్ధాల రాజకీయాలకు బిఆర్ఎస్ పెట్టింది పేరు

## కేటీఆర్ పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపాటు

**హైదరాబాద్, మే 21 (వుదయం) :**



అర్ధసత్యాలు,అబద్ధాల ప్రచారానికి బి.ఆర్.ఎస్ పార్టీ పెట్టింది పేరు అని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి దుయ్యబట్టారు. రైతుల సంక్షేమంపై బి.ఆర్.ఎస్ నేత కే. టి రామారావు విడుదల చేసిన లేఖపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఘాటుగా స్పందించారు. ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియలో పది మంది రైతులు మృత్యువాత పడ్డారంటూ కేటీఆర్ పేర్కొన్న దాంట్లో అనువంతైనా నిజం లేదని ఆయన కొట్టిపారేశారు. రాజకీయాలకోసం బురద చల్లే ప్రయత్నం తప్ప మరోటి కాదని ఆయన విరుచుకుపడ్డారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు ఏ ఒక్క రైతు చనిపోలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేసారు. ఈ మేరకు గురువారం సాయంత్రం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో బి.ఆర్.ఎస్ పాలనలో తెలంగాణా నీటిపారుదల

మిగతా 2లో..

# సోలార్ ఎనర్జీ నిల్వతో సింగరేణికి సిరులు..

**హైదరాబాద్, మే 21 (వుదయం) :**




ప్రజా ప్రభుత్వ ఆదేశం మేరకు రాష్ట్రంలోనే తొలిసారిగా సింగరేణిలో ఏర్పాటు చేసిన బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ సత్ఫలితాన్ని ఇస్తోంది. పగటిపూట ఉత్పత్తి జరిగే సోలార్ విద్యుత్తులో వినియోగించబడని విద్యుత్తును ఉచితంగా గ్రిడ్ కు సరఫరా చేయకుండా, బ్యాటరీలో నిలువ చేసుకొని, అవసరమైనప్పుడు వాడుకునే అవకాశం కలిగించే ఈ వ్యవస్థ సింగరేణికి ఆర్థిక లబ్ధి చేకూర్చుతోంది. సీఎం రేవంత్ రెడ్డి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు నాలుగు నెలల క్రితం మందమర్రి ఏరియాలోని 28 మెగావాట్ల సింగరేణి సోలార్ ప్లాంట్కు అనుబంధంగా 1 మెగావాట్ బ్యాటరీ ఎనర్జీ సిస్టమ్ నెలకొల్పారు. ఇందు కోసం రూ.2.5 కోట్లను యాజమాన్యం వెచ్చించింది.

మిగతా 2లో..



# ప్రధాని మోడీకి ఆర్థిక వ్యవస్థపై కొత్త జ్ఞానం అవసరం కాంగ్రెస్

**మొదటి పేజీ తరువాయి..**

నిజ వేతనాలు స్తంభించిపోవడం వల్ల, అన్ని ఆదాయ వర్గాలలో వినియోగ వృద్ధి అణిగిపోయింది, అందువల్ల ఈ ప్రైవేట్ పెట్టుబడుల రేటు ముందుకు సాగలేదు.

డిమాండ్ లేకపోవడంతో, పెట్టుబడులు పెట్టడానికి భారతీయ కంపెనీలకు ఎలాంటి ప్రోత్సాహం ఉండదు.

విధానపరమైన మార్పులు, పరిపాలనా ఉత్తర్వులు, పన్ను నోటీసులు, పన్ను అధికారులు మరియు దర్యాప్తు సంస్థల దాడులు, దాడుల బెదిరింపుల కారణంగా పెట్టుబడిదారుల వర్గంలో భయం మరియు వ్యాపార అనిశ్చితి నెలకొని ఉంది, అని ఆయన పేర్కొన్నారు.

చైనా పారిశ్రామిక అధిక ఉత్పత్తి సామర్థ్యం నుండి దిగుమతులను నిరంతరం 'డంపింగ్' చేయడం వల్ల తయారీ రంగం అంతటా స్థానిక వస్తువుల డిమాండ్ దెబ్బతిన్నదని రమేష్ అన్నారు.

ప్రధానికి అత్యంత సన్నిహితులు ప్రభుత్వ అండతో టేకోవర్లు చేసుకోవడం వల్ల యాజమాన్యం అంతకంతకూ కేంద్రీకృతమవుతోంది. ఈ బంధుప్రీతికి మోడానీ ఒక ప్రస్ఫుటమైన ఉదాహరణ, అని కాంగ్రెస్ నాయకుడు అన్నారు.

కార్పొరేట్ ఇండియా పన్ను రేట్లు రికార్డు స్థాయిలో తక్కువగా ఉన్నాయని, దాని ఆదాయాలు రికార్డు స్థాయిలో గరిష్టంగా ఉన్నాయని పేర్కొంటూ, స్టాక్ మార్కెట్ వాల్యుయేషన్లు ఉత్సాహంగా కనిపిస్తున్నాయని ఆయన అన్నారు.

అయినప్పటికీ, పెట్టుబడి ఊపందుకోవడం స్పష్టంగా కనిపించడం లేదు. పెట్టుబడి పెట్టగల స్థితిలో ఉన్నవారు అధిక సంఖ్యలో విదేశాలకు తరలిపోతున్నారు లేదా విదేశాలలో పెట్టుబడులు పెడుతున్నారు.

భారీ పెట్టుబడి ప్రకటనలు వెలువడుతూనే ఉన్నాయి, కానీ ఈ ఉద్దేశాలలో ఎన్ని వాస్తవ ఆస్తులుగా మారుతున్నాయి అనేది తీవ్రమైన ప్రశ్నార్థకం, అని ఆ కాంగ్రెస్ నాయకుడు అన్నారు.

# సోలార్ ఎనర్జీ నిల్వతో సింగరేణికి సిరులు..

**మొదటి పేజీ తరువాయి..**

బీఈఎస్ఎస్ ఉపయోగం ఏమిటి?

రాష్ట్ర ప్రభుత్వం సౌర విద్యుత్తుకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకొని సింగరేణితో సహా పలు రాష్ట్ర సంస్థలు సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నాయి. సింగరేణి సంస్థ ఇప్పటికే ఎనిమిది చోట్ల 245.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది. వీటిలో 147 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లను ఓపెన్ యాక్సెస్ ప్లాంట్లుగా, మిగిలిన 98.50 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లను ఇన్ హౌజ్ ప్లాంట్లుగా గుర్తించి తెలంగాణ విద్యుత్తు గ్రిడ్డులకు అనుసంధానం చేసింది. ఈ ఇన్ హౌజ్ ప్లాంట్ల విద్యుత్తును కూడా తెలంగాణ విద్యుత్ శాఖ గ్రిడ్లకు అనుసంధానం చేసినప్పటికీ విద్యుత్ ఒప్పందం ప్రకారం ఇక్కడ స్థానిక అవసరాలకు వాడగా మిగిలిన విద్యుత్తుకు మాత్రం తెలంగాణ డిస్కము ఎటువంటి చెల్లింపులు జరపదు. మిగులు విద్యుత్తును కేవలం ఉచితంగానే గ్రిడ్డుకు సరఫరా చేయాల్సి ఉంటుంది. ఈ విధంగా ఇన్ హౌస్ ప్లాంట్ల నుండిరోజుకు వేలాది యూనిట్ల మిగులు విద్యుత్తును ఎటువంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా గ్రిడ్ కు సరఫరా చేయడం జరుగుతోంది. అయితే ఈ మిగులు విద్యుత్తును కూడా సొమ్ము చేసుకోవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు సింగరేణి సంస్థ రాష్ట్రంలోనే తొలిసారిగా ఒక మెగావాట్ సామర్థ్యం గల బీఈఎస్ఎస్ ను మందమర్రి ప్లాంట్ లో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసింది.మందమర్రి లో ఉన్న 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ సమర్థంగా పనిచేస్తూ మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలోని గనులకు, కాలనీలకు అవసరమైన విద్యుత్తును అందిస్తోంది. అయితే స్థానిక విద్యుత్తు అవసరాలకు సరిపోగా ఇంకా కొంత విద్యుత్తు మిగిలిపోతుంది. ఈ నేపథ్యంలో మందమర్రి ప్లాంటు లో జనవరి నెలలో బ్యాటరీ ఎనర్జీ స్టోరీ సిస్టం ను సింగరేణి ఏర్పాటు చేసింది. అప్పటి నుండి ఇప్పటి వరకు బిఈఎస్ఎస్ యూనిట్ స్థానిక అవసరాలకు వినియోగించగా ఇంకా మిగిలిన 3,35,485 యూనిట్ల విద్యుత్తును నిల్వ చేసుకొని అవసరమైన సందర్భంలో వినియోగించుకుంది. తద్వారా సింగరేణి సంస్థకు రూ. 25,66,460 ఆర్థిక లబ్ధి చేకూరింది. ఒక మెగావాటు సామర్థ్యం గల బీఈఎస్ఎస్ యూనిట్ ఇంత పెద్ద మొత్తంలో విద్యుత్తును ఆదా చేయడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఇక్కడ ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన బీఈఎస్ఎస్ విజయవంతం అవడంపై సింగరేణి యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మరిన్ని ప్రాజెక్టులను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు యాజమాన్యం ప్రకటించింది.

# వేతనం అడిగాడని ఉద్యోగం తొలగింపు

## మనస్తాపంతో పారిశుధ్య కార్మికుడు ఆత్మహత్యాయత్నం

## కొండాపురం పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని ఐఎఫ్టీయూ డిమాండ్



గద్వాల మే 21 (వుదయం బ్యూరో)

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలోని కేటీదొడ్డి మండలం కొండాపురం గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికుడు రాజు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో పాటు, జీతాల గురించి ప్రశ్నించినందుకు విధుల నుంచి తొలగించారనే మనస్తాపంతో సోమవారం గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసినట్లు కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం రాజు కర్నూలు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షుడు జమ్మిచేడు కార్తీక్ గురువారం ఆసుపత్రిని సందర్శించి బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గడ్డి మందు సేవించడం వల్ల కిడ్నీలు, లివర్‌తో పాటు ఇతర అవయవాలపై తీవ్ర ప్రభావం పడిందని, పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపినట్లు ఆయన వెల్లడించారు. అనంతరం కార్తీక్ మాట్లాడుతూ.. రాజు కొండాపురం గ్రామపంచాయతీలో చాలా నెలలుగా పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాడని తెలిపారు. అయితే నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు.

ఈ అంశంపై ఉన్నతాధికారులకు వినతిపత్రం సమర్పించిన కొద్ది రోజులకే, ఈ నెల 12న గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు సర్పంచ్ కలిసి రాజును విధుల నుంచి తొలగించడం దారుణమని మండిపడ్డారు. కార్మికుడు తన కష్టానికి తగిన వేతనం అడిగితే ఉద్యోగం నుంచి తొలగించడం అమానుషమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, డీపీఓ వెంటనే స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు బిరెల్లి దానయ్య తదితరులు పాల్గొన్నారు.

# 1.11కోట్ల మంది కార్మికుల కనీస వేతనాలు పెంపు



హైదరాబాద్, మే 21 (వుదయం) :

రాష్ట్రంలో వివిధ రంగాల్లో పని చేస్తోన్న 1.11కోట్ల మంది కార్మికుల కనీస వేతనాలను పెంచుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. వారి కనీస వేతనాల పెంపు జూన్ 1వ తేదీ నుంచి అమలులోకి వస్తుందని తెలిపారు. కనీస వేతనాలు పెంచిన శుభ సందర్భంగా ముఖ్యమంత్రి కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో కార్మిక ఉపాధి శిక్షణ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కార్మికులను నాలుగు కేటగిరీలుగా విభజించి ఆ ప్రాతిపదికన వేతనాలను పెంచినట్టు తెలిపారు. అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా 4 విభాగాలుగా విభజించినట్టు చెప్పారు. ఈ విభాగాల కార్మికులకు గతంలో అర్బన్, రూరల్‌గా 2 జోన్లు ఉండేవని, వాటిని ఇప్పుడు 3 జోన్లుగా విభజించామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాలను పరిగణలోకి తీసుకుని కనీస వేతనాలను నిర్ణయించామని చెప్పారు. అన్‌స్కిల్డ్ కార్మికులకు ప్రస్తుత వేతనం రూ.12,750 నుంచి రూ16 వేలకు, సెమీ స్కిల్డ్ కార్మికులకు ప్రస్తుత వేతనం రూ.13,592 నుంచి రూ. 17 వేలకు, స్కిల్డ్ కార్మికులకు రూ.13,772 నుంచి రూ. 18,500 లకు, హైలీ స్కిల్డ్ కార్మికులకు రూ. 14,607 నుంచి రూ. 20 వేలకు పెంచినట్టు సీఎం ప్రకటించారు. "కార్మికుల వేతనాల పెంపుపై తెలంగాణ ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్న సీఎం.. గత ప్రభుత్వ హయాంలో కార్మికుల వేతనాల పెంపు జరగలేదని వ్యాఖ్యానించారు. తద్వారా రాష్ట్రంలోని 1.11 కోట్లమంది కార్మికులు నష్టపోయారని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కార్మికుల వేతన సవరణపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామితో మంత్రివర్గ ఉపసంఘం నియమించిన విషయాన్ని గుర్తు చేశారు. కార్మిక సంఘాలు, నాయకులు, ఆయా సంస్థల యాజమాన్యాలు, ఇతర స్టేక్‌హోల్డర్స్ అందరితో సంప్రదింపులు జరిపి అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న తర్వాత వేతన సవరణపై నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కార్మికుల సంక్షేమం కోసం మొట్టమొదటిసారి ఈ నిర్ణయం జరిగిందంటూ సంతోషం వ్యక్తం చేశారు. "ద్రవ్యోల్బణం, నిత్యవసర వస్తువుల పెరుగుదల, ఇంటి అద్దె వంటి అనేక అంశాలను పరిగణలోకి తీసుకుని కార్మికుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని 1.11 కోట్ల మంది కార్మికులకు ప్రయోజనం చేకూరుతుంది. ఇది కార్మికులకు శుభవార్త" అని సీఎం పేర్కొన్నారు. అనేక దేశాల్లో స్కిల్డ్ లేబర్ కొరత ఉందని, విదేశాలకు వెళ్లాలనుకునే వారికి ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని భావిస్తున్నట్టు తెలిపారు. ఏజెంట్ల చేతుల్లో కార్మికులెవరూ మోసపోవద్దని హెచ్చరించారు. ముఖ్యంగా గల్ఫ్, పశ్చిమాసియా దేశాలకు వెళ్లే వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి, అక్కడి కంపెనీలతో సంప్రదింపులు జరిపి వారికి ఏం కావాలో అందుకు అనుగుణంగా ఇక్కడి నుంచి కార్మికులను పంపించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం కార్మికులకు అన్ని రకాలుగా రక్షణగా ఉంటుందని, తొందర్లోనే మరిన్ని మంచి ప్రతిపాదనలతో ప్రభుత్వం ముందుకొస్తుందని చెప్పారు. గతంలో ప్రమాదవశాత్తు గల్ఫ్ దేశాల్లో ఎవరైనా మరణిస్తే మృతదేహాన్ని కూడా తీసుకొచ్చే పరిస్థితి ఉండేది కాదని, ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వారి అండగా నిలవడమే కాకుండా ఆ కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నామని ముఖ్యమంత్రి గుర్తుచేశారు.

**- భగీరథ్ విషయంలో బీఆర్ఎస్ తీరు బాధాకరం**

**- కేటీఆర్, ప్రవీణ్ కుమార్ జడ్జిలుగా మారిపోయి.. తీర్పులు చెబుతున్నారు**

**- బాధిత బాలికను అడ్డు పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారు**

**- బండి భగీరథ్‌ను బండి సంజయ్ అప్పగించలేదు**

**- పోలీసులే భగీరథ్ నుఅరెస్ట్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి**

మైనర్ బాలికపై లైంగిక వేధింపులు ఎదుర్కొంటోన్న బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లు.. జడ్జిలుగా మారిపోయి.. తీర్పులు వెలువరిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పోక్సో కేసులో బాధితుల పేర్లు, ఫొటోలు, వీడియోలు, ఇతర వివరాలు, కుటుంబ విషయాలు బయటికి చెప్పొద్దని, విడుదల చేయవద్దని.. కానీ బీఆర్ఎస్ నేతలు మాత్రం బాధిత బాలికను అడ్డు పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. అలా చేస్తే బాధిత కుటుంబం ఎంత ఆవేదనకు గురి అవుతుందని ప్రశ్నించారు. బండి భగీరథ్ విషయంలో కేటీఆర్ ఒక మనిషిలా ప్రవర్తించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాలు కావాలంటే రాజకీయంగా కొట్లాడాలని కేటీఆర్ కు రేవంత్ రెడ్డి హితవు పలికారు. అంతే కానీ ఒక మైనర్‌ను అడ్డం పెట్టుకుని రాజకీయంగా ఏదో సాధించామనే శాడిజం ఏంటని మండిపడ్డారు. కేటీఆర్ బావమరిది డ్రగ్స్ తీసుకున్నప్పుడు దొరికితే.. అతడ్ని అరెస్ట్ చేయాలని ఎందుకు డిమాండ్ చేయలేదని నిలదీశారు. ఆ పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్సీ కోడిపందేలు నిర్వహిస్తూ దొరికిపోయాడని.. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ పార్టీ నిర్వహించి.. అక్కడికి వెళ్లిన పోలీసులపై కాల్పులు జరిపారని.. అప్పుడు కేటీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. చట్టానికి గౌరవం ఇస్తామని చెప్తున్న కేటీఆర్.. వారిని ఎందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదని నిలదీశారు. బండి భగీరథ్ కేసులో రాష్ట్ర ప్రభుత్వం చట్ట ప్రకారమే నడుచుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. బండి భగీరథ్ కేసు చాలా సెన్సిటివ్ కేసని చెప్పిన రేవంత్ రెడ్డి.. ఈ కేసులోని సెక్షన్లు, అరెస్ట్, రిమాండ్, కోర్టులో ప్రభుత్వం తరపున చేసిన వాదనల్లో ఎక్కడైనా లోపం ఉందా అని ప్రశ్నించారు. కేటీఆర్‌కు బండి సంజయ్‌కి మధ్య ఏదో పంచాయతీ ఉందని.. దాన్ని పిల్లల మీద పెట్టి.. పగ సాధించాలనుకుంటే ఎలా అని ప్రశ్నించారు. పోక్సో కేసులో బండి భగీరథ్‌ను బండి సంజయ్ అప్పగించలేదన్న సీఎం..పోలీసులే అరెస్ట్ చేశారని స్పష్టం చేశారు. పోక్సో కేసులో చట్ట ప్రకారమే బండి భగీరథ్ అరెస్ట్ జరిగిందన్నారు. బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో పోలీసులు పద్ధతి ప్రకారం దర్యాప్తు చేస్తున్నారన్నారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే చర్యలు మొదలుపెట్టామని వివరించారు. భగీరథ్ లొంగిపోలేదని పోలీసులు అతడిని అరెస్టు చేశారని స్పష్టం చేశారు. తనిఖీల్లో బండి భగీరథ్ దొరికాడని పోలీసులు చెప్పారన్న సీఎం.. తాను పోలీసుల మాటలనే నమ్ముతున్నానని చెప్పారు.

**రాజీవ్ స్ఫూర్తితో తెలంగాణలో పాలన : సీఎం రేవంత్ రెడ్డి**

మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీగాంధీ స్ఫూర్తితో తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం రాష్ట్ర సచివాలయం ఎదురుగా ఉన్న ఆ మహానేత విగ్రహానికి ముఖ్యమంత్రి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశానికి రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకున్నారు. 21వ శతాబ్దంలో దేశాన్ని కంప్యూటర్ యుగం వైపు నడిపించి ఒక దశ, దిశ చూపించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ గారని గుర్తుచేశారు. సాంకేతిక యుగం వైపు దేశ యువతను సన్నద్ధం చేసిన నాయకుడని కొనియాడారు. మహాత్మగాంధీ, ఇందిరాగాంధీ లాంటి మహానాయకుల స్ఫూర్తితో పనిచేస్తూ రాజీవ్ గాంధీ దేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించారని అన్నారు. టెలికాం, కంప్యూటర్ లాంటి ఆధునిక సాంకేతిక విప్లవం తేవడమే కాకుండా పరిపాలనలో మహిళలను భాగస్వామ్యం చేసినప్పుడే దేశం పురోభివృద్ధి సాధిస్తుందని భావించి స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లు కల్పించారని పేర్కొన్నారు. లోక్‌సభ, శాసనసభల్లో మహిళా రిజర్వేషన్లకు సంబంధించి ఎలాంటి చిక్కుముడులు లేకుండా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మరోసారి బిల్లును ప్రవేశపెట్టాలని ప్రధానమంత్రి గారిని కోరారు. తెలంగాణతో ఇందిరాగాంధీ కుటుంబానికి గొప్ప అనుబంధం ఉందని, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేయడంలో సోనియా గాంధీ గారు సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ , సలహాదారు వి హనుమంతరావుతో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మీ పాలనకు రోజులు దగ్గరపడ్డాయి

**మొదటి పేజీ తరువాయి..**

మట్టి కొట్టిందని దుయ్యబట్టారు. రైతుకు రక్షణగా కేసీఆర్ అమలుచేసిన ఒక్కో పథకానికి గత రెండేన్నరేళ్లుగా పాతరేసిన మీరు మీ చేతకానితనంతో అన్నదాత వెన్నువిరిచారని మండిపడ్డారు. బహిరంగ లేఖలో కేటీఆర్ ప్రస్తావించిన అంశాలు..

మీ అరాచక పాలనలో అష్టకష్టాలు పడి పండించిన పంటను కొనే దిక్కులేక రెండునెలలుగా రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆర్తనాదాలు చేస్తున్నారన్నారు. చేతకాని మీ సర్కారు నిర్వాకంతో రాష్ట్ర వ్యాప్తంగా ఏ మూలన చూసినా నేడు రైతులు నిత్యం ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలతో హోరెత్తిస్తున్నారని ఆరోపించారు. పంట అమ్ముకుందామనే ఆశతో వచ్చిన రైతులు రోజుల తరబడి పడిగాపులు పడలేక కొనుగోలు కేంద్రాల్లోనే గుండెపగిలి కుప్పకూలుతున్నా మీ సర్కారుకు చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. 70 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టడంలో మీకున్న శ్రద్ధలో ఒక్క శాతం రైతులపై పెట్టి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదని చెప్పారు. మీ కుర్చీని కాపాడుకోవడానికి ఢిల్లీకి మూటలు మోయడం తప్ప రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనాలన్న సోయి మాత్రం మీలో కనిపించడం లేదని విమర్శించారు.

**దోచుకోవడంపై తప్ప పరిపాలనపై పట్టులేదు:**

పెట్టుబడి సాయాన్ని వరుసగా నాలుగు సార్లు ఎగ్గొట్టినా, యూరియా కష్టాల పాలుజేసినా రైతులు అన్నింటినీ దిగమింగి పండించిన ఏ పంటను మీ ప్రభుత్వం కొనుగోలు చేసిన పాపాన పోలేదు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద దాదాపు పదిమంది రైతులు వడదెబ్బకుతోడు సర్కారు చేసిన ద్రోహానికి తమ నిండు ప్రాణాలు కోల్పోయారు. అయినా కనీసం ఒక్కసారైనా మీరు ఏ ఒక్క కొనుగోలు కేంద్రం వైపు కన్నెత్తి చూసిన దాఖలా లేదు. అందుకే రైతులు మరో మార్గం కనిపించక, ఇంతకాలం కంటిపాపలా పెంచుకున్న పంటను తమ చేతులతోనే తగలబెట్టుకుంటున్నారన్నారు. ఇవాళ తెలంగాణలోని రోడ్లపై కాలిబూడిదవుతున్న ధాన్యం కుప్పలు మీ అసమర్థతకు ప్రత్యక్ష సాక్ష్యాలు. గత రెండు నెలలుగా రాష్ట్రంలో నిరసనలో పాల్గొనని రైతు లేడు, రాస్తారోకో జరగని రహదారి లేదు. ఈ 30 నెలల్లోనే సమైక్యరాష్ట్రం నాటి సకల కష్టాల్లో మళ్లీ రైతులను ముంచెత్తారు. ఇన్నాళ్లు సంతోషంగా సాగిన సాగును కన్నీటి సేద్యంగా మార్చారు. కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న తెలంగాణ రైతుల కన్నీళ్లతో ఖాళీగా ఉన్న రిజర్వాయర్లు నిండేలా ఉన్నాయి. పగలూ రాత్రి ప్రజాసంపదను దోచుకోవడంపై తప్ప పరిపాలనపై మీకు కనీస పట్టులేకపోవడం అన్నదాతకు శాపంగా మారిందన్నారు.

**ముక్కు నేలకు రాయండి:**

విలువైన భూములను తెగనమ్మి వేలకోట్లు దోచుకోవాలన్న ఉత్సాహం తప్ప రైతుల పంటలను కొనాలన్న ధ్యాస మీలో ఏమాత్రం కనిపించడం లేదు. రోడ్లపై జరుగుతున్న నిరసనలనుంచి తప్పించుకునేందుకు, మీ మంత్రులు హెలికాప్టర్ లో షికార్లు కొడుతున్నారు. చివరికి మీ సొంత నియోజకవర్గం కొడంగల్ లో కూడా రైతులు రోడ్డెక్కి దుమ్మెత్తి పోసే దుస్థితి వచ్చిందంటే, సాగు ఎంతటి సంక్షోభాన్ని ఎదుర్కొంటుందో అర్థం చేసుకోవచ్చు. వరంగల్ నుంచి ఖమ్మం దాకా అనేక జిల్లాల్లోని కొనుగోలు కేంద్రాల్లో రోజుకు కనీసం ఒక్కటంటే ఒక్క లారీ లోడ్ కూడా ఎత్తడం లేదు. ఇక అడపా దడపా చేసే కొనుగోళ్లలోనూ ఒక్కోచోట 10 కిలోలకు పైగా తరుగు తీస్తే ఇక రైతులకు మిగిలేదేంటో మీరే సమాధానం చెప్పాలి. చివరికి గన్నీ బ్యాగు కోసం రైతులే 50 రూపాయల చొప్పున డిపాజిట్ చేసే దుస్థితి తెచ్చినందుకు మీరు, మీ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బోనస్ ఇచ్చే ముఖం మీ సర్కారుకు ఎలాగూ లేదని ఇప్పటికే తేలిపోయిందని చివరికి పంట కొనుగోలు కూడా చేయడం చేతకాకపోతే రాష్ట్రంలోని 60 లక్షల మంది రైతులకు మీరు క్షమాపణలు చెప్పి ముక్కు నేలకు రాయండి. అన్నదాతలు అడుగడుగునా పడిగాపులు పడుతుంటే వాటిని వదిలేసి, పర్యాటక వారోత్సవాలు నిర్వహించాలన్న మీ సర్కారుకు ప్రాధాన్యతలే కాదు, చివరికి సోయి కూడా లేదని తేలిపోయిందని విమర్శించారు.

**కాంగ్రెస్ సర్కారు ఉండి రైతులకు ఏం ప్రయోజనం:**

కేసీఆర్ హయాంలో మూడు నెల ముందు నుంచే పంటల కొనుగోలు ప్రణాళికలను పకడ్బందీగా అమలు చేసే వారని, గన్నీ బ్యాగుల నుంచి మొదలుకుని రైతుల ఖాతాల్లో పంట డబ్బులు సకాలంలో జమ అయ్యేదాకా నిరంతర సమీక్షలతో పర్యవేక్షించే వారు. కరోనా కష్టకాలంలోనూ రైతు కల్లాల వద్దకే వెళ్లి చివరి గింజ వరకూ కొని రైతుల్లో అచెంచలమైన ఆత్మవిశ్వాసాన్ని నింపారు. అలా పండుగలా సాగిన వ్యవసాయంపై మీరు పగబట్టి రైతులకు చేసిన ద్రోహం అందరికీ అర్థమైపోయిందని విమర్శించారు. రైతులు తమ పంటకు నిప్పు పెట్టుకుంటున్నా మొద్దునిద్ర వీడని ముఖ్యమంత్రిని చూసి యావత్ రైతాంగం శాపనార్థాలు పెడుతోంది. కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల నుంచి తమ పంటను కాపాడుకునేందుకు చివరికి టార్పాలిన్లు కూడా సమకూర్చలేని మీ కాంగ్రెస్ సర్కారు ఉండి రైతులకు ఏం ప్రయోజనం. అనేక చోట్ల చెడగొట్టు వానలు పడి కళ్లముందే పంట కొట్టుకుపోతున్నా కాపాడుకోలేని నిస్సహాయ స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు.

# షాద్ నగర్ పోలీసు ఉన్నత అధికారులను కలిసిన కౌన్సిలర్ ఒగ్గు జయలక్ష్మి కిషోర్

షాద్ నగర్ మే 21 (వుదయం) :

పట్టణంలోని క్రిస్టియన్ కాలనీ పరిధిలో గల 16వ వార్డు మహిళా కౌన్సిలర్ ఒగ్గు విజయలక్ష్మి, మున్సిపల్ ఆప్షన్ మాజీ సభ్యులు ఒగ్గు కిషోర్ దంపతులు స్థానిక డిసిపి కార్యాలయంలో డిసిపి శిరీష, అదేవిధంగా ఏసీపి కార్యాలయంలో ఏసీపి లక్ష్మీనారాయణలను కలిసి పుష్పగుచ్ఛాని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌన్సిలర్‌గా ఎన్నిక అయిన తర్వాత మర్యాదపూర్వకంగా వారిని కలుసుకున్నట్లు మీడియాకు వివరించారు. ఆయా అధికారుల నేతృత్వంలో షాద్ నగర్ ప్రాంతం ఎలాంటి నేరాలకు ఆస్కారం లేకుండా ప్రశాంతంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు జయలక్ష్మి కిషోర్ దంపతులు తెలిపారు





# అబద్ధాల రాజకీయాలకు బిఆర్ఎస్ పెట్టింది పేరు

**మొదటి పేజీ తరువాయి..**

రంగాన్ని కుంభకోణాల కూపంగా మార్చిన బి.ఆర్.ఎస్ నాయకులు రైతు సంక్షేమం గురుంచి మాట్లాడడం విడ్డురంగా ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రికార్డ్ స్థాయిలో ధాన్యం దిగుబడి వచ్చిందని ఇది దేశ చరిత్రలోనే అత్యధిక దిగుబడి రాష్ట్రంగా తెలంగాణా రాష్ట్రం నమోదు చేసుకొందని ఆయన తెలిపారు. అదే స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ముందెన్నడూ లేని రీతిలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సరికొత్త రికార్డ్ నమోదు చేసుకుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న 202526 రబీ సీజన్ లోనూ రాష్ట్ర ప్రభుత్వం 8,575 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మీదట ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలకు 5429 లక్షల మెట్రిక్ టన్నులు చేరగా ప్రభుత్వం 46.21లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసినట్లు ఆయన వెల్లడించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకూబ్ 7,841 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయన్నారు.మొత్తం ధాన్యం కొనుగోలు ప్రక్రియలో 6.3 లక్షల మంది రైతులు ప్రయోజనం పొందారని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా ధాన్యం కొనుగోలుకు నిమ్మితం 18.3 కోట్ల గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరించేందుకు వీలుగా 13,000 వాహనాలను వినియోగిస్తునట్టు అయన వెల్లడించారు.గణాంకాలు వాస్తవాన్ని ప్రస్ఫుటంగా వెల్లడిస్తుంటే రైతులను తప్పు దోవ పట్టించేందుకే బి.ఆర్.ఎస్ నేత కె.టీ. ఆర్ లేఖ రూపంలో అవాస్తవాలు రాసారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పారదర్శకంగా కొనుగోళ్లు జరుగుతుంటే దానిని వక్రీకరించి అసత్యపు ప్రచారానికి పూనుకోవడం వారి డొల్ల తనానికి అద్దం పడుతొందన్నారు. వాస్తవానికి బి.ఆర్.ఎస్ పాలనలో ధాన్యం కొనుగోళ్లలో పెద్ద ఎత్తున అక్రమాలు,మిల్లర్లతో లాలూచీ చెల్లింపులలో ఆలస్యం జరిగిందని ఆయన దుయ్యబట్టారు. వాస్తవాలు ఇలా ఉంటే గురివింజ నలుపు ఎరుగదన్న మాదిరిగా రైతు సంక్షేమం గురుంచి కే. టి.ఆర్ లేఖ ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ధాన్యం దిగుబడి,కొనుగోలులో సరికొత్త రికార్డ్ నమోదు చేసుకోవడంతో పాటు పారదర్శకంగా జరుగుతుంటే తట్టుకోలేక లేఖ రూపంలో కె.టి.ఆర్ రైతులపై మరోసారి అక్కసు వెళ్లగక్కారన్నారు. పదేళ్ల బి.ఆర్.ఎస్ పాలనలో సాగునీటి ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు అప్పుల చేసి తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ ను తాకట్టులో పెట్టింది చాలక రైతు సంక్షేమం పేరుతో మొసలికన్నీరు కారుస్తున్నారన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టును ఏ.టి.యం లా వాడుకుని వేల కోట్లు దోచుకున్న అంశం దేశ వ్యాప్తంగా తెలుసు అని ఆయన ఎద్దేవా చేశారు. మెడిగడ్డ, అన్నారం ,సుందిళ్ల బ్యారేజ్ ల పరిస్థితి మీ అవినీతి పాలనకు అద్దం పడుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ప్రతీ ప్రాజెక్టుపై శాస్త్రీయ పరిశోధనలు జరుపుతున్నామన్నారు. నీటి వనరులను రైతుల భవిష్యత్ కోసం వినియోగించే విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. రైతుకు గిట్టుబాటు ధర,సాగునీటి సరఫరా పై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# మహిళా సాధికారత కోసం వారోత్సవాలు

హైదరాబాద్, మే 21 (వుదయం):

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్..మహిళా సాధికారత కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. ఈ నెల 25 నుంచి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 'మహిళా వారోత్సవాలు' నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ వారోత్సవాలు జరుగనున్నాయి. గ్రామీణ మహిళలు, ఎస్‌హెచ్‌జీ, యువతులు, బాలికలకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ సందర్భంగా జీవనోపాధి యూనిట్లు, రుణమేళాలు, అవగాహన సదస్సులను నిర్వహించనున్నారు. ఈ నెల 29న హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇంక్యుబేటర్ కార్యక్రమం ప్రారంభంకానుంది. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే దిశగా ఈ కార్యక్రమం జరగనుంది. ఎస్‌హెచ్‌జీ మహిళలతో 450 ఆర్టీసీ బస్సుల ఫ్లాగ్ ఆఫ్, 0.5 మెగావాట్ సౌర విద్యుత్ ప్లాంట్ల ప్రారంభం, మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు, వడ్డీలేని లోన్లు విడుదల వంటి కార్యక్రమాలు జరుగనున్నాయి. టీనేజ్ బాలికలతో మాక్ పార్లమెంట్ నిర్వహణ, మహిళా సంఘ భవనాలు, గోదాములకు శంకుస్థాపనలు, కోళ్ల పెంపకం, సూక్ష్మ పరిశ్రమల యూనిట్ల గ్రౌండింగ్ వంటి కార్యక్రమాలు కూడా జరగనున్నాయి. దివ్యాంగులకు బ్యాటరీ వాహనాల పంపిణీ, తేనెటీగల పెంపకం, బయో ఇన్‌పుట్ సెంటర్ల ఏర్పాటు, మహిళల భద్రత కోసం ప్రత్యేక వింగ్ కార్యక్రమాలు, టీనేజ్ బాలికలకు సైకిళ్ల పంపిణీ, ఆరోగ్య శిబిరాలు, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. వారోత్సవాల్లో భాగంగా పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు.

# బ్యాంకు పెన్షనర్లకు FRS ఫోటో తప్పనిసరి

## మే 30లోగా 2652 మందిని గుర్తించాలి : మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి

## చనిపోయినవారి ఖాతాల్లోనూ పెన్షన్ జమ అవుతుండడంతో ప్రభుత్వ చర్యలు

నాగర్ కర్నూల్, మే 21 (వుదయం ప్రతినిధి):



బ్యాంకు ఖాతాల ద్వారా పెన్షన్ పొందుతున్న వారంతా మే 30లోగా FRS యాప్‌లో ఫోటో తీయించుకోవాలని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు

తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లో ఈ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు.

2652 మంది వివరాలు అప్‌లోడ్

మున్సిపల్ పరిధిలో బ్యాంకు ద్వారా పెన్షన్ తీసుకుంటున్న వారు 2652 మంది ఉన్నారని, వారి వివరాలను వార్డు ఆఫీసర్ల ద్వారా FRS యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నామని కమిషనర్ వివరించారు. వార్డు ఆఫీసర్లు నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి లైవ్ ఫోటో తీస్తారని చెప్పారు.

దుర్వినియోగానికి చెక్

కొందరు పెన్షనర్లు చనిపోయిన తర్వాత కూడా వారి ఖాతాల్లో నెలనెలా పెన్షన్ జమ అవుతోందని, దీనిని అరికట్టేందుకే ఈ ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (FRS) అమలు చేస్తున్నామని నాగిరెడ్డి తెలిపారు. నకిలీ లబ్ధిదారులను ఏరివేసి అర్హులకే పెన్షన్ అందేలా చూడడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

ఆసుపత్రిలో ఉన్నవారికి వెసులుబాటు

ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన పెన్షనర్లకు కొంతకాలం మినహాయింపు ఇస్తున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. వారు అందుబాటులోకి వచ్చిన వెంటనే వార్డు ఆఫీసర్‌ను సంప్రదించి ఫోటో తీయించుకోవాలని సూచించారు.

పెన్షనర్లు సహకరించాలి

ఈ ప్రక్రియకు పెన్షనర్లందరూ సహకరించాలని, వార్డు ఆఫీసర్లు వచ్చినప్పుడు ఆధార్ కార్డుతో సిద్ధంగా ఉండాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఫోటో అప్‌లోడ్ కాకపోతే భవిష్యత్తులో పెన్షన్ నిలిచిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు

Classified Ads English / Telugu
వుదయం తెలుగు దిన పత్రిక ద్వారా
@ Rs. 300/-
Pay for 3 Get Free 2
• బహిరంగ ప్రకటనలు
• లీగల్ నోటీసులు
• ఉద్యోగ
ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించడండి 9553256199 7013538549



# గ్రేటర్ హైదరాబాద్



## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

**షాద్ నగర్ మే 21 (వుదయం ప్రతినిధి)**

గ్రంథాలయాలు దేశాన్ని అభ్యున్నతి వైపు నడిపించే విజ్ఞాన భాండాగారాలు అని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని గ్రేడ్ వన్ శాఖా గ్రంథాలయంలో శ్రీ సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రంథాలయ ఆవరణలో ఆర్యవైశ్య నాయకులు సీనియర్ పాత్రికేయులు సారపు రమేష్‌అనంతలక్ష్మి దంపతుల ఆధ్వర్యం లో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రంధాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మదన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సభలో ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ మాట్లాడుతూ.. ఆనాడు స్వతంత్ర పోరాటంలో ప్రజలను చైతన్యవంతులను చేయడం మొదలుకొని నేటిదాకా ఎందరో యువకులకు విజ్ఞానాన్ని అందించి తద్వారా వారు ఉన్నత స్థానాల్లో కొలువుతీరేలా చేసిన చరిత్ర గ్రంథాలయాలకు ఉందని ఆయన అన్నారు. ప్రజలకు విజ్ఞానాన్ని అందించే అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచి గ్రంథాలయాలు దశాబ్దాల కాలంగా ప్రజలకు విలువైన సేవలను అందిస్తున్నాయని కొనియాడారు. అదేవిధంగా షాద్ నగర్ గ్రంథాలయం కూడా పోటీ పరీక్షల లో పాల్గొనే విద్యార్థులు మొదలుకొని అందరికీ అన్ని రకాల విజ్ఞాన పుస్తకాలను అందజేస్తుందని ప్రశంసించారు. ప్రస్తుతం గ్రంథాలయ చైర్మన్ గా ఉన్న మదన్మోహన్ రెడ్డి ఈ గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి వైపు ముందుకు నడిపించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. చదువుకునే విద్యార్థులకు, ఉద్యోగాల కోసం ప్రయత్నించే యువకులకు గ్రంథాలయాల అవసరం ఎంతగానో ఉంటుందని, వారి అవసరానికి తగ్గట్టుగా పుస్తకాలను అందుబాటులో ఉంచాలని కోరారు. గ్రంథాలయాలకు మొదటి నుంచి దాతల సహకారం కూడా ఎంతో ఉందని, షాద్ నగర్ గ్రంథాలయానికి కూడా ఎంతోమంది దాతలు పుస్తకాలను అందించారని గుర్తు చేశారు. ఈ గ్రంథాలయానికి సంబంధించి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలో పాలకవర్గం సమాలోచనలు చేసి తన దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా తన సహకారాన్ని అందిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



**పదవులు తీసుకుని పళ్ళు ఇకలించవద్దు**

నాయకులు ఈ రంగంలోనైనా ఉత్సాహంగా పదవులు తీసుకోవడం మాత్రమే కాదు, ఆ పదవుల్లో తమదైన ముద్ర వేసేలా పని చేయాలని అప్పుడే ప్రజల్లో తమ గుర్తింపు చిరస్థాయిగా నిలిచిపోతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గ్రంథాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాలో నాయకులకు తరదైన షేర్లు చురకలు అంటించారు. పదవులు తీసుకోవడానికి పోటీ పడుతూ ఉంటారని పదవులు తీసుకున్నాక పళ్ళు ఇకల పెడతారని వ్యంగ్య అస్త్రాలు సంధించారు. పదవులు తీసుకుని వాటికి న్యాయం చేసినప్పుడే మంచి ఫలితము రాబట్టవచ్చని సూచించారు. పదవులు తీసుకుని ఉత్సవ విగ్రహాల మాదిరి ఉండకూడదని ఎమ్మెల్యే శంకర్ కొందరు నాయకులకు సూచించారు. లైబ్రరీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషిగా సహకరించాలని పిలుపునిచ్చారు. స్థానిక నాయకుడు రఘునాథ్ యాదవ్ కూడా గ్రంథాలయానికి పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా వెల్జెర్ల గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకు సర్పంచ్ బాబు నాయక్ ఉత్సాహంగా ఉన్నారని గ్రంథాలయాన్ని అక్కడ ఏర్పాటు చేసేందుకు పూర్తి సహకారం అందించాలని సభలో గ్రంథాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మదన్మోహన్ రెడ్డి ద్వారా ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు సీనియర్ పాత్రికేయులు సారాపు రమేష్‌అనంత లక్ష్మి దంపతులను ఎమ్మెల్యే శంకర్ తదితర అభివృద్ధి సన్మానించింది.

**రాజీవ్ గాంధీకి నివాళి**

షాద్ నగర్ గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి నివాళిని ఘనంగా జరిపింది. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజీవ్ గాంధీ అమర్ రహే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి క్యాసెట్ శ్రీనివాస్ నక్క బాలరాజు వీరేష్ కుమార్ జూపల్లి చంద్రశేఖర్ సింగపాక అనిల్ అల్వాల దర్శన్ గౌడ్ నీళ్ల రవీందర్ గౌడ్ కత్తి చంద్రశేఖర్ అప్ప, డైరెక్టర్లు ఆర్ శ్రీకాంత్, ఫయాజ్ కాట్న రాజేష్ తూము కృష్ణారెడ్డి చీపురి శివరాములు యాదవ్ ఆలంపల్లి రాజు గౌడ్ అక్రమ్ రవి నాయక్ పాల్గొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వాం, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు నలమోని శ్రీధర్ సీనియర్ నేతలు ఆగిర్యాల కృష్ణారెడ్డి, గంగన్న గూడ దామోదర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్, పురుషోత్తం రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, కౌన్సిలర్ల రాజు నాయక్, మురళి మోహన్ అప్పి , పెంటయ్య, దిలీప్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నేతలు దంగు శ్రీనివాస్ యాదవ్, ఇబ్రహీం, జితేందర్ రెడ్డి, ఆగిర్ రవి కుమార్ గుప్తా, శ్రీను నాయక్, జాంగారి రవి, మధవులు యాదవ్, జమాల్ పూర్ చందూలాల్, ముభరక్ , జెపి జయప్రకాష్, దాకం మనీష్,సర్పంచులు శ్రీనివాస్, ఆర్ బాబు నాయక్ , రమేష్, సింగిల్ విండో చైర్మెన్ లు అశోక్, పద్మరావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, నేతలు సయ్యద్ ఖదీర్, లింగారెడ్డి గూడ అశోక్, నడి కూడ యాదగిరి యాదవ్, మధుర పూర్ శ్రీనివాస్, చేగురు శ్రీశైలం, సీతారాం, మంగ మధు, బుడ్డ నర్సింహులు, ఎలికట్ట శ్రీశైలము, మోహన్ నాయక్, వినయ్ గౌడ్, సుమన్ నాయక్, మార్గం రాజేష్ రోమియో రమేష్, మహబూబ్, శ్రీనాథ్, మహేందర్, విర్లపల్లి అన్వర్, ఆర్ల యాదయ్య, జుట్టు అనిల్, కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..



## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**పేదల వైద్య ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప భరోసా : చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్,**

**చేవెళ్ల మే 21 (వుదయం)**

భీమ్ భరత్ ఆధ్వర్యంలో బుధవారం చేవెళ్ల నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ (CMRF) చెక్కులను పంపిణీ చేశారు.తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్,సహకారంతో మంజూరైన ఈ చెక్కులను చేవెళ్ల, శంకర్‌పల్లి, నవాబ్‌పేట్, మొయినాబాద్, షాబాద్ మండల ప్రజలకు చెందిన పేద కుటుంబాలకు అందజేశారు.ఈ సందర్భంగా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జ్ భీమ్ భరత్ మాట్లాడుతూ...అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సాయం ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తోందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య ఖర్చులు భారంగా మారుతున్న తరుణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంగా నిలుస్తోందని పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం వేలాది మంది నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక చేయూత అందుతోందని, చేవెళ్ల నియోజకవర్గంలో కూడా వందలాది మంది లబ్ధిదారులకు వైద్య సహాయం అందించినట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, మొయినాబాద్ మండల అధ్యక్షుడు మాణయ్య, సర్పంచ్ రాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి బద్రప్ప, కంజర్ల భాస్కర్ గణేష్ గౌడ్, మినాజుద్దీన్ సుధాకర్ గౌడ్, మల్లేష్, దయానంద్ గౌడ్, చిలుకూరు ఆంద్రూ, కౌన్సిలర్ విక్రమ్ రెడ్డి, బాకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, హిమాయత్‌నగర్ రవి సురేష్, అమ్డాపూర్ మల్లేష్ ఎన్కేపల్లి బిక్షపతి గన్నెపగ నర్సింగ్ రావు చంద్రశేఖర్ శంకర్ గౌడ్ రాజేందర్ యాదవ్ శ్రీనివాస్ రామ్ రెడ్డి చిలుకూరు రాజు మైసయ్య నవాబ్‌పేట్ శేఖర్, జయరాం రెడ్డి, కుమార్, ధనరాజ్, చించల్‌పేట్ పాండు రంగారెడ్డి, మద్దూరు సర్పంచ్ రాజు నాయక్, కొమరబండ సుభాష్ చంద్రబోస్, నాగిరెడ్డిగూడ సర్పంచ్ సంజీవ్ రెడ్డి, అంతప్పగూడ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**కుమార్తె పెళ్లికి చేసిన అప్పులు తీరక మనస్తాపం**

**చికిత్స పొందుతూ మృతి చెందిన కర్రె మల్లేశం**

**సిద్ధిపేట/జగదేవపూర్, మే 21 (వుదయం ప్రతినిధి)**



కుటుంబ అవసరాలు, కుమార్తె వివాహానికి చేసిన అప్పులు తీరే మార్గం కనిపించక, ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర మనస్తాపానికి గురైన ఒక రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన జగదేవపూర్ మండలంలో చోటుచేసుకుంది. రక్షక భట (పోలీస్) సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... జగదేవపూర్ మండల పరిధిలోని నిర్మలనగర్ గ్రామానికి చెందిన కర్రె మల్లేశం (48), తండ్రి పోచయ్య, వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. కుటుంబ అవసరాల నిమిత్తం, అలాగే కుమార్తె పెళ్లి కోసం అతను పెద్ద మొత్తంలో అప్పులు చేశాడు. అయితే వ్యవసాయం ద్వారా వచ్చే ఆదాయం ఆ అప్పులు తీర్చడానికి సరిపోకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువయ్యాయి. అప్పులు తీర్చడం కోసం తనకున్న భూమిని అమ్మేందుకు ప్రయత్నించినప్పటికీ, కొనుగోలుదారులు దొరకకపోవడంతో గత కొంత కాలంగా తీవ్ర మానసిక ఆందోళనకు లోనయ్యాడు.

చికిత్స పొందుతూ మృతి..

ఈ క్రమంలో ఈ నెల 10వ తేదీ ఉదయం వరి కోత యంత్రం (మిషన్) వద్దకు వెళ్లిన మల్లేశం, తీవ్ర మనస్తాపంతో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతడిని గజ్వేల్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అందించిన అనంతరం, మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాణాలతో పోరాడుతూ పరిస్థితి విషమించడంతో గురువారం (21052026) ఉదయం 11:25 గంటల ప్రాంతంలో మల్లేశం మృతి చెందాడు. మృతుడికి భార్య మంజుల, కుమారుడు సన్నిత్ కుమార్, కుమార్తెలు అంకిత, అక్షయ ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సహాయ రక్షక భట అధికారి (ఏఎస్ఐ) సుభాష్ తెలిపారు.

## వివోఏలకు తగిన వేతనం ఇవ్వాలి!

- **వివోఏల కు శ్రమకు తగిన వేతనం చెల్లించాలి వెట్టి చాకిరి చేయిస్తున్న ప్రభుత్వం**
- **నాలుగో రోజుకు చేరిన నిరవధిక సమ్మె**

**మండల ప్రధాన కార్యదర్శి ప్రమీల**

**చేవెళ్ల, మే 21 (వుదయం)**



గ్రామ స్థాయిలో మహిళా సంఘాల అభివృద్ధి కోసం కీలకంగా పనిచేస్తున్న వివోఏలను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, వారితో వెట్టి చాకిరి చేయించుకుంటోందని వివోఏల మండల ప్రధాన కార్యదర్శి ప్రమీల గురువారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.వివోఏల నిరవధిక సమ్మె నాలుగో రోజుకు చేరిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గ్రామాల్లో వివోఏలు చేస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమన్నారు.గ్రామాల్లో మహిళా సంఘాల బలోపేతం కోసం వివోఏలు 30కి పైగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు.సంఘాల లైవ్ మీటింగ్‌లు నిర్వహించడం, గ్రామ సంఘ సమావేశాలు ఏర్పాటు చేయడం, ఎస్ఎస్‌జీ అకౌంటింగ్ యాప్, సర్ఫ్ ప్రొఫైల్ యాప్, లోకాస్ యాప్‌లలో గ్రామ సంఘాలు, చిన్న సంఘాల లావాదేవీలను నమోదు చేయడం వంటి కీలక పనులు చేస్తున్నామన్నారు.అంతేకాకుండా బ్యాంకు లింకేజీ టార్గెట్లు పూర్తి చేయడం, గ్రామీణ మహిళలకు వ్యాపార రుణాలు అందించడం, కొత్త మరియు పాత సంఘాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, ఎంఎస్ఎంఈ మరియు ఉద్యమ్ ఆధార్ మొబైల్ యాప్‌లలో డేటా ఎంట్రీలు చేయడం వంటి బాధ్యతలు కూడా వివోఏలపైనే ఉన్నాయని చెప్పారు. ఉల్లాస్ కార్యక్రమం, "అమ్మకు అక్షరమాల" ఇందిరమ్మ చీరల పంపిణీ శ్రీనిధి రుణాల పర్యవేక్షణ ఎన్‌పీఏ రికవరీ మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దడం, పాఠశాల పిల్లలకు యూనిఫాంలు కుట్టించడం వరకు అనేక పనులు చేస్తున్నామని వివరించారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు గ్రామాలకు వచ్చినప్పుడు సభలకు జన సమీకరణ బాధ్యతలు కూడా తమపైనే మోపుతున్నారని ఆరోపించారు.ఇన్ని పనులు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం తమ సేవలను గుర్తించడం లేదని, సమస్యలకు పరిష్కారం చూపే వరకు సమ్మె విరమించబోమని ప్రమీల స్పష్టం చేశారు.వివోఏలకు గౌరవప్రదమైన గుర్తింపు, సరైన వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి రావుల జ్యోతి, మండల సలహాదారుడు చంద్రశేఖర్‌తో పాటు వివోఏలు హేమలత, చదువు రాములు, స్వప్న, సుజాత, లలిత, మమత, పద్మ, జంగయ్య, కవిత, శిరీష, సుశీల, రమేష్, అనిత, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనను విజయవంతం చేయాలి

**రంగారెడ్డి జిల్లా,మే 21 (వుదయం)**



శుక్రవారం నిర్వహించే ప్రజా పాలన జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కిరణ్మయి.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 22న శుక్రవారం నిర్వహించనున్న జిల్లా స్థాయి కార్యక్రమం ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ కిరణ్మయి గురువారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రజాపాలన కార్యక్రమాలను చక్కగా నిర్వహించడం జరిగిందని, అదే స్ఫూర్తితో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని మరింత అట్టహాసంగా నిర్వహించేలా కృషి చేయాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పోటోలు, ఆయా పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాలను, సంక్షేమ పథకాలకు ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించేందుకు వీలుగా సమగ్ర వివరాలతో నివేదికలను అందించాలని ఆదేశించారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, సాధించిన పురోగతిని సమగ్రంగా ప్రదర్శించేలా నివేదికలు ఉండాలన్నారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు సంబంధించి స్టాళ్ళను ఏర్పాటు చేయాలన్నారు.

ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని, శాఖల వారీగా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.

## తూనికల్లో తేడా.. వినియోగదారులకు మోసం

*** మెట్రాలజీ శాఖ నిర్లక్ష్యంపై వినియోగదారుల సంఘాల ఆవేదన**

**దౌల్తాబాద్, మే 21(వుదయం ప్రతినిధి):**



రాష్ట్రంలో తూనికలు, కొలతల శాఖ నిర్లక్ష్యంతో వినియోగదారులు భారీగా మోసపోతున్నారని తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రతినిధి, సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు కుంభాల రవీందర్ ఆరోపించారు. ప్రపంచ తూనికలు, కొలతల (మెట్రాలజీ) దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ ఏడాది ప్రపంచ మెట్రాలజీ దినోత్సవ థీమ్‌గా కొలమాన శాస్త్రం విధాన రూపకల్పనలో విశ్వాసాన్ని పెంపొందించడం అనే నినాదాన్ని ప్రకటించినప్పటికీ, రాష్ట్రంలో మాత్రం తూనికలు, కొలతల శాఖ పనితీరు పూర్తిగా నిర్లక్ష్యంగా మారిందని విమర్శించారు. చిన్న చిన్న దుకాణాల నుంచి పెద్ద షాపింగ్ మాల్స్ వరకు వినియోగదారులు వివిధ రూపాల్లో మోసపోతున్నారని పేర్కొన్నారు.చాక్లెట్లు, బిస్కెట్లు, పెట్రోలు, డీజిల్, వంటనూనెలు, బంగారు, వెండి నగలు, భవన నిర్మాణ సామగ్రి వంటి అనేక వస్తువుల్లో తూనికలు, కొలతల్లో వ్యత్యాసాలు ఉన్నాయని తెలిపారు. ప్యాకింగ్ వస్తువులపై తయారీ సంస్థ పేరు, సరైన బరువు, గడువు తేదీలు వంటి వివరాలు లేకుండానే విక్రయాలు జరుగుతున్నాయని ఆరోపించారు.రెడీమేడ్ దుస్తులు, చీరల కొలతల్లో కూడా వినియోగదారులను మోసం చేస్తున్నారని, ఐదు మీటర్లుగా పేర్కొనే చీరలు నాలుగున్నర మీటర్లకే పరిమితమవుతున్నాయని అన్నారు. హోటళ్లలో టీ, కాఫీ కప్పుల పరిమాణం తగ్గిపోతుండగా, ఇడ్లీలు, వడలు, గారెల పరిమాణాలు కూడా క్రమంగా చిన్నబోతున్నాయని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.విద్యుత్ మీటర్లు, వాహనాల స్పీడోమీటర్లు, బీపీ మీటర్లు, థర్మామీటర్లు వంటి పరికరాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాల్సిన బాధ్యత తూనికలు, కొలతల శాఖపై ఉందని గుర్తు చేశారు. విదేశాల నుంచి దిగుమతి అయ్యే ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై ప్రమాణిత గుర్తులు ఉన్నాయా లేదా అన్న విషయాన్ని కూడా అధికారులు పరిశీలించాలని కోరారు.భవన నిర్మాణ రంగంలో వినియోగించే ఇనుము రాడ్లు, కంకర, సిమెంట్ నాణ్యతపై కఠిన తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బంగారు నగల విషయంలో కేంద్ర ప్రభుత్వం హాల్‌మార్క్ నిబంధనలు తీసుకొచ్చినా, రాష్ట్ర స్థాయిలో వాటి అమలు సరిగా జరగడం లేదని విమర్శించారు.తూనికలు, కొలతల శాఖలో సిబ్బంది కొరత, ప్రత్యేక అధికారుల లేమి, వినియోగదారుల వ్యవహారాలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం వల్ల ప్రజల సమస్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు.ప్రజాస్వామ్యంలో వినియోగదారుడే రారాజు అంటారు. కానీ ప్రస్తుతం వినియోగదారుడే అత్యంత మోసపోతున్న వర్గంగా మారిపోయాడు అని కుంభాల రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు.

## షాద్ నగర్ పోలీసు ఉన్నత అధికారులను కలిసిన కౌన్సిలర్ ఒగ్గు జయలక్ష్మి కిషోర్



**షాద్ నగర్ మే 21 (వుదయం)**

పట్టణంలోని క్రిస్టియన్ కాలనీ పరిధిలో గల 16వ వార్డు మహిళా కౌన్సిలర్ ఒగ్గు విజయలక్ష్మి, మున్సిపల్ ఆప్షన్ మాజీ సభ్యులు ఒగ్గు కిషోర్ దంపతులు స్థానిక డిసిపి కార్యాలయంలో డిసిపి శిరీష,

అదేవిధంగా ఏసీపి కార్యాలయంలో ఏసీపి లక్ష్మీనారాయణలను కలిసి పుష్పగుచ్చాని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌన్సిలర్ గా ఎన్నిక అయిన తర్వాత మర్యాదపూర్వకంగా వారిని కలుసుకున్నట్లు మీడియాకు వివరించారు. ఆయా అధికారుల నేతృత్వంలో షాద్ నగర్ ప్రాంతం ఎలాంటి నేరాలకు ఆస్కారం లేకుండా ప్రశాంతంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు జయలక్ష్మి కిషోర్ దంపతులు తెలిపారు.

**హైదరాబాద్‌లో కొన్ని చోట్ల విద్యుత్ వైర్లు మార్చాలి: వీహెచ్**

హైదరాబాద్: నగరంలో పలుచోట్ల విద్యుత్ వైర్లను మార్చాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు (వీహెచ్) కోరారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి చేశారు. "పలు ప్రాంతాల్లో నిజాం కాలంలో వేసిన విద్యుత్ వైర్లు ఇప్పటికీ ఉన్నాయి. పాత వైర్ల వల్ల కొన్నిచోట్ల షార్ట్ సర్క్యూట్ జరుగుతోంది. ఇన్సూరెన్స్ లేని వాళ్లకు చాలా నష్టం కలుగుతోంది.







## తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల పరీక్ష కేంద్రం వద్ద నిషేధాజ్ఞలు

**కేంద్రం చుట్టూ 500 మీటర్ల పరిధిలో ఐదుగురు గుమిగూడటం నిషేధం**

**సమీపంలోని నకలు (జిరాక్స్), అంతర్జాల కేంద్రాలు మూసివేయాలి**

**మే 23 నుండి జూన్ 1 వరకు ఉత్తర్వులు అమలు: సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్**

**సిద్దిపేట, మే 21 (వుదయం బ్యూరో ప్రతినిధి)**



జిల్లాలో జరగనున్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శాఖాపరమైన పరీక్షల నేపథ్యంలో పరీక్షా కేంద్రం వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు, పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు వీలుగా భారతీయ నాగరిక్ సురక్షా సంహిత సెక్షన్ 163 (గతంలో 144 సెక్షన్) ప్రకారం నిషేధాజ్ఞలు విధిస్తూ సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఉత్తర్వులు జారీ చేశారు.

జిల్లాలోని వర్గల్ మండలం, గౌరారం గ్రామంలో గల **"కావేరీ విశ్వవిద్యాలయం పరీక్షా కేంద్రంగా నిర్దేశించబడినందున, ఈ కేంద్రం చుట్టూ 500 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటాన్ని పూర్తిగా నిషేధించినట్లు పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. ఉదయం 8 నుండి సాయంత్రం 6 గంటల వరకు అమలు ఈ ఆంక్షలు పరీక్షలు జరిగే రోజుల్లో, అనగా ఈ నెల23.05.2026 నుండి జూన్ 1 (01.06.2026) వరకు, పరీక్ష జరిగే ప్రతిరోజూ ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 06:00 గంటల వరకు అమలులో ఉంటాయని కమిషనర్ పేర్కొన్నారు. పరీక్షా కేంద్ర పరిసరాల్లో కర్రలు, రాళ్లు, ఆయుధాలు లేదా ఇతర ప్రమాదకరమైన వస్తువులను కలిగి ఉండటం నేరమని, పరీక్షకు సంబంధించిన నిషేధిత కాగితాలను తీసుకెళ్లడం పూర్తిగా నిషేధమని హెచ్చరించారు. పరీక్షలు జరిగే సమయంలో కేంద్రం సమీపంలోని అన్ని నకలు తీసే దుకాణాలు (జిరాక్స్ సెంటర్లు), ముద్రణాలయాలు, అంతర్జాల (నెట్) కేంద్రాలను తప్పనిసరిగా మూసివేయాలని ఆదేశించారు. ఈ ఉత్తర్వుల నుండి విధుల్లో ఉన్న రక్షక భట నిపుణులు (పోలీస్ అధికారులు), సైనిక సిబ్బంది, విద్యాశాఖకు చెందిన ప్రత్యేక తనిఖీ బృందాల అధికారులు మరియు అంత్యక్రియల ఊరేగింపులకు మాత్రమే మినహాయింపు ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా సంబంధిత రక్షక భట నిలయాల (పోలీస్ స్టేషన్ల) అధికారులు తగిన బందోబస్తు, రక్షణ ఏర్పాట్లు చేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. ఈ నిబంధనలను ఉల్లంఘించి చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రష్మీ పెరుమాళ్ హెచ్చరించారు.




"ప్రపంచ వేదికపై భారత జెండాను గౌరవించడం దేశద్రోహమా, లేక విదేశాల్లో భారత జెండాను అవమానించడం దేశద్రోహమా? ఉగ్రవాదం నడుము విరగ్గొట్టడం, ఉగ్రవాదానికి తగిన గుణపాఠం చెప్పడం దేశద్రోహమా? లేక ఉగ్రవాదులకు బిర్యానీ తినిపించడం, లేదా ఉగ్రవాదులతో రాజీపడటం దేశద్రోహమా? రాహుల్ గాంధీ భాష బలహీనతను ప్రతిబింబిస్తోంది. దేశం ఇప్పుడు రాహుల్ గాంధీ బలహీనతలను, గాంధీ కుటుంబం, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను, అలాగే ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థను, ప్రపంచ వేదికపై భారతదేశ ప్రతిష్టను గమనిస్తోంది."

- పీయూష్ గోయెల్, కేంద్ర మంత్రి

## వేమన పద్యం

పాల నీడిగింట గ్రోలుచునుండెనా
మనుజులెల్లగూడి మద్యమండ్రు
నిలువదగనిచోట నిలువ నిందలువచ్చు
విశ్వదాభిరామ వినురవేమ



# అమెరికా, భారత్ సంబంధాల పునరుద్ధరణ?

మారుతున్న ప్రపంచ పరిణామాలు, భౌగోళిక రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని మోడీ విదేశాలకు వెళ్లినా, విదేశాల నుంచి నాయకులు మన దేశానికి వచ్చినా వెనుక ఉన్న ఉద్దేశ్యం ఏమిటని పరిశీలించి చూడాల్సిందే. ఇటీవలి ప్రధాని ఐరోపా పర్యటన కారణంగా అనేక ఒప్పందాలు కుదిరిన నేపథ్యంలో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, మరో రెండు రోజుల్లో భారతదేశానికి రానుండటం విశేషం. ముఖ్యంగా, ఆపరేషన్ సింధూర్ ముగిసిన తర్వాత, సుంకాల విషయంలో వాణిజ్య సంబంధాలు ఒత్తిడికి లోనైన అనంతరం, అలాగే ఏప్రిల్ 2025లో అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్ భారతదేశాన్ని సందర్శించిన తర్వాత, అమెరికా ప్రభుత్వం నుంచి జరుగుతున్న అత్యున్నత స్థాయి పర్యటన ఇదే కావడం విశేషం.


అప్పటికి, ఇప్పటికీ తేడా, భారతదేశంలో అమెరికా రాయబారి సెర్గియో గోర్ (మొదట వాషింగ్టన్‌లో, ఇప్పుడు ఢిల్లీలో) చేస్తున్న ప్రయత్నాలు. కొంతకాలంగా ఆటంకాలు, వ్యూహాత్మక అస్పష్టతలతో సతమతమవుతున్న భాగస్వామ్యాన్ని పునరుత్తేజపరిచే ప్రయత్నంలో ఒక మార్పుకి కారకుడిగా ఆయన పనిచేశారన్నది వాస్తవం. గోర్ ప్రయత్నాలు ప్రధానంగా విస్తృత వ్యూహాత్మక సంబంధాన్ని సుంకాల వివాదాల నుండి కాపాడటం, కీలకమైన , అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల చుట్టూ చర్చలను వేగవంతం చేయడం, రెండు రాజధానులలోని రాజకీయ గందరగోళం మధ్య మందగించిన కార్యక్రమాలకు అధికారిక వేగాన్ని పునరుద్ధరించడంపై దృష్టి సారించాయి.

నిజానికి, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత, ఇరాన్‌పై సైనిక చర్యకు ముందు పాకిస్థాన్‌తో అమెరికా సంబంధాలను ముమ్మరం చేశారు. అదే సమయంలో చైనాతో కూడా సంప్రదింపులు జరిపారు, దీనికి పరాకాష్టగా కొన్ని రోజుల క్రితం చైనా అధ్యక్షుడు గ్జి జిన్‌పింగ్‌తో సమావేశం జరిగింది. ఈ చర్యలు గమనించినప్పుడు, వాషింగ్టన్‌కు భారతదేశం వ్యూహాత్మకంగా ముఖ్యమైనదిగా మిగిలిపోవచ్చు కానీ ఇకపై వ్యూహాత్మకంగా అనివార్యం కాకపోవచ్చు అనే భావనతో ఇప్పటికే సతమతమవుతున్న భారత వ్యూహాత్మక వర్గాలలో అనివార్యంగా ఆందోళనను రేకెత్తించాయి.

అయితే, వాణిజ్యం , సుంకాలపై ఉద్రిక్తమైన వాదోపవాదాలు జరిగినప్పటికీ, విస్తృతమైన సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం చాలా వరకు నిలబడింది. క్వాడ్ చట్రం, గూఢచార సమాచార భాగస్వామ్య యంత్రాంగాలు, రక్షణ పరస్పర అనుసంధానం, ఐసెట్ చట్రం కింద సెమీకండక్టర్, కీలక సాంకేతిక కార్యక్రమాలు, అలాగే సముద్ర రంగ అవగాహనలో కొనసాగుతున్న సహకారం నిలకడగా కొనసాగాయి. సంబంధంలోని రాజకీయ అస్థిరత ఉన్నప్పటికీ, జెట్ ఇంజిన్ సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, సరఫరా గొలుసు స్థితిస్థాపకతపై చర్చలు కూడా ముందుకు సాగాయి.

రాబోయే కొద్ది రోజుల్లో ఢిల్లీలో, రూబియో, గోర్, తమ భారతీయ సహచర మంత్రులతో కలిసి జూన్ నెలలో ఫ్రాన్స్‌లో జరుగనున్న జి7 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా, ప్రధాని నరేంద్ర మోడీ , అధ్యక్షుడు ట్రంప్ మధ్య జరగనున్న కీలక సమావేశానికి ముందే, ఇరుపక్షాల మధ్య ఏకాభిప్రాయం ఉన్న అంశాలను పునరుద్ధరించుకోవడానికి, బలోపేతం చేసుకోవడానికి కృషి చేస్తారు. ఫిబ్రవరి 2025 తర్వాత, ఈ ఇద్దరు అగ్ర నాయకుల మధ్య జరిగే మొట్టమొదటి ముఖాముఖి భేటీ ఇదే కానుండటం గమనార్హం.

భారతదేశ ఆధిపత్యాన్ని బలపరిచే రీతిలో ఈ పునఃసంబంధాలు, ఇరు దేశాల సంబంధాలను పునరుద్ధరించడంలో విజయం అమెరికా సాధిస్తుందో లేదో వేచి చూడాలి. కానీ, ఇరాన్ యుద్ధం వల్ల కలుగుతున్న నష్టాల పట్ల వాషింగ్టన్ ఇప్పుడు మరింత అప్రమత్తంగా ఉండటం, వ్యూహాత్మక సహకారంతో పాటు ముందుజాగ్రత్తగా వ్యవహరించే పాకిస్తాన్ అలవాటు పట్ల మరింత జాగ్రత్తగా ఉండటం, చైనా ఆర్థిక, వ్యూహాత్మక పరపతి శాశ్వత లోతును కొత్తగా గుర్తు చేసుకోవడం వంటి కారణాల వల్ల, అమెరికా ప్రభుత్వంలోని కొన్ని వర్గాలు ఢిల్లీని తమ వైపు దృఢంగా ఉంచుకోవడంలో ఉన్న వివేకాన్ని తిరిగి కనుగొన్నాయని చెప్పడం సబబే.




## రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# పచ్చదనం మృగ్యం... వన్యప్రాణులు అంతం!




భూమిపై జీవాల మధ్య భేదాన్నే 'జీవవైవిధ్యం' అంటాం. సృష్టిలో గల జీవరాశులలో ఏ ఒక్కటి అధికం కాదు, ఏదీ తక్కువ కాదు. అన్ని సమానమే. అన్ని ఒకదాని మీద ఒకటి ఆధారపడి జీవనం సాగిస్తుంటాయి. మనిషి తన ప్రతి అవసరానికి ప్రకృతి మీద ఆధార పడతాడు. ప్రకృతి లేనిదే మనిషి జీవితం లేదు. ఇది గమనించిన భారతీయ ఋషులు జీవ వైవిధ్య చక్రం సక్రమంగా సాగేలా, మనిషి వాటిలో కల్పించుకునే వీలు లేకుండా మానవ ధర్మాలను వివరించారు. అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవంను మే 22 న జరుపు కుంటారు. 2010ని అంతర్జాతీయ జీవ వైవిధ్య సంవత్సరంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. నాటినుండి ఏటా ఆ దినాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటారు. నేడు భూమిపై ఉన్న అనేక మిలియన్ల వివిధ జాతుల జీవ వైవిధ్యం సుమారు 3.5 బిలియన్ సంవత్సరాల పరిణామం. మన జీవన శైలితో పర్యావరణం కాలుష్యం చెందడంతో భూగోళం వేడెక్కిపోతుంది. దీంతో జీవ వైవిధ్యం దెబ్బతింటోంది. వివిధ కారణాల వల్ల ఎన్నో జీవ జాతులు అంతరించి పోతున్నాయి. ప్రపంచంలోని 12 మహా జీవ వైవిధ్య ప్రాంతాలలో భారత దేశం ఒకటి. సుమారు 45 వేల వృక్ష జాతులు, దాదాపు 77 వేల జంతు జాతులు ఈ దేశంలో గతంలో ఉండేవి. కారణాంతరాల వల్ల అనేక జీవాలు కనుమరుగు అవుతున్నాయి. నేడు జీవ సంపదలో 10 శాతానికిపైగా ప్రమాదంలో ఉంది. వాటిలో చాలా జాతులు అంతరించి పోయే దశలో ఉన్నాయి. గత కొన్ని దశాబ్దాలలో 50 శాతానికి పైగా అరణ్యాలు, 70 శాతానికి పైగా నీటి వనరులు మృగ్యమైపోయాయి. విస్తారంగా ఉన్న పచ్చిక బయళ్ళను స్వార్థ ప్రయోజనాల కోసం రూపు మాపడం జరిగింది. అరణ్యాలలోని వన్యప్రాణుల్ని వేటాడి మరీ అంతమొందించడం నిత్య కృత్యం అవుతున్నది. వ్యవసాయంలో రసాయనిక ఎరువులకు, కీటక నాశనులకు ప్రాధాన్యత పెరిగింది. మందుల కంపెనీల లాభాపేక్ష వాటిని అధికంగా, విచక్షణా రహితంగా వాడేలా చేస్తున్నది. దీంతో నేలను, దానిపై నివసించే విలువైన జీవ సంపదను కోల్పోవాల్సి వస్తున్నది. అత్యధిక కీటక నాశనులను ఉత్పత్తి చేసే దేశంగా భారత్ విరాజిల్లుతోంది. ఇటువంటి అవాంఛనీయ చర్యల వల్ల దారుణంగా నష్టపోతున్నాం. అంతే కాదు ఎన్నో జీవ జాతులు కాల క్రమంలో అంతరించి పోయాయి. భారత దేశంలో ఆదివాసులు (గిరిజనులు, కొండజాతి ప్రజలు) అధికంగా ఉన్నచోట జీవ వైవిధ్యం ఎక్కువగాను, పదిలంగానూ ఉంది. మన దేశంలో 53 మిలియన్ల కంటే ఎక్కువ మందే ఆదివాసులు నివసిస్తున్నారని సర్వేలు చెబుతున్నాయి. వారిలో దాదాపు 53 తెగలున్నాయి.

మేఘాలయ, నాగాలాండ్, మిజోరాం, అరుణాచల్ ప్రదేశ్‌లో 80 శాతాని కంటే ఎక్కువ మంది గిరిజనులు ఉన్నారు. అక్కడే జన్యు వైవిధ్యం కూడా ఎక్కువగా ఉంది. ఎన్నో పంటలలో వైవిధ్యాలు, రకాలు, ఆదివాసులు నివాసాలున్న ప్రాంతాలలోనే అధికం. ఇటీవల జన్యుమార్పిడి కూడా జీవ వైవిధ్యాన్ని దెబ్బతీస్తోంది. వీటిని రూపొందించే, ప్రవేశపెట్టే విషయాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. రక్షణ సంబంధమైన నియంత్రణలను పాటించాలి. జన్యు మార్పిడి వల్ల వచ్చే ప్రభావాలు స్వల్ప కాలంలో, దీర్ఘకాలంలో ఎలా ఉంటాయో పూర్తి అధ్యయనం చేయకుండా వీటిని ఏ జీవ జాతుల్లోనూ ప్రవేశ పెట్టకూడదు. తొందర పడితే ప్రస్తుతం మనుగడ లోని జీవజాతికే ప్రమాదం వాటిల్లు తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ సృష్టిలో అన్నిటిలో ఏకత్వం ఎంత ఉందో, భౌతికంగా, మానసికంగా భిన్నత్వం కూడా అంతే ఉంది. వైవిధ్యమే సృష్టి లక్షణం అంటారు స్వామి వివేకానంద. వ్యవసాయ పద్ధతులే కావచ్చు, జీవన విధానమే కావచ్చు, ఆహారపు అలవాట్లే కావచ్చు, అన్ని సృష్టి చక్రానికి లోబడే ఉంటాయి. చెరువులో ఉండే కీటకాలను తిని కప్ప జీవిస్తుంది. కప్పను తిని పాము జీవిస్తుంది, పామును గద్ద తింటుంది, గద్ద మరణించాక దాన్ని క్రిములు తిని భూమిలో కలిపేస్తాయి. అది మొక్కలకు ఎరువుగా మారుతుంది. ఇదంతా ఒక గొలుసుకట్టు విధానం, ఒక నిరంతర ఆవృత వృత్తం. వీటిలో ఏ ఒక్క ప్రాణి అంతరించినా మిగితా అన్నిటి మీద ప్రత్యక్షంగా తీవ్ర ప్రభావం ఉంటుంది, మిగతా ప్రాణుల మీద పరోక్షంగా ముప్పు ఉంటుంది. ఇలా జగత్తులో అనేక వృత్తాలు ఉంటాయి. వాటిలో మనిషి ఏ మాత్రం జోక్యం చేసుకున్నా అది వినాశనానికి దారి తీస్తుంది, ఏ ఒక్క జీవి అంతరించినా, మానవ మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. అనారోగ్యాలకు చికిత్స, వైద్యం చేయడానికి జీవవైవిధ్యం చాలా ముఖ్యం. అనేక మొక్కలు, జంతువులు, శిలీంధ్రాలను మందుల తయారీకి వాడడం చూస్తున్నాం. ప్రపంచ వ్యాప్తంగా ఏటా వేలాది జాతుల జీవరాశులు అంతరించి పోతున్నాయి. వాతావరణ సమ తుల్యానికి, పర్యావరణ పరిరక్షణకు జీవరాసులను కాపాడు కోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఇందుకోసం చిత్తశుద్ధితో కృషి చేయాల్సిన తరుణం ఆసన్నమైంది.



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

# స్వదేశీ మాటల్లో విలాసం చేతల్లో : మోదీ మోడల్

నరేంద్ర మోదీ దేశ ప్రజలకు నిరాడంబర జీవితం, పొదుపు, స్వదేశీ ఉత్పత్తుల వాడకం పై పాఠాలు చెబుతూ వస్తున్నారు. కానీ వారి స్వంత జీవితం లగ్జరీ, ఆడంబరం, విదేశీ వస్తువులతో నిండి ఉందని విమర్శలు ఎప్పటి నుంచో వినిపిస్తున్నాయి. ఈ వ్యత్యాసం కేవలం రాజకీయ విమర్శ కాదు. ఒక నాయకుడి బహిరంగ చిత్రం మరియు వ్యక్తిగత వాస్తవాల మధ్య ఉన్న అసంబద్ధతలను పరిశీలించడం.

మోదీ తన బాల్యాన్ని సాధారణ చాయ్ విక్రేత కుటుంబం నుంచి వచ్చినట్లు చిత్రీకరిస్తారు. వడ్నగర్‌లో తండ్రి టీ స్టాల్ వద్ద సహాయం చేశారని చెప్పేది నిజమే. కానీ రైల్వే స్టేషన్‌లో తాను చాయ్ అమ్మినట్లు చెప్పిన కథలు అతిశయోక్తి అని కుటుంబ సభ్యులు, ముఖ్యంగా సోదరుడు ప్రహ్లాద్ మోదీ వ్యాఖ్యలు సూచిస్తాయి. తండ్రి టీ వ్యాపారం చేస్తే కుటుంబం సహాయం చేసింది కానీ మోదీ ప్రధానంగా చాయ్ విక్రేత కాదని వారు చెప్పారు. ఇలాంటి కథలు రాజకీయ ఇమేజ్ కు సహాయపడతాయి కానీ వాస్తవాలను వక్రీకరిస్తాయి.




**ప్రజలు పొదుపు చేయాలని, విదేశీ వస్తువులు మానాలని చెప్పేవారు తమ జీవితంలో ఆడంబరం ప్రదర్శిస్తే ఎలా? గుజరాత్ ముఖ్యమంత్రిగా, ప్రధాన మంత్రిగా విదేశీ సందర్శనలు, ఖర్చులపై కూడా విమర్శలు వచ్చాయి. డాక్టర్ సుబ్రహ్మణ్య స్వామి వంటి నాయకులు కూడా మోదీపై విమర్శలు చేశారు. మోదీ జీవిత చరిత్రలు, ఆత్మకథలు కూడా ఎంతవరకు నిజం అనేది ప్రశ్నార్థకం. మీడియా ద్వారా సృష్టించిన ఇమేజ్ ఒకటి, వాస్తవాలు మరొకలా ఉన్నాయి.**
**ఈ విమర్శలు కేవలం మోదీ వ్యక్తిగత లోపాలను మాత్రమే కాదు, భారతీయ రాజకీయాల్లో ఇమేజ్ మేనేజ్‌మెంట్ లోతును చూపిస్తాయి. ఒక నాయకుడు తన చర్యలు, మాటలు ఏకత్వం కలిగి ఉండాలి. ప్రజలు సాదా జీవితం గడపాలని చెప్పేవారు తమ జీవితంలో కూడా అంతే అనుసరించాలి. లేకపోతే అది కేవలం రాజకీయ నాటకం అవుతుంది.**

మోదీ విద్యా పరమైన డిగ్రీల విషయంలో కూడా సందేహాలు అనేకం ఉన్నాయి. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ, గుజరాత్ విశ్వవిద్యాలయం నుంచి పీజీ చేసినట్లు తన అఫిడవిట్ లో చెప్పినా, డాక్యుమెంట్లు, మార్కులు, తేదీల్లో అసంబద్ధతలు ఉన్నాయని విమర్శకులు ఆరోపించారు. విశ్వవిద్యాలయాలు కొంత సమాచారం ఇచ్చినా పూర్తి పారదర్శకత లేకపోవడం సందేహాలను పెంచింది. ఒక నాయకుడు తన విద్యా నేపథ్యాన్ని కూడా స్పష్టంగా చెప్పలేకపోతే, ప్రజలు ఇతర విషయాల్లో ఎలా నమ్ముతారు?

మోదీ తనను సన్యాసి, బ్రహ్మచారి జీవితం గడిపిన వ్యక్తిగా చిత్రీకరిస్తారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘంలో ప్రచారక్‌గా ఉన్నప్పుడు అలాంటి జీవనం సాధ్యమైందని చెప్పవచ్చు. కానీ 1968లో 18 ఏళ్ల వయసులో యశోదాబెన్‌ను వివాహం చేసుకున్నారు. కొన్ని నెలలు మాత్రమే కలిసి ఉన్నారని యశోదాబెన్ స్వయంగా చెప్పారు. వారు విడివిడిగా జీవిస్తున్నారు. యశోదాబెన్ ఉపాధ్యాయురాలిగా పని చేసి రిటైర్ అయ్యారు. ఆమె మోదీని గౌరవిస్తున్నా, వారి వివాహ జీవితం గురించి ప్రశ్నలు ఉంటాయి. సన్యాస జీవితం అనేది ఎంతవరకు వాస్తవం అనేది వ్యక్తిగతం కానీ రాజకీయ ఇమేజ్‌లో దీనిని ఎక్కువగా ఉపయోగించుకోవడం విమర్శనీయం.

కుటుంబం గురించి కూడా మోదీ దూరం పాటిస్తారు. సోదరులు సోమభాయ్, ప్రహ్లాద్, అమృత్, పంకజ్‌లు సాధారణ జీవితాలు గడుపుతున్నారు. కొందరు మోదీ కుటుంబానికి ప్రత్యేక సౌకర్యాలు లేవని చెప్పినా, ఒక ప్రధాన మంత్రి కుటుంబాన్ని దూరం పెట్టడం అసాధారణం కాదు కానీ "నాకు అవినీతికి కుటుంబం లేదు" అనే వాదనను హైలైట్ చేయడం రాజకీయ లాభం కోసమే.

ప్రధాన మంత్రి పదవిలో మోదీ జీవితం లగ్జరీతో నిండిందని విమర్శకులు చెబుతారు. కొత్త ప్రధాన మంత్రి నివాస భవనం భారీగా, ఆడంబరంగా నిర్మించబడింది. సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్ లో భాగంగా నిర్మించిన ఈ కొత్త నివాసం సుమారు 467 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మాణం జరిగిందని నివేదికలు చెబుతున్నాయి. ఇది సుమారు 36 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుంది. భారీ బేస్‌మెంట్ పార్కింగ్, అధునాతన సౌకర్యాలు ఇందులో ఉన్నాయని వార్తలు. ఇప్పటికే ఉన్న ప్రధాన మంత్రి నివాసం పునరుద్ధరణకు కూడా ఎనభై తొమ్మిది కోట్ల రూపాయలు ఖర్చు చేశారని ఆరోపణలు. ఇలాంటి భారీ ఖర్చులు కోవిడ్ మహమ్మారి సమయంలో కూడా జరగడం ప్రజల మధ్య అసంతృప్తి కలిగించింది. అధికారిక సౌకర్యాలు ప్రధాన మంత్రికి అవసరమే కానీ వాటిని సాధారణ ప్రజలతో పోల్చి "నేను సాదా జీవితం" అని చెప్పడం అసంగతం.

కాన్వాయ్‌లు, సెక్యూరిటీ, విదేశీ పర్యటనలు వందల సంఖ్యలో, ఖరీదైన సూట్లు, మొంట్‌బ్లాంక్ పెన్నులు, బల్గారి కళ్లజోడు, స్విస్ వాచ్‌లు వాడకం విమర్శలకు దారి తీస్తాయి. ఒకసారి ధరించిన ఖరీదైన మోనోగ్రామ్ సూట్ వివాదాస్పదమైంది. దాని ధర సుమారు పది లక్షల రూపాయలు అని చెప్పబడింది. తర్వాత ఆ సూట్ వేలంలో కోట్ల రూపాయలకు అమ్ముడు పోయిందని వార్తలు. ఇటాలియన్ బల్గారి కళ్లజోడు, జర్మన్ మొంట్‌బ్లాంక్ పెన్ను, స్విస్ మొవాడో వాచ్ వంటి విదేశీ బ్రాండ్లను ఉపయోగించడం విమర్శలను ఆకర్షించింది. స్వదేశీ ప్రచారం చేస్తూ విదేశీ బ్రాండ్లు వాడడం హైపోక్రసీ అని ఆరోపణలు.

ప్రజలు పొదుపు చేయాలని, విదేశీ వస్తువులు మానాలని చెప్పేవారు తమ జీవితంలో ఆడంబరం ప్రదర్శిస్తే ఎలా? గుజరాత్ ముఖ్యమంత్రిగా, ప్రధాన మంత్రిగా విదేశీ సందర్శనలు, ఖర్చులపై కూడా విమర్శలు వచ్చాయి. డాక్టర్ సుబ్రహ్మణ్య స్వామి వంటి నాయకులు కూడా మోదీపై విమర్శలు చేశారు. మోదీ జీవిత చరిత్రలు, ఆత్మకథలు కూడా ఎంతవరకు నిజం అనేది ప్రశ్నార్థకం. మీడియా ద్వారా సృష్టించిన ఇమేజ్ ఒకటి, వాస్తవాలు మరొకలా ఉన్నాయి. ఈ విమర్శలు కేవలం మోదీ వ్యక్తిగత లోపాలను మాత్రమే కాదు, భారతీయ రాజకీయాల్లో ఇమేజ్ మేనేజ్‌మెంట్ యొక్క లోతును చూపిస్తాయి. ఒక నాయకుడు తన చర్యలు, మాటలు ఏకత్వం కలిగి ఉండాలి. ప్రజలు సాదా జీవితం గడపాలని చెప్పేవారు తమ జీవితంలో కూడా అంతే అనుసరించాలి. లేకపోతే అది కేవలం రాజకీయ నాటకం అవుతుంది.

మోదీ పాలనలో అభివృద్ధి, నిర్ణయాలు ఉన్నాయి. కానీ వ్యక్తిగత స్థాయిలో హైపోక్రసీ ఆరోపణలు బలంగా ఉన్నాయి. ప్రజలు నాయకులను నమ్మాలంటే మాటలు అలాగే వారి చర్యల మధ్య అంతరం తగ్గాలి. ఇండియా యొక్క భవిష్యత్ కోసం ఈ అంతరాలను అధిగమించడం అవసరం. నాయకులు ప్రజలకు ఉదాహరణగా ఉండాలి. స్వదేశీని ప్రోత్సహించేవారు తమ రోజువారీ జీవితంలో కూడా దానిని అనుసరించాలి. లేకపోతే ప్రజలలో నమ్మకం కోల్పోతారు.

ఈ అంతరాలు రాజకీయాల్లో మాత్రమే కాకుండా సమాజంలో కూడా ప్రతిబింబిస్తాయి. ప్రజలు తమ నాయకులను ప్రశ్నించాలి. వారి మాటలనూ, చర్యలనూ పరిశీలించాలి. నిజమైన నాయకత్వం ఇమేజ్‌లో కాదు, చర్యలలో ఉంటుంది. మోదీ విషయంలో ఈ విమర్శలు ఒక హెచ్చరికగా చూడాలి. భారతదేశం లాంటి పెద్ద దేశానికి నాయకుల మాటల్లో, చేతల్లో నీతి,నిజాయితీ, సత్యం, స్థిరత్వం, ఏకత్వం కలిగి ఉండాలి. అప్పుడే ప్రజలు "విశ్వ గురువు" గా గౌరవిస్తారు.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

# జీవ వైవిధ్య పరిరక్షణతోనే ఆయురారోగ్యాలు



పరిశోధకుల అంచనా ప్రకారం దాదాపు 87 లక్షల భూచర జీవజాతులు, 22 లక్షల జలచర జీవజాతులు ఉన్నాయి. జీవ వైవిధ్యం అనగా భూమిపై కనిపించే వృక్ష జాతులు, జంతు జాతులు, సుక్ష్మ జీవులు, అడవులు, ఎడారులు, వ్యవసాయ క్షేత్రాలు జల వనరుల జనాభా, వాటి మధ్య వైవిధ్యాలు, వాటి సంఖ్యలో సమతుల్యత మాత్రమే కాకుండా జన్యు పరమైన అంశాలు అని కూడా అర్థం చేసుకోవాలి. జీవ వైవిధ్యం లోపిస్తే మానవాళితో పాటు సకల జీవుల మనుగడ ప్రశ్నార్థకం అవుతూ, కరోనా లాంటి విపత్తులు లోకాన్ని కమ్ముతాయి. ప్రపంచంలోనే 3 బిలియన్ల ప్రజలకు జంతు ప్రొటీన్లను అందించే చేపల నుంచి 80 శాతం ప్రజలు ఆహారం కోసం వృక్ష జాతుల మీదనే ఆధారపడి ఉన్నారు. దాదాపు 80 శాతం గ్రామీణ ప్రజలు సాంప్రదాయ ఔషధాల కోసం వృక్షాల మీదనే ఆధారపడి ఉన్నారు.

**అంతర్జాతీయ జీవ వైవిధ్య దినం:**

జీవ వైవిధ్యం దెబ్బతిన్నపుడు జీవజాతుల సాధారణ ఆరోగ్యం ప్రభావితం అవుతుంది. జీవ వైవిధ్యానికి విఘాతం ఏర్పడింది కాబట్టే కరోనా వైరస్ విజృంభించా ప్రపంచ మానవాళి ఆరోగ్యాలను హరించడం, ప్రాణాలు తీయడం నిస్సహాయంగా చూసాం. జీవ వైవిధ్యం విచ్ఛిన్నం అయినపుడు జంతువుల నుంచి మానవాళికి సంక్రమించే వ్యాధులు పెరుగుతాయి. నేడు ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి పేరుతో మానవుడు చేస్తున్న పర్యావరణ విధ్వంసం నేరుగా జీవ వైవిధ్యంపై ప్రతికూల ప్రభావాలను చూపుతున్నది. పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ ఎదడాన్ని సుస్థిరాభివృద్ధి అంటూ పిలుస్తున్నాం. మానవ శరీరంలో కూడా ఏదైనా అవయవంలో అపరిమితంగా కణజాలం పెరిగితే క్యాన్సర్ అంటూ ఏజుస్తున్నాం. అలాగే భూతలం లేదా జల వనరుల్లో జీవ జాతుల సంఖ్య సమతుల్యతను అధిగమించి అపరిమితంగా పెరిగినా లేదా తగ్గినా అది ప్రమాదకరంగా మారుతూ జీవవైవిధ్య వినాశనంగా పేర్కొంటున్నాం. నేటి ఆధునిక యుగంలో జీవ వైవిధ్య పరిరక్షణ ప్రాధాన్యాన్ని ప్రజలకు అవగాహన పరచడానికి, జీవ వైవిధ్య విఘాతాలను కట్టడి చేయడానికి ప్రతి ఏట 22 మే రోజున "అంతర్జాతీయ జీవ వైవిధ్య దినం" లేదా "ఇంటర్నేషనల్ డే ఆఫ్ బయోడైవర్సిటీ"ని పాటించడం 1992 నుంచి ప్రారంభమైంది.

**2026 అంతర్జాతీయ జీవైవిధ్య దినం ఇతివృత్తం:**

అంతర్జాత జీవ వైవిధ్య దినం 2026 ఇతివృత్తంగా "ప్రపంచ సానుకూల ప్రభావం కోసం స్థానికంగా వ్యవహరించడం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. అడవులను నరికిన కారణంగా అటవీ జంతువులైన కోతులు, పులులు, ఏనుగులు, ఎలుగుబంట్లు లాంటివని జనావాసాల్లోకి చేరి ప్రాణాలు తీయడం లేదా పౌర సమాజ సాధారణ జీవనానికి విఘాతం కలిగించడం చూస్తున్నాం. అడవులను నరికి పోడు భూములుగా సాగుబడి కొనసాగిస్తున్నాం. వన్య ప్రాణులను చంపి అక్రమ వ్యాపారం చేస్తున్నాం. కొన్ని జీవులు అంతరించే అంచుకు చేరడం రానున్న ప్రమాద సూచిక అని మరిచి పోతున్నాం. జీవవైవిధ్య పరిరక్షణ లేదా జీవ వైవిధ్య లోటును బరితో చేయడానికి వెంటనే మనం నడుం బిగించాలి. నేటి నిర్లక్ష్యం రేపటి తరం మనుగడకు శాపంగా మారుతుందని మరిచి పోవద్దు. మనిషి ప్రకృతితో మమేకం అవుతూ, దాని సహజత్వాన్ని కాపాడుతూ జీవనయానం కొనసాగించాలి. ప్రకృతికి విరుద్ధంగా వెళితే మన బొంద మనమే తవ్వుకున్నట్లు లేదా మనం కూర్చున్నా ప్రకృతి అనబడే కొమ్మను మనే నరుక్కున్నట్లు. అతి వేగంగా అభివృద్ధి పథంలో పయనిస్తున్న నరుడు, పర్యావరణ సమతుల్యతను కాపాడాల్సిందే. దురాశ, అజ్ఞాన తెరలు కమ్మినపుడు జీవ వైవిధ్య సమతుల్యత దెబ్బతిని సకల జీవుల సాధారణ జీవనంపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలుసుకొని, జీవ వైవిధ్యానికి విఘాతం కలిగించే అభివృద్ధి వద్దంటూ, సుస్థిరాభివృద్ధి దిశగా అడుగులు పడాలి, రేపటి తరం భూతల స్వర్గంలో సుఖ సంతోషాలతో జీవనయానం కొనసాగించాలి.



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494



# జాతీయం- అంతర్జాతీయం





## ట్రంప్ డిమాండ్‌ను తిరస్కరించిన ఇరాన్ సుప్రీం నాయకుడు

**యురేనియం దేశం దాటి వెళ్లకూడదని ఆదేశాలు**

**వుదయం డెస్క్, మే 21:**, దేశం వద్ద ఉన్న ఆయుధాల తయారీకి అత్యంత సమీప స్థాయి యురేనియంను విదేశాలకు పంపబోమని స్పష్టం చేస్తూ ఇరాన్ సుప్రీం నాయకుడు మొజ్తబా ఖమేనీ ఒక ఆదేశాన్ని జారీ చేశారు. శాంతి చర్చల సందర్భంగా అమెరికా చేసిన కీలక డిమాండ్లలో ఒకదానికి ఆయన ఈ రకంగా స్పందించారు.ఇరాన్ సెమీ అధికారిక ఫార్స్ న్యూస్ ఏజెన్సీ ప్రకారం, 400 కిలోగ్రాముల అత్యంత సుసంపన్నం చేసిన యురేనియంను అప్పగించాలని, కార్యకలాపాలను ఒకే అణు కేంద్రానికి పరిమితం చేయాలని, యుద్ధ సంబంధిత నష్టానికి వాషింగ్టన్ పరిహారం చెల్లించదని అంగీకరించాలని అమెరికా తెహ్రాన్‌ను డిమాండ్ చేసింది.ఈ డిమాండ్లకు ప్రతిస్పందనగా, ఇరాన్ వర్గాలు రాయిటర్స్‌తో మాట్లాడుతూ, సుసంపన్నమైన యురేనియం నిల్వలు దేశం విడిచి వెళ్లకూడదనేది సుప్రీం నాయకుడి ఆదేశం, అధికార యంత్రాంగంలో ఏకాభిప్రాయం అని తెలిపాయి.ఏప్రిల్‌లో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, తెహ్రాన్ తన వద్ద ఉన్న సుసంపన్న యురేనియం నిల్వలను అప్పగించడానికి అంగీకరించిందని, ఇరు పక్షాలు శాంతి ఒప్పందానికి దగ్గరగా ఉన్నాయని తెలిపారు.రాయిటర్స్ కథనం ప్రకారం, అణ్వాయుధ తయారీకి అవసరమైన, ఇరాన్ వద్ద ఉన్న అత్యంత సుసంపన్నమైన యురేనియం నిల్వలను అక్కడి నుండి తరలిస్తామని, అలాగే ఏ శాంతి ఒప్పందంలోనైనా దీనిపై ఒక నిబంధన తప్పనిసరిగా ఉండాలని ట్రంప్ ఇజ్రాయెల్‌కు హామీ ఇచ్చారని ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు.ఇటీవల, ఇరాన్ నుండి సుసంపన్నమైన యురేనియంను తొలగించే వరకు యుద్ధం ముగిసినట్లుగా తాను భావించబోనని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు అన్నారు.అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య యుద్ధాన్ని నిలిపివేసిన బలహీనమైన కాల్పుల విరమణ ఒప్పందం నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. ఫిబ్రవరి 28న జరిగిన తొలి దాడుల తర్వాత, అమెరికా సైనిక స్థావరాలు ఉన్న గల్ఫ్ దేశాలపై ఇరాన్ కాల్పులు జరుపుతుండగా, లెబనాన్‌లో ఇజ్రాయెల్, ఇరాన్ మద్దతు ఉన్న హిజ్బుల్లా మధ్య పోరాటం చెలరేగింది. ఇదిలా ఉండగా, వైమానిక దాడులను పునఃప్రారంభించే ముందు భద్రతా భావాన్ని కల్పించడానికి వాషింగ్టన్ పన్నిన వ్యూహాత్మక మోసమే ఈ కాల్పుల విరమణ అని ఇరాన్‌లో ప్రగాఢమైన అనుమానం ఉందని ఇద్దరు సీనియర్ ఇరాన్ వర్గాలు చెప్పినట్లు రాయిటర్స్ పేర్కొంది.

బుధవారం నాడు, ఇరాన్ అగ్రశ్రేణి శాంతి సంధానకర్త మహమ్మద్ బాకర్ ఖాలిబాఫ్ మాట్లాడుతూ, శత్రువు బహిరంగ, రహస్య చర్యలు అమెరికన్లు కొత్త దాడులకు సన్నద్ధమవుతున్నారని సూచిస్తున్నాయని పేర్కొన్నారు.

## తమిళనాడు మంత్రివర్గ విస్తరణ కార్యక్రమంలో రాష్ట్ర గీతంపై తమిళనాడులో వివాదం



**చెన్నై, మే 21 (వుదయం):** తమిళనాడులో ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ నేతృత్వంలో తమిళగ వెట్రి కజగంస (టివికె) ప్రభుత్వం కొలువుదీరిన కొద్ది రోజులకే, రాష్ట్రంలో ఒక కొత్త వివాదం చెలరేగింది. లోక్ భవన్‌లో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో, తమిళ ప్రార్థనా గీతమైన తమిళ తాయ్ వాళ్తును పాటల వరుసలో చివరగా ఆలపించడం పట్ల వివాదం నెలకొంది.ఈ వివాదం ఏమిటి?

ప్రమాణ స్వీకార కార్యక్రమంలో జాతీయ గీతం, జాతీయ గానం తర్వాత తమిళ గీతాన్ని ఆలపించడంపై కొన్ని పక్షాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. విజయ్ ప్రభుత్వం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత జరిగిన మొట్టమొదటి మంత్రివర్గ విస్తరణ ఇదే. గురువారం నాడు, మొత్తం 21 మంది టివికె ఎమ్మెల్యేలు, ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మంత్రివర్గంలోకి చేరారు.కొత్తగా బాధ్యతలు స్వీకరించిన మంత్రులతో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ ప్రమాణ స్వీకారం చేయించారు.


ఇటీవల, మే 10న విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన సమయంలో కూడా, వందేమాతరం, జన గణ మన గీతాల అనంతరం తమిళ గీతం ఆలపించారు. ఈ రాష్ట్రంలో, ప్రభుత్వ కార్యక్రమాల ప్రారంభంలో తమిళ గీతాన్ని ఆలపించడం ఆనవాయితీ.ప్రతిపక్ష నాయకులు ఏమంటున్నారు?రాష్ట్ర గవర్నర్ 'తమిళ తాయ్ వాళ్తు'కు (తమిళ గీతానికి) ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకోవాలని సిపిఐ నాయకుడు పిటిఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ పేర్కొన్నారు. తమిళ గీతానికి ప్రాధాన్యత ఇవ్వడంపై గవర్నర్ మరింత శ్రద్ధ వహించాలని మేం పునరుద్ఘాటిస్తున్నాం. భారతదేశ జాతీయ గీతాన్ని, జాతీయ గేయాన్ని మేం గౌరవిస్తాం. అయితే, తమిళ గీతానికే గవర్నర్ ప్రాధాన్యత ఇవ్వాలని మేం మరోసారి స్పష్టం చేస్తున్నాం అన్నారు.తన పార్టీ జాతీయ గీతానికి గానీ, జాతీయ గేయానికి గానీ వ్యతిరేకం కాదని, అయితే ప్రభుత్వ కార్యక్రమాలలో తమిళ తాయ్ వాళ్తుకు కూడా ప్రాధాన్యత కల్పించాలని కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి విజయ్ ప్రమాణ స్వీకారం జరిగిన తర్వాతే ఈ అంశం తెరపైకి వచ్చిందని సిపిఎం నాయకుడు పి. షణ్ముగం తెలిపారు. గవర్నర్ పాల్గొనే అన్ని కార్యక్రమాలలోనూ ముందుగా వందేమాతరం ఆలపిస్తారని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## యూఎస్‌లో టెక్ దిగ్గజం సోమసేగర్ కన్నుమూత



భారత సంతతి కి చెందిన సీనియర్ టెకీ అమెరికా లో కన్నుమూశారు. సియోటెల్‌కు చెందిన వెంచర్ క్యాపిటల్ సంస్థ మద్రోనా వెంచర్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్. సోమసేగర్ (59) ఆకస్మికంగా మరణించారు. దాన్ని ధ్రువీకరించిన మద్రోనా వెంచర్ సంస్థ.. ఆయనకు నివాళులర్పించింది. అయితే, ఆయన మరణానికి గల కారణాలు తెలియరాలేదు.పుదుచ్చేరీలో జన్మించిన సోమసేగర్ మైక్రోసాఫ్ట్‌లో దాదాపు మూడు దశాబ్దాల పాటు ఎగ్జిక్యూటివ్‌గా పని చేశారు. 2015లో మైక్రోసాఫ్ట్ నుంచి వైదొలిగిన ఆయన.. మద్రోనా వెంచర్ గ్రూప్‌లో ఎండీగా చేరారు. అమెరికా సహా ప్రపంచవ్యాప్తంగా పలు స్టార్టప్ కంపెనీల్లో ఈయనకు పెట్టుబడులున్నాయి. కాగా.. ఆయన మరణవార్తకు కొన్ని గంటల ముందే.. 2026 సంవత్సరానికి గాను ఎర్లీ స్టేజ్ ఇన్వెస్టర్లను గుర్తించే SEED 100 జాబితాలో చోటు దక్కింది.ప్రముఖుల దిగ్భ్రాంతి సోమసేగర్ ఆకస్మిక మరణంపై టెక్ పరిశ్రమలోని ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. దాన్ని ధ్రువీకరించిన మద్రోనా వెంచర్ సంస్థ.. ఆయనకు నివాళులర్పించింది. అయితే, ఆయన మరణానికి గల కారణాలు తెలియరాలేదు.పుదుచ్చేరీలో జన్మించిన సోమసేగర్ మైక్రోసాఫ్ట్‌లో దాదాపు మూడు దశాబ్దాల పాటు ఎగ్జిక్యూటివ్‌గా పని చేశారు. 2015లో మైక్రోసాఫ్ట్ నుంచి వైదొలిగిన ఆయన.. మద్రోనా వెంచర్ గ్రూప్‌లో ఎండీగా చేరారు. ఆయనకు నివాళులర్పిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వద్ద ఏఐ సలహాదారుగా ఉన్న భారత సంతతికి చెందిన శ్రీరామ్‌కృష్ణన్ సోమసేగర్‌కు నివాళులర్పించారు. తన కెరీర్‌లో సోమసేగర్ పాత్ర కీలకమంటూ ఎక్స్‌లో భావోద్వేగమైన పోస్టు పెట్టారు. ఇక, మైక్రోసాఫ్ట్‌లోని పలువురు మాజీ సహ ఉద్యోగులు కూడా సంతాపం తెలిపారు.

## త్వరలో భారత్‌కు అమెరికా బృందం రాక- పీయూష్ గోయల్



**వుదయం డెస్క్, మే 21:** ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఎ)పై చర్చల నిమిత్తం వచ్చే నెలలో ఒక అమెరికా బృందం భారతదేశాన్ని సందర్శించే అవకాశం ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ గురువారం తెలిపారు.తాత్కాలిక ఒప్పందానికి సంబంధించిన వివరాలను ఖరారు చేయడానికి, అలాగే విస్తృత బిటిఎ పరిధిలోని చర్చలను ముందుకు తీసుకెళ్లడానికి భారత బృందం ఏప్రిల్‌లో వాషింగ్టన్‌ను సందర్శించి, అక్కడి అమెరికా ప్రతినిధులతో ప్రత్యక్ష సమావేశాలు జరిపిన నేపథ్యంలో గోయల్ ఈ వ్యాఖ్యలు చేశారు.

అమెరికా ప్రధాన సంధానకర్త, బిటిఎ (ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం) కోసం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో కలిసి వస్తారా అని అడిగినప్పుడు, ఆయన రూబియోతో కలిసి రావడం లేదు, కానీ వచ్చే నెలలో వారు వచ్చేందుకు ఒక ప్రణాళిక ఉందని గోయల్ తెలిపారు.వాణిజ్యం, రక్షణ, ఇంధన రంగాలలో సహకారాన్ని మరింత పెంపొందించే ఉద్దేశంతో, రూబియో మే 23 నుండి నాలుగు రోజుల పాటు భారతదేశంలో పర్యటించనున్నారు. భారతదేశంలో ఆయన పర్యటించడం ఇదే మొదటిసారి.

తాత్కాలిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన ఒక ముసాయిదాను ఖరారు చేస్తూ, భారతదేశం, అమెరికా ఫిబ్రవరి 7న ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి.అయితే, భాగస్వామ్య దేశాలతో వాణిజ్య ఒప్పందాలను చర్చించడానికి ట్రంప్ ప్రభుత్వానికి ప్రధాన సాధనంగా పనిచేసిన పరస్పర సుంకాలన్నింటినీ అమెరికా సుప్రీం కోర్టు ఒక తీర్పు ద్వారా రద్దు చేసింది.

దాని తర్వాత, ఈ ఏడాది ఫిబ్రవరి 24 నుండి 150 రోజుల పాటు, వాణిజ్య చట్టంలోని సెక్షన్ 122 కింద అన్ని దిగుమతులపై అమెరికా 10 శాతం అదనపు సుంకాలను విధించింది. అంతేకాకుండా, అధిక ఉత్పత్తి సామర్థ్యాలు, కార్మిక ప్రమాణాలకు సంబంధించి, ఆ చట్టంలోని సెక్షన్ 301 కింద కీలక ఎగుమతిదారులపై రెండు విచారణలను కూడా అది ప్రారంభించింది.సెక్షన్ 122 ప్రకారం, గరిష్టంగా 150 రోజుల పాటు 15 శాతం వరకు సుంకాలను విధించవచ్చు. అయితే, సెక్షన్ 301 కింద, వాణిజ్య భాగస్వాములు అనుసరిస్తున్న చర్యలు అమెరికా ప్రయోజనాలకు హాని కలిగిస్తున్నాయని విచారణల ద్వారా నిర్ధారణ అయితే, అమెరికా విధించే సుంకాలపై ఎటువంటి గరిష్ట పరిమితి ఉండదు.భారతదేశం రెండు దర్యాప్తులకు తన ప్రతిస్పందనను సమర్పించింది. ఇరు పక్షాల మధ్య సంప్రదింపులు జరుగుతున్నాయి.కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, గురువారం నాడు న్యూఢిల్లీలోని ది ఒబెరాయ్ హోటల్‌లో స్థితిస్థాపక సరఫరా గొలుసు దిశగా అనే ఇతివృత్తంతో జరిగిన ఆమ్‌కామ్ వార్షిక నాయకత్వ సదస్సులో ప్రసంగించారు. ప్రపంచానికి భారతదేశం ఒక ఇష్టమైన పెట్టుబడి గమ్యస్థానంగా ఉండటంతో, అనేక పెద్ద అమెరికన్ కంపెనీలు భారతదేశంలో పెట్టుబడులను ప్రకటించాయని ఒక కార్యక్రమంలో గోయల్ మాట్లాడుతూ అన్నారు.గత ఆరు నెలల్లో, అమెరికన్ పరిశ్రమ నుండి మనం చూసిన వివిధ నిబద్ధతలను నేను తిరిగి చూస్తే, ఆ సంఖ్య బహుశా 60 బిలియన్ డాలర్లకు పైగా ఉంటుంది. అమెజాన్ డేటా సెంటర్ నిబద్ధతను, గూగుల్ డేటా సెంటర్ నిబద్ధతలను చూడండి. కాబట్టి నా అంతరాత్మ చెబుతున్నదేమిటంటే, అమెరికా, భారతదేశం నిజంగా సహజ భాగస్వాములుగా కలిసి పనిచేస్తున్నాయి. మేము ఒకరికొకరం పూరకంగా ఉన్నాం అని ఆయన అన్నారు.సాంకేతికత, ఆవిష్కరణలు, అత్యంత కచ్చితమైన రక్షణ, డిజిటల్ డేటా సెంటర్లు, క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు, వైద్య పరికరాలు వంటి రంగాలలో భారతదేశం అమెరికాతో సన్నిహితంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

140 కోట్ల మంది ఆకాంక్షలు గల భారతీయులు, పెరుగుతున్న మధ్యతరగతి, పెరుగుతున్న ఆదాయాలు, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ వంటి వాటి డిమాండ్ల సమీకరణ పరంగా అమెరికా ఆవిష్కరణలకు మనం విస్తృత స్థాయిలో మద్దతు ఇవ్వగలం అని ఆయన అన్నారు.అమెరికా, భారతదేశం కలిసి పనిచేసి, మరింత విశ్వసనీయమైన, పటిష్టమైన సరఫరా గొలుసులను సృష్టించుకోవడానికి ప్రస్తుత పరిస్థితి ఒక చక్కటి అవకాశం అని మంత్రి అన్నారు. పరీక్షా సౌకర్యాల గురించి మాట్లాడుతూ, అత్యుత్తమ పరికరాలతో ఆధునిక సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి పరిశ్రమకు మద్దతు ఇచ్చేందుకు బీఐఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్), ఎగుమతి తనిఖీ ఏజెన్సీ, జాతీయ పరీక్షా ఏజెన్సీ సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఎంఎస్‌ఎంఈలను ప్రోత్సహించే మార్గాల గురించి మాట్లాడుతూ, సరుకులకు ఆమోదం లభించిన ఏడు రోజుల్లోగా ఈ యూనిట్లకు చెల్లింపులు చేయడాన్ని భారతదేశంలోని అమెరికా సంస్థలు పరిగణించాలని మంత్రి సూచించారు. దీనివల్ల ఎంఎస్‌ఎంఈలకు నగదు ప్రవాహం వేగవంతమవుతుంది.దీనివల్ల, ఒక ఎంఎస్‌ఎంఈ తన వ్యాపారంపై దృష్టి పెట్టగలదు. ముందుగా చెల్లించినందుకు అతను బహుశా మీకు రాయితీ ఇస్తాడు. (ప్రస్తుతం), మీరు తీసుకుంటున్న వడ్డీ రేటుకు రెట్టింపు వడ్డీకి అతను అప్పు తీసుకుంటున్నాడు. కాబట్టి ఈ రాయితీ వాస్తవానికి మీ ఉత్పత్తిని మరింత పోటీతత్వంగా మారుస్తుంది అని గోయల్ అన్నారు.

## జార్ఖండ్‌లో ఆయుధాలతో సహా 27మంది మావోల లొంగుబాటు

**రాంచి, మే 21 (వుదయం):** గురువారం నాడు రాంచీలో జార్ఖండ్ డీజీపీ తదాషా మిశ్రా సమక్షంలో, ఏకంగా 27 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయి ఆయుధాలు అప్పగించారని అధికారులు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ 27 మంది మావోయిస్టులలో 25 మంది, కేంద్ర కమిటీ సభ్యులైన మిసిర్ బేస్రా, అసిమ్ మండల్ నేతృత్వంలోని బృందాలకు చెందిన అగ్రశ్రేణి కమాండర్లు, 'స్ట్రైక్ స్క్వాడ్' సభ్యులు. లొంగిపోయిన ఈ కేడర్‌లో ఆరుగురు ఉపజోనల్ కమిటీ సభ్యులు, ఆరుగురు ఏరియా కమిటీ సభ్యులు, 13 మంది స్క్వాడ్ సభ్యులు ఉన్నారు. వీరందరూ కోల్హాన్ మరియు సరండా ప్రాంతాలలోని మారుమూల అటవీ, కొండ ప్రాంతాలలో చురుకుగా కార్యకలాపాలు సాగించేవారు.అంతేకాకుండా, గుమ్లా జిల్లాలో జెజెఎంపీ సంస్థలో క్రియాశీలకంగా ఉన్న మరో ఇద్దరు మావోయిస్టులు కూడా తమ ఆయుధాలను అప్పగించారు. లొంగిపోయిన మావోయిస్టులలో ఎనిమిది మంది తలలపై మొత్తం రూ. 33 లక్షల రివార్డు ఉంది. వీరి అందరిపైనా వివిధ జిల్లాల్లో పలు తీవ్రమైన నేర కేసులు నమోదై ఉన్నాయి. పోలీసు అధికారుల ప్రకారం, ఈ భారీ ఎత్తున జరిగిన లొంగుబాటు రాష్ట్రంలో నక్సల్ కార్యకలాపాలు బలహీనపడుతున్నాయనడానికి సంకేతం. నిరంతర నక్సల్ వ్యతిరేక ఆపరేషన్లు, కఠినమైన చట్టపరమైన చర్యల ఒత్తిడితో పాటు; సిపిఐ (మావోయిస్టు) సంస్థలోపల నెలకొన్న దోపిడీ, బెదిరింపుల కారణంగా మావోయిస్టులు ప్రస్తుతం తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని పోలీసులు తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వ పునరావాస విధానం కింద తగిన ప్రయోజనాలు కల్పించి, వారు తిరిగి సమాజ ప్రధాన స్రవంతిలో కలిసేందుకు వీలు కల్పిస్తామని పోలీసులు పేర్కొన్నారు. ఈ రోజు ఒక చారిత్రక దినం. ఎందుకంటే, భారీ సంఖ్యలో మావోయిస్టులు ఈ రోజు లొంగిపోయారు. ఈ రాష్ట్ర నక్సల్ సమస్య చరిత్రలో ఇది ఒక కీలక మలుపు కానుంది. దీని తర్వాత నక్సల్ సమస్య గతి మారి, త్వరలోనే పూర్తిగా అంతమవుతుందని మేము ఆశిస్తున్నాం, అని పశ్చిమ సింగ్‌భమ్ ఎస్పీ అమిత్ రేణు అన్నారు. కూంబింగ్ ఆపరేషన్లు ఇంకా కొనసాగుతున్నాయని, అతి త్వరలోనే ఈ ప్రాంతం మావోయిస్టుల బారి నుండి విముక్తమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



పశ్చిమ సింగ్‌భమ్‌లోని సరండా, కోల్హాన్ అడవుల్లో ఇంకా ఎంతమంది మావోయిస్టులు మిగిలి ఉన్నారని ప్రశ్నించినప్పుడు, నేను చెప్పగలిగేది ఒక్కటే, సరండాలో ఇప్పుడు చాలా తక్కువ సంఖ్యలో మావోయిస్టులు మిగిలి ఉన్నారు. మేం ఈ విషయంపై పని చేస్తున్నాం. మాకు నిరంతరం సమాచారం అందుతోంది, దాని ఆధారంగానే మేం కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నాం. ఈ సమస్య చాలా త్వరలోనే పరిష్కారమవుతుందని మేం ఎంతో ఆశాభావంతో ఉన్నామని ఎస్పీ వివరించారు.జార్ఖండ్ వ్యాప్తంగా కొనసాగుతున్న ఆపరేషన్ల ఫలితంగా, ఈ ఏడాది ఇప్పటివరకు మొత్తం 44 మంది మావోయిస్టులు అరెస్టు కాగా, 29 మంది లొంగిపోయారు, 22 మంది మావోయిస్టులు పోలీసుల ఎదురుకాల్పుల్లో మరణించారు.

## మరో 20 ఏళ్లపాటు బీజేపీ భారత్‌లో ఆధిపత్య రాజకీయ శక్తి



**యాక్సిస్ మై ఇండియా చైర్మన్ అంచనా**

**వుదయం డెస్క్, మే 21:** బీజేపీ ప్రస్తుత రాజకీయ ఆధిపత్య దశ కనీసం రెండు దశాబ్దాల పాటు కొనసాగవచ్చని యాక్సిస్ మై ఇండియా ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ప్రదీప్ గుప్తా పీటీఐ వార్తా సంస్థకి తెలిపారు. పార్టీ పాలనా పనితీరు గణనీయంగా బలహీనపడనంత కాలం, దాని ఎన్నికల బలం చెక్కుచెదరకుండా ఉండే అవకాశం ఉందని ఆయన అన్నారు. స్వాతంత్రం తర్వాత దశాబ్దాల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో పోలుస్తూ, బీజేపీ నేతృత్వంలోని భారత రాజకీయాలు మరో ఏకపార్టీ ఆధిపత్య దశలోకి ప్రవేశిస్తున్నట్లు కనిపిస్తోందని గుప్తా అన్నారు. అయితే, పెరుగుతున్న ప్రజల అంచనాలు చివరికి అధికార పార్టీకి సవాలుగా మారవచ్చని కూడా ఆయన హెచ్చరించారు.

**20 ఏళ్ల రాజకీయ చక్రం**

భారత రాజకీయాలు చారిత్రకంగా ఆధిపత్యానికి సంబంధించిన సుదీర్ఘ చక్రాలలో పయనిస్తుంటాయని ప్రదీప్ గుప్తా పేర్కొన్నారు. 1977 వరకు కొనసాగిన కాంగ్రెస్ శకాన్ని ఆయన ఇందుకు ఉదాహరణగా చూపారు. గుప్తా అభిప్రాయం ప్రకారం, జాతీయ రాజకీయాల కేంద్ర బిందువుగా బీజేపీ నిలుస్తున్న ప్రస్తుత తరుణంలో, గతపు నమూనానే మరొకటి ఇప్పుడు ఆవిష్కృతమవుతుండవచ్చు.రాజకీయాల్లో ఒక పరిమితి అంటూ ఉంటుంది, అని పేర్కొంటూ, భారతదేశంలో రాజకీయ తరాలు సాధారణంగా సుమారు 20 ఏళ్ల పాటు కొనసాగుతాయని వాదించారు.

2014లో నరేంద్ర మోడీ అధికారంలోకి రావడంతో ప్రారంభమైన బీజేపీ ఆధిపత్యం, ఆ పార్టీ గట్టి పాలనా ప్రమాణాలను కొనసాగిస్తే, మరో దశాబ్దం లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు కొనసాగే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.వరుస ఎన్నికల విజయాలు, ఓటర్ల నుంచి భారీ మెజారిటీలు సాధించడంతో ఇప్పుడు బీజేపీ, ఎన్డీఏలపై అంచనాలు గణనీయంగా పెరిగాయని గుప్తా తెలిపారు.

**కాంగ్రెస్ పునరుద్ధరణకు దీర్ఘకాలం పట్టవచ్చు**

గత పాలన వైఫల్యాలపై ఉన్న అభిప్రాయాలకు సంబంధించిన వారసత్వ సమస్యలతో కాంగ్రెస్ ఇంకా పోరాడుతూనే ఉందని యాక్సిస్ మై ఇండియాకు చెందిన గుప్తా పీటీఐకి తెలిపారు. ఆయన ప్రకారం, జాతీయ స్థాయిలో తమ ఉనికిని పునర్నిర్మించుకోవడానికి పదేపదే ప్రయత్నాలు చేసినప్పటికీ, ఇది పార్టీ రాజకీయ పునరుద్ధరణను నెమ్మదింపజేసింది.2029 సార్వత్రిక. ఆయన ప్రకారం, జాతీయ స్థాయిలో తమ ఉనికిని పునర్నిర్మించుకోవడానికి పదేపదే ప్రయత్నాలు చేసినప్పటికీ, ఇది పార్టీ రాజకీయ పునరుద్ధరణను నెమ్మదింపజేసింది.2029 సార్వత్రిక ఎన్నికలను ప్రస్తావిస్తూ, అప్పటికి కాంగ్రెస్ కేంద్రంలో అధికారానికి దూరమై దాదాపు 15 ఏళ్లు గడిచి ఉంటాయని గుప్తా పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా విస్తృత ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొందడానికి ఆ ప్రతిపక్ష పార్టీకి కనీసం మరో ఐదేళ్ల సమయం పట్టవచ్చని ఆయన అంచనా వేశారు. అదే సమయంలో, సుదీర్ఘ రాజకీయ ఆధిపత్యం దానికదే కొన్ని ఒత్తిళ్లను సృష్టిస్తుందని గుప్తా పేర్కొన్నారు. 2029 సార్వత్రిక. ఆయన ప్రకారం, జాతీయ స్థాయిలో తమ ఉనికిని పునర్నిర్మించుకోవడానికి పదేపదే ప్రయత్నాలు చేసినప్పటికీ, ఇది పార్టీ రాజకీయ పునరుద్ధరణను నెమ్మదింపజేసింది.

2029 సార్వత్రిక ఎన్నికలను ప్రస్తావిస్తూ, ఎన్నికలను ప్రస్తావిస్తూ, అప్పటికి కాంగ్రెస్ కేంద్రంలో అధికారానికి దూరమై దాదాపు 15 ఏళ్లు గడిచి ఉంటాయని గుప్తా పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా విస్తృత ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొందడానికి ఆ ప్రతిపక్ష పార్టీకి కనీసం మరో ఐదేళ్ల సమయం పట్టవచ్చని ఆయన అంచనా వేశారు. అదే సమయంలో, సుదీర్ఘ రాజకీయ ఆధిపత్యం దానికదే కొన్ని ఒత్తిళ్లను సృష్టిస్తుందని గుప్తా పేర్కొన్నారు. ఒక పార్టీ ఉన్నత శిఖరాలను చేరుకున్న తర్వాత, ప్రజల అంచనాలు సహజంగానే పెరుగుతాయని, తద్వారా దాని పనితీరు, వాగ్దానాల నెరవేర్పుపై నిశిత పరిశీలన అధికమవుతుందని ఆయన అన్నారు. యాక్సిస్ మై ఇండియా ప్రకారం, ఓటర్ల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ఆ అంచనాలను అందుకోగలదా లేదా అనే దానిపైనే బీజేపీ భవిష్యత్ ఎన్నికల విజయం అంతిమంగా ఆధారపడి ఉంటుంది.

## ఎబోలా కారణంగా వాయిదాపడిన భారత్- ఆఫ్రికన్ యూనియన్ శిఖరాగ్ర సమావేశం




వుదయం డెస్క్, మే 21: మే 28 నుండి 31, 2026 వరకు న్యూఢిల్లీలో జరగాల్సి ఉన్న నాలుగవ భారత్-ఆఫ్రికా ఫోరమ్ శిఖరాగ్ర సమావేశాన్ని వాయిదా వేయడానికి భారత్, ఆఫ్రికన్ యూనియన్ అంగీకరించాయి.ఆఫ్రికా ఖండంలో నెలకొంటున్న ప్రజారోగ్య పరిస్థితిని, అలాగే శిఖరాగ్ర సమావేశం, దానికి సంబంధించిన కార్యకలాపాల నిర్వహణను దృష్టిలో ఉంచుకుని, భారత ప్రభుత్వం, ఆఫ్రికన్ యూనియన్ అధ్యక్షులు,ఆఫ్రికన్ యూనియన్ కమిషన్ మధ్య జరిగిన వరుస సంప్రదింపుల అనంతరం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని వారు విడుదల చేసిన ప్రకటన పేర్కొంది.ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాలలో మారుతున్న ఆరోగ్య పరిస్థితిపై ఇరుపక్షాలు తమ అభిప్రాయాలను పంచుకున్నాయి. ఆఫ్రికా సిడిసి, సంబంధిత జాతీయ సంస్థలకు మద్దతు ఇవ్వడంతో సహా, ఖండవ్యాప్తంగా ప్రజారోగ్య సంసిద్ధత, ప్రతిస్పందన సామర్థ్యాలను బలోపేతం చేయడంలో నిరంతర సహకార ప్రాముఖ్యతను పునరుద్ఘాటించాయి, అని ఆ ప్రకటన తెలిపింది.ఆఫ్రికన్ నాయకులు, సంబంధిత వర్గాల పూర్తి భాగస్వామ్యం, ప్రమేయాన్ని నిర్ధారించడంలోని ప్రాముఖ్యతను గుర్తించి, అలాగే ఆ ఖండంలో నెలకొంటున్న ప్రజారోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, శిఖరాగ్ర సమావేశం, దానికి సంబంధించిన ఇతర కార్యక్రమాల నిర్వహణపై భారత ప్రభుత్వం, ఆఫ్రికన్ యూనియన్ అధ్యక్షులు, ఆఫ్రికన్ యూనియన్ కమిషన్ మధ్య సంప్రదింపులు జరిగాయి.ఈ సంప్రదింపుల అనంతరం, నాలుగవ భారతఆఫ్రికా ఫోరమ్ శిఖరాగ్ర సమావేశంను తర్వాతి తేదీలో నిర్వహించడం సముచితమని ఇరు పక్షాలు ఏకాభిప్రాయానికి వచ్చాయి, అని ఆ ప్రకటన పేర్కొంది.అయితే, ఈ శిఖరాగ్ర సమావేశానికి సంబంధించిన కొత్త తేదీని ఆ సంయుక్త పత్రికా ప్రకటన వెల్లడించలేదు. సమావేశానికి, దానికి అనుబంధంగా జరిగే ఇతర సమావేశాలకు సంబంధించిన కొత్త తేదీలను పరస్పర సంప్రదింపుల ద్వారా ఖరారు చేసి, తగిన సమయంలో తెలియజేస్తామని అది తెలిపింది.సంఘీభావం, పరస్పర గౌరవం, దక్షిణాది దేశాల మధ్య సహకారం, శాంతి, అభివృద్ధి, శ్రేయస్సు పట్ల ఉమ్మడి నిబద్ధత ఆధారంగా భారత దేశం, ఆఫ్రికా దేశాలు సుదీర్ఘకాల భాగస్వామ్యాన్ని పంచుకుంటున్నాయని ఇరుపక్షాలు పునరుద్ఘాటించాయి.

**ఎబోలా వ్యాప్తి**

డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండాలలో ఎబోలా వ్యాప్తిని అంతర్జాతీయ ఆందోళన కలిగించే ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన ఒక రోజు తర్వాత ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ వ్యాప్తి తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, ఆరోగ్య కార్యకర్తలు ప్రభావితమైన లక్షలాది మంది ప్రజలను చేరుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారని ఆ సంస్థ పేర్కొంది.ఈ వ్యాప్తితో 130కి పైగా మరణాలు, 500కి పైగా అనుమానిత కేసులు ముడిపడి ఉన్నాయని డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనోమ్ ఘెబ్రేయెసస్ చెప్పినట్లు సీఎన్ఎన్ నివేదించింది.

**ప్రభుత్వం, ఢిల్లీ విమానాశ్రయం సూచనలు జారీ**

ప్రస్తుత పరిస్థితి నేపథ్యంలో, ఎబోలా ప్రభావిత దేశాల నుండి వస్తున్న లేదా ఆ దేశాల గుండా ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఈ వ్యాధికి సంబంధించిన లక్షణాలు కనిపిస్తే, వారు వెంటనే విమానాశ్రయ ఆరోగ్య అధికారులకు తెలియజేయాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఒక సలహా జారీ చేసింది.ప్రభావిత దేశాల నుండి వస్తున్న లేదా ఆ దేశాల గుండా ప్రయాణిస్తున్న ప్రయాణికులా, ఎబోలా వైరస్ వ్యాధి నమోదైన దేశాలైన డీఆర్ కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ (అధిక ప్రమాదం ఉన్న దేశం) నుండి ప్రయాణించి, కింది లక్షణాలలో ఏవైనా కనబడుతున్న ప్రయాణికులు తక్షణ చర్యలు తీసుకోవాలి, అని డీజీహెచ్ఎస్ సలహాలో పేర్కొంది.ప్రభావిత దేశాల నుండి వస్తున్న లేదా ఆ దేశాల గుండా ప్రయాణిస్తున్న అనారోగ్య ప్రయాణికులు వెంటనే విమానాశ్రయ ఆరోగ్య అధికారికి తెలియజేయాలని కోరుతూ ఢిల్లీ విమానాశ్రయం కూడా గురువారం ఒక సలహా జారీ చేసింది.

**లక్షణాలు ఏమిటి?**

డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్‌లను ఎబోలా వైరస్ వ్యాధి (ఇవిడి)కి అధిక ప్రమాదం ఉన్న దేశాలుగా గుర్తిస్తూ, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈ సలహాను జారీ చేసింది.జ్వరం, నీరసం లేదా అలసట, తలనొప్పి, కండరాల నొప్పి, వాంతులు, విరేచనాలు, కారణం తెలియని రక్తస్రావం, గొంతు నొప్పి వంటి లక్షణాలను మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఎబోలా ఉన్నట్లు అనుమానించిన లేదా నిర్ధారించిన వ్యక్తి రక్తం లేదా శరీర ద్రవాలతో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉన్నట్లయితే, ఆ విషయాన్ని ప్రయాణికులు స్వయంగా తెలియజేయాలని కూడా ఆ సలహా కోరింది.ప్రయాణం ముగించుకుని వచ్చిన 21 రోజుల లోపు, పైన పేర్కొన్న లక్షణాలు ఏ ప్రయాణికుడిలోనైనా కనిపిస్తే, వారు వెంటనే వైద్య సహాయం పొందాలని, తమ ప్రయాణ వివరాలను ఆరోగ్య అధికారులకు తెలియజేయాలని ఆ ప్రకటన పేర్కొంది. ప్రయాణం ముగించుకుని వచ్చిన 21 రోజుల లోపు, పైన పేర్కొన్న లక్షణాలు ఏ ప్రయాణికుడిలోనైనా కనిపిస్తే, వారు వెంటనే వైద్య సహాయం పొందాలి. తమ ప్రయాణ వివరాలను ఆరోగ్య అధికారులకు తెలియజేయాలి. ప్రయాణికుల భద్రత, అంతర్జాతీయ ఆరోగ్య నిబంధనల (ఐహెచ్ ఆర్) హితం దృష్ట్యా, దయచేసి ఆరోగ్య పరీక్షలు, ప్రజారోగ్య సంబంధిత చర్యలకు సహకరించండి, అని ఆ సలహా పత్రం కోరింది.

## పుల్వామా దాడితో లంకె ఉన్న అల్-బదర్ కమాండర్ హంజా బుర్హాన్ హతం

**వుదయం డెస్క్, మే 21:** పాకిస్తాన్ మద్దతుగల ఉగ్రవాద సంస్థ 'అల్ బద్ర్'కు చెందిన కీలక కార్యకర్త, పుల్వామా ఉగ్ర దాడి సమయంలో ఓవర్ గ్రౌండ్ వర్కర్ (ఒజిడబ్ల్యు)గా పనిచేసిన హంజా బుర్హాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పిఒకె)లో హతమయ్యాడని భద్రతా వర్గాలు తెలిపాయి.జమ్మూ కాశ్మీర్‌లో పనిచేస్తున్న ఆ సంస్థ ప్రచార, నియామక, తీవ్రవాద వ్యాప్తి నెట్‌వర్క్‌కు అతని హత్య ఒక పెద్ద ఎదురుదెబ్బ అని అధికారులు అభివర్ణించారు. స్థానిక యువతను నియమించుకోవడానికి, కాశ్మీర్‌లో భారత్ వ్యతిరేక ప్రచారాన్ని వ్యాప్తి చేయడానికి అల్‌బదర్ ఉపయోగించిన పోస్టర్లు, వీడియోలు, ఆన్‌లైన్ తీవ్రవాద ప్రచార సామగ్రిని సృష్టించి, పంపిణీ చేయడంలో హంజా బుర్హాన్ కీలక పాత్ర పోషించాడని ఆ వర్గాలు తెలిపాయి. ఉగ్రవాదాన్ని ఆకర్షణీయంగా చూపించడం, సులభంగా ప్రభావితమయ్యే యువతను ప్రభావితం చేయడం లక్ష్యంగా ఆ ఉగ్రవాద సంస్థ అనుసరిస్తున్న కథన యుద్ధం (నెరేటివ్ వార్) వ్యూహంలో అతని పని ఒక ప్రధాన భాగం. భద్రతా అధికారుల ప్రకారం, హంజా బుర్హాన్ యువకులను నియమించుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. వారిని ఆయుధాలు చేపట్టేలా, మాదకద్రవ్యాలకు సంబంధించిన కార్యకలాపాలలో పాల్గొనేలా ప్రోత్సహించాడని ఆరోపణలు ఉన్నాయి.ఇలా కొత్తగా చేరిన వారిలో పలువురిపై తర్వాత చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ) కింద కేసులు నమోదు చేసినట్లు భద్రతా వర్గాలు తెలిపాయి. లోయలో పనిచేస్తున్న ఉగ్రవాద నెట్‌వర్క్‌లలో అతను సహాయక పాత్ర పోషించాడని అధికారులు ఆరోపించారు. ఇలాంటి అంతర్గత వైరుధ్యాలు, నిధుల వివాదాలు నియంత్రణ రేఖ (ఎల్‌ఒసి) అవతల నుంచి పనిచేస్తున్న పాకిస్తాన్ మద్దతుగల ఉగ్రవాద సంస్థలను క్రమంగా బలహీనపరుస్తున్నాయని అధికారులు తెలిపారు.భద్రతా వర్గాలు ఈ పరిణామాన్ని సమాచార రంగంలో విజయంగా అభివర్ణించాయి.

సిద్ధాంతకర్తలను భద్రతా దళాలు నిరంతరం లక్ష్యంగా చేసుకున్నాయని వారు తెలిపారు. అధికారుల ప్రకారం, జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఉగ్రవాద సంస్థలు డిజిటల్ ప్రచారం, మానసిక ప్రభావ ప్రచారాలపై ఎక్కువగా ఆధారపడుతున్నాయి.

హంజా బుర్హాన్ హతమవ్వడం వల్ల లోయలో యువతను చేర్చుకోవడం, ఉగ్రవాదాన్ని ఆకర్షణీయంగా చూపించడం, భారత్ వ్యతిరేక ప్రచారం చేయడం వంటి అల్‌బదర్ సామర్థ్యాలు నేరుగా బలహీనపడతాయని అధికారులు తెలిపారు. మోసపూరితంగా యువతను ఉగ్రవాదంలోకి ప్రలోభపెట్టాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక పోస్టర్ తయారీదారుడిని, నిర్వాహకుడిని నిర్వీర్యం చేయడం ఆ సంస్థకు కార్యాచరణపరంగా, మానసికంగా ఒక పెద్ద ఎదురుదెబ్బ అని భద్రతా వర్గాలు తెలిపాయి.హంజా బుర్హాన్‌కు డివిజన్, కమాండ్ స్థాయి కార్యకలాపాలతో పాటు అల్‌బదర్‌కు సంబంధించిన నియంత్రణ రేఖ అవతల కార్యకలాపాలతో కూడా సంబంధం ఉందని భద్రతా సంస్థలు ఇంకా పేర్కొన్నాయి. ఆర్టికల్ 370 తర్వాత లక్షిత దాడులు, నియామకాల ద్వారా పునరుద్ధరించుకోవడానికి ప్రయత్నిస్తున్న పాకిస్తాన్ మద్దతుగల సంస్థపై అతని హత్య ప్రభావం చూపుతుందని వారు తెలిపారు.ఈ సంఘటన, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోపల కూడా సమర్థవంతమైన నిఘా చొరబాటు, కార్యాచరణ పరిధిని ప్రతిబింబిస్తోందని, ఇది ఉగ్రవాద సంస్థలను తమ నెట్‌వర్క్‌లు, కమాండ్ నిర్మాణాలను పునర్వ్యవస్థీకరించుకునేలా ఒత్తిడి చేస్తోందని అధికారులు తెలిపారు.

# కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు



ఇందిరా మహిళా శక్తి భవన పనులపై

## కలెక్టర్ సమీక్ష!

**నిజామాబాద్, మే 21 :** నిజామాబాద్ నగరంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమీపంలో అధునాతన హంగులతో నూతనంగా నిర్మించిన ఇందిరా మహిళా శక్తి భవన సముదాయంను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సందర్శించారు. తుది దశకు చేరుకున్న నిర్మాణ పనులను, వాటి నాణ్యతను పరిశీలించారు. చివరి దశలో ఉన్న పనులను సైతం వేగవంతంగా పూర్తి చేయించాలని, జూన్ 02వ తేదీ లోపు భవన సముదాయాన్ని సంబంధిత శాఖ అధికారులకు అప్పగించాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి భవనం చుట్టూ ప్రహారీ గోడ నిర్మించాలని సూచించారు.

తుది దశ పనులను కూడా నాణ్యతతో పూర్తి చేయించి, సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ, ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ఈ భవనం దోహదపడనున్నందున ఎలాంటి సౌకర్యాలకు తావు లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయన్న, జిల్లా పంచాయతీరాజ్ అధికారి బావయ్య, ఈ.ఈ వీరానంద్, మెప్మా ఏపీడీ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ
# ఉపాధి హామీ పథకంలో పని కల్పించాలి

**పంచాయతీరాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్**

**నిర్మల్ జిల్లా మే 20 (వుదయం ప్రతినిధి):**



బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, గ్రామీణాభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా, ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం కింద వేజ్ కంపోనెంట్, మెటీరియల్ కంపోనెంట్ పనులను వేగవంతం చేయాలని, ప్రణాళికలో ఉన్న అన్ని పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. నరేగా పథకం జూన్ 30 వరకు మాత్రమే కొనసాగుతుందని, జూలై 1 నుంచి కొత్తగా వీబీజీ రామ్‌జీ పథకం అమల్లోకి రానుందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలు, పాఠశాలల ప్రహరీ గోడలు, మహిళా సంఘాల భవనాలు వంటి నిర్మాణాలను నరేగా కింద ప్రణాళిక చేయవచ్చని తెలిపారు. గ్రామాల్లో సీసీ డ్రెయిన్‌ల శుభ్రత పనులను నిరంతరంగా చేపట్టి పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటి సంరక్షణకు సంబంధించి చేపట్టిన పనుల వివరాలను సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాలని వివరించారు. ఈ చర్యలకు గాను గత సంవత్సరం రాష్ట్రానికి ఎన్నో అవార్డులు వచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఉపాధి హామీ పనులు పకడ్బందీగా కొనసాగాలని తెలిపారు. సంబంధిత అధికారులు అందరూ ఎప్పటికప్పుడు ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఉండాలన్నారు. జిల్లావ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, ఉష్ణోగ్రతలు అధికమయ్యే సమయానికి ముందే పనులు ముగించాలని తెలిపారు.

ఉపాధి హామీ పనుల ప్రాంతాలలో ఖచ్చితంగా త్రాగునీరు, టెంట్ ఉండాలని తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఉపాధి హామీ పథకంలో భాగంగా కల్పించాలని అన్నారు. ఈ వీసీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు, సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కవ్వంపల్లి - దేవానందం మర్యాదపూర్వక భేటీ

**కరీంనగర్,మే 20 (వుదయం ప్రతినిధి):** సెస్ సైంటిఫిక్ సొల్యూషన్స్ కంపెనీ ముఖ్యకార్యనిర్వహణాధికారి (సీఈవో), హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీ (మనూ) అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆంజనేయులు ఆడెపు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. టీపీసీసీ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ ఆరెపల్లి రాజేందర్ ఆధ్వర్యంలో ఆయన గాంధీభవన్ లో డాక్టర్ కవ్వంపల్లిని కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## హమాలీల సంఖ్య పెంచాలి రైతులు

- **జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ధాన్యం కొనుగోలు ప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**

**రాజన్న సిరిసిల్ల, మే 21 (వుదయం ప్రతినిధి)**



ధాన్యం అన్ లోడింగ్ చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని, హమాలీల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

ధాన్యం సేకరణ, తూకం వేసిన బస్తాల తరలింపు, వాహనాలు, హమాలీల సంఖ్య పెంచడం, మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయడం, తదితర అంశాలపై గురువారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, వ్యవసాయ, తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ముఖ్యంగా ఇప్పటికే లారీలు, ట్రాక్టర్ల ద్వారా మిల్లులకు అపరెల్ పార్క్ కు తరలించిన వాహనాలు అన్ లోడ్ చేయడం వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎన్ని వాహనాలు మిల్లుల వద్ద ఉన్నాయో సంబంధిత అధికారులను ఆరా తీశారు. గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. వర్షాలు పడితే కొనుగోలు చేసిన ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

## ఎస్‌పీఎం కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి!




**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, (వుదయం ప్రతినిధి), మే 20:** కాగజ్‌నగర్ పట్టణంలోని SPM కంపెనీ స్టాఫ్ గేట్ ఎదుట SPM కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలకు INTUC జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ పూర్తి మద్దతు ప్రకటించారు. బుధవారం దీక్షల రెండో రోజు కార్యక్రమాన్ని సందర్శించిన ఆయన కార్మికుల సమస్యలను తెలుసుకుని సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, SPM కంపెనీలో వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానిక నిరుద్యోగ యువతకు కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. 2018లో విధుల నుండి తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు.

అలాగే కాంట్రాక్టు కార్మికులకు గ్రాట్యుటీ, బోనస్‌తో పాటు ఇతర హక్కులు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. SPM కంపెనీలో జరుగుతున్న అక్రమాలపై రాజకీయాలకు అతీతంగా అందరూ ఒక్కటై పోరాడాలని పిలుపునిచ్చారు. SPM కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, వ్యాపారవేత్తలు, ముఖ్యంగా నిరుద్యోగ యువత దీక్షల్లో భాగస్వామ్యం కావాలని కోరిన ఆయన, సమస్యల పరిష్కారానికి యాజమాన్యం వెంటనే చర్చలు జరపాలని అన్నారు. ఒకవైపు కాలుష్యాన్ని పెంచుతూ, మరోవైపు కోట్ల రూపాయల రాయితీలు పొందుతున్న కంపెనీ కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం బాధాకరమన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు, స్థానిక యువతకు ఉద్యోగాలు లభించేంత వరకు పోరాటం కొనసాగిస్తామని అల్లూరి లోకేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కలికోట రమణయ్య, జి. రాములు, సి. వెంకటేశం, మోర్లే నానయ్య, జి. వెంకటేశం, ఏకే సింగ్, ఎం. సోన్నాజీ, ఈర్ల సతీష్, బండి శ్రీనివాస్, పొన్న రమేష్ (నిరుద్యోగ జేఏసీ), కంపెనీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- **రైతులకు ఇబ్బంది కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**కోరుట్ల మే 21 (వుదయం ప్రతినిధి)**





జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ గురువారం జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని కలికోట అంబారి పేట తాండ్రియాల గంబీర్ పూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు ధాన్యం తూకం నిల్వ రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలన్నారు అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి డిసిఓ మనోజ్ కుమార్ తహసీల్దార్ లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



## మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా కె.ఫణిదర్

**ఆదిలాబాద్ మే 21 (వుదయం ప్రతినిధి):** ఆదిలాబాద్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న కె.ఫణిధర్ బదిలీ అయ్యారు. ఆయన గురువారం మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఫణిదర్.. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టే దిశగా, బాధితులకు న్యాయం జరిగే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎస్పీ సూచించారు.

## పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, లక్ష రూపాయల జరిమానా

- **తాడ్వాయి పోలీసుల పకడ్బందీ దర్యాప్తు: పక్కా సాక్ష్యాధారాలతో నిరూపితమైన నేరం**
- **చిన్నారులపై దారుణాలకు తావులేదు – చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరు**
- **బాధితురాలికి భరోసా - నేరస్తుడికి శిక్ష**
- **అంకితభావంతో పని చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ**

**కామారెడ్డి, మే 21 (వుదయం ప్రతినిధి):-** ఫిర్యాదుదారురాలు తేదీ 05082022 నాడు తన కుమార్తె ఉదయం ఎప్పటిలాగే స్కూల్‌కు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లినట్లు తెలిపింది. అయితే సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే స్కూల్‌కు వెళ్లి విచారించగా, ఆమె ఆ రోజు స్కూల్‌కు రాలేదని తెలిసింది. దీంతో బంధువుల ఇళ్లలో, సమీప గ్రామాల్లో కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టినా ఆమె ఆచూకీ లభించలేదు. అనంతరం ఫిర్యాదుదారురాలు



తాడ్వాయి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసు వివరాల్లోకి వెళితే, మహమ్మద్ అబ్దుల్ రహీం (20), తండ్రి మహమ్మద్ అమీర్ హుస్సేన్, ఆటో నడుపుతూ జీవనం సాగించేవాడు. అప్పుడప్పుడు టెంట్ హౌస్‌లో కూడా పని చేస్తుండేవాడు. టెంట్ హౌస్ సమీపంలోని ఐస్‌క్రీమ్ దుకాణానికి మైనర్ బాలిక తరచూ రావడం గమనించిన నిందితుడు, ఆమెతో మాట్లాడేందుకు ప్రయత్నిస్తూ చనువు పెంచుకున్నాడు. తన స్వార్థ ప్రయోజనాల కోసం పదో తరగతి చదువుతున్న అమాయక బాలికను లక్ష్యంగా చేసుకుని, ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి "నిన్ను పెళ్లి చేసుకుంటాను" అని నమ్మబలికాడు. బాలిక తాను మైనర్‌నని, తన వెంట పడవద్దని పలుమార్లు చెప్పిన వినకుండా, ఆమెను ఎలాగైనా తన వశం చేసుకోవాలని పథకం పన్నాడు. తన మాటలను నమ్మిన బాలిక వయసు రీత్యా ఏమి జరుగుతుందో పూర్తిగా అర్థం చేసుకోలేని పరిస్థితిని ఆసరాగా తీసుకుని, నిందితుడు ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అంతటితో ఆగకుండా, ముందస్తు ప్రణాళికతో ఆమెను పూర్తిగా తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని నిర్ణయించుకుని, పెళ్లి చేసుకుంటానని మభ్యపెట్టి, భయపెట్టి బలవంతంగా లైంగికంగా వేధించాడు. 05082022 నాడు స్కూల్‌కు వెళ్తున్న సమయంలో మాయమాటలు చెప్పి మైనర్ బాలికను కామారెడ్డి రైల్వే స్టేషన్‌కు తీసుకెళ్లి, అక్కడి నుంచి ఢిల్లీకి తీసుకెళ్లాడు. అక్కడ కొంతకాలం వివిధ ప్రాంతాల్లో ఉంటూ ఆమెపై లైంగిక వేధింపులను కొనసాగించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టి, చివరకు ఢిల్లీలో మైనర్ బాలికను గుర్తించి సురక్షితంగా రక్షించారు. అనంతరం బాలిక వాంగ్మూలం ఆధారంగా నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. బాధితురాలి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలను విచారించి నిందితుడు మహమ్మద్ అబ్దుల్ రహీం, తండ్రి అమీర్ హుస్సేన్, తాడ్వాయి గ్రామానికి చెందిన వ్యక్తిని అరెస్ట్ చేశారు. అనంతరం అన్ని రకాల సాక్ష్యాధారాలు సేకరించి పోక్సో చట్టం, ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికలను పరిశీలించిన జిల్లాలోని ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు (రేప్ & పోక్సో కేసుల విచారణ కోర్టు) జిల్లా న్యాయమూర్తి డా.సిహెచ్ వి.వి.ఆర్ వరప్రసాద్ నిందితుడిపై అభియోగాలు రుజువయ్యాయని తేల్చి, అతనికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో సమర్థవంతమైన దర్యాప్తు నిర్వహించి, బలమైన సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించిన అప్పటి డీఎస్పీ ఏ. శ్రీనివాసులు, ప్రస్తుత డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు, పోలీసు తరఫున వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కె. శేషు, సూర్యప్రసాద్, కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత ఎస్‌హెచ్ఓ వై. నరేష్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ రామేశ్వర్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ టి. సాయిబాబులను జిల్లా ఎస్పీ అభినందించారు.

రైతులకు నగదు చెల్లింపులు సకాలంలో

## పూర్తి చేయాలి



**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల జిల్లా మే 21 (వుదయం ప్రతినిధి)**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం కొనుగోలు చేస్తున్న ధాన్యానికి సంబంధించి ఆయా రైతుల ఖాతాలలో నగదు చెల్లింపులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.

గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయాన్ని కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి సందర్శించి రైతులకు చేస్తున్న నగదు చెల్లింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని, ఈ క్రమంలో ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలను నగదు చెల్లింపులు సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు.

కొనుగోలు కేంద్రాలలో రైతుల వివరాలు రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయడంతో పాటు ట్యాబ్ లలో నమోదు చేయాలని, ఆ దిశగా పౌరసరఫరాల శాఖ అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తరుగు పేరిట అన్నదాతలకు అన్యాయం

### కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన దాసరి మనోహర్ రెడ్డి

**ధాన్యం కేంద్రాల్లో దగా.. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం: మాజీ ఎమ్మెల్యే దాసరి**

**పెద్దపల్లి, మే 21 (వుదయం కరస్పాండెంట్ న్యూస్)**



వరి, మొక్కజొన్న కొనుగోళ్లలో జరుగుతున్న ఆలస్యం, అధిక తూకాలు, ధాన్యం గ్రేడింగ్‌లో అక్రమాలు, బార్దాన్ సంచుల కొరత, మట్టి-ఇసుక వ్యవహారాలపై మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలపై ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని నెల రోజులుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి రాత్రింబవళ్లు అక్కడే ఉండి కాపలా కాస్తున్నారని, అయినప్పటికీ కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని ఆరోపించారు. రాబోయే రోజుల్లో వర్షాలు కురిస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధిక తూకాల వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ గతంలో 40 కిలోల 650 గ్రాములకంటే ఎక్కువ తూకం వేయనివ్వమని చెప్పినవారే ఇప్పుడు 41 నుంచి 42 కిలోల వరకు తూకం వేయిస్తున్నారని విమర్శించారు. ప్రతి బస్తాపై అదనంగా తీసుకుంటున్న ధాన్యం వల్ల రైతులు నష్టపోతున్నారని ఆరోపించారు. ధాన్యం గ్రేడింగ్‌లో కూడా అక్రమాలు జరుగుతున్నాయని, గతంలో సూపర్ ఫైన్, ఫైన్ రకాల ధాన్యానికి అదనపు ధర వచ్చేలా చర్యలు తీసుకున్నామని, ప్రస్తుతం రైతులకు రావాల్సిన ప్రయోజనాలు అందడం లేదన్నారు. మొక్కజొన్న రైతులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బార్దాన్ సంచుల కొరత, లారీల సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతులకు అవసరమైన సదుపాయాలు కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. ఇసుక, మట్టి అక్రమ రవాణాపై కూడా స్పందించిన ఆయన, కొన్ని ప్రాంతాల్లో అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు దీనిపై స్పందించాలని డిమాండ్ చేశారు. తనపై వచ్చిన ఆరోపణలను ఖండించిన దాసరి మనోహర్ రెడ్డి, తాను రైతుల సమస్యల ఆధారంగానే మాట్లాడుతున్నానని, వ్యక్తిగత ద్వేషంతో విమర్శలు చేయడం లేదని స్పష్టం చేశారు. రైతులకు న్యాయం చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్, మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్, మాజీ ఎంపీపీలు నూనేటి సంపత్ యాదవ్, స్రవంతి మోహన్ రావు, మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతి రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## 8వ కేంద్ర వేతన సంఘం ముందు వెటర్నరీ వైద్యుల సమస్యల వెల్లువ

- **వైద్యులతో సమానంగా వేతనాలు ఇవ్వాలి**
- **నేతృత్వం వహించిన అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా. పులికంటి రాధాకృష్ణ**

**జగిత్యాల మే21(వుదయం ప్రతినిధి):** దేశవ్యాప్తంగా ఉన్న వెటర్నరీ వైద్యుల సమస్యలు, హక్కులు వారి న్యాయమైన డిమాండ్లను వెటర్నరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా దేశ అత్యున్నత వేదికపై బలంగా వినిపించింది. 8వ కేంద్ర వేతన సంఘం ముందు వి.ఎ.ఐ కీలక ప్రతినిధిత్వం వహించింది. .దేశ ప్రగతికి వెన్నెముక వెటర్నరీ వైద్యులు ఈ సందర్భంగా వి.ఎ.ఐ తన నివేదికలో వెటర్నరీ వైద్యుల ప్రాధాన్యతను స్పష్టం చేసింది. దేశ ఆహార భద్రతకు, పశుసంవర్ధకాభివృద్ధికి, రైతు సంక్షేమానికి, ప్రజారోగ్య రక్షణకు మరియు జాతీయ జీవ భద్రతకు వెటర్నరీ వైద్యులే వెన్నెముక అని పేర్కొంది. గ్రామీణ భారత ఆర్థిక వ్యవస్థలో పశుసంవర్ధక రంగం అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ ,ఆ రంగాన్ని నిలబెడుతున్న వైద్యులు ఇప్పటికీ తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది మెడికల్ డెంటల్ వైద్యులతో పాటు వెటర్నరీ వైద్యులకు కూడా పూర్తి వేతన సమానత్వం కల్పించాలి. కాలపరిమితితో కూడిన పదోన్నతుల కోసం డైనమిక్ అష్యూర్డ్ కెరీర్ ప్రోగ్రెషన్ విధానాన్ని అమలు చేయాలి. ఐఏఎస్, ఐపీఎస్ తరహా లో సెంట్రల్ వెటర్నరీ సర్వీస్ ను తక్షణమే ఏర్పాటు చేయాలి. ప్రాక్టీస్ చేయనందుకు ఇచ్చే ప్రత్యేక భత్యాన్ని యథావిధిగా



కొనసాగించాలి. క్షేత్రస్థాయిలో పనిచేసే వైద్యులకు ప్రమాద భత్యంతో పాటు ఉన్నత విద్యార్హతలు సాధించిన వారికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలి. రే ప్రజారోగ్య రక్షణలో మానవ వైద్యులతో సమానంగా శ్రమిస్తున్న వీరికి కూడా తగిన రక్షణ, గుర్తింపు, ఆర్థిక భద్రత కల్పించడం కనీస బాధ్యత అని వి.ఎ.ఐ స్పష్టం చేసింది. భారతదేశ పశుసంవర్ధక రంగం వ్యవసాయ స్థూల జాతీయోత్పత్తిలో సుమారు 30% నుండి 32% వాటా కలిగి ఉండి, దేశంలోని కోట్లాది గ్రామీణ కుటుంబాలకు ప్రధాన జీవనాధారంగా నిలుస్తోందని వి.ఎ.ఐ గుర్తుచేసింది. నేడు పాలు, గుడ్లు, మాంసం, మరియు చేపల ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానాల్లో నిలవడానికి వెటర్నరీ వైద్యుల నిరంతర సేవలే ప్రధాన కారణమని కొనియాడింది. గ్రామీణ డా. పులికంటి రాధాకృష్ణ ఈ ప్రతినిధిత్వం అనంతరం వి.ఎ.ఐ ప్రధాన కార్యదర్శి డా. పులికంటి రాధాకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. వెటర్నరీ వైద్యుల సమస్యలు అనేవి కేవలం ఒక ఉద్యోగానికి సంబంధించినవి కావు.




ఇవి దేశ కోట్లాది మంది రైతుల భవిష్యత్తు, దేశ ఆహార భద్రత, ప్రజారోగ్యం భారత ఆర్థిక ప్రగతితో ముడిపడి ఉన్న అంశాలు. వెటర్నరీ వైద్యులకు న్యాయం చేయడం అంటే పరోక్షంగా గ్రామీణ భారతానికి న్యాయం చేయడమే అని ఆయన స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న వెటర్నరీ వైద్యుల ఆశలు, ఆకాంక్షలు మరియు ఆత్మగౌరవాన్ని 8వ కేంద్ర వేతన సంఘం ముందు గట్టిగా వినిపించిన వి.ఎ.ఐ ప్రయత్నం పట్ల దేశవ్యాప్త వెటర్నరీ వర్గాల్లో కొత్త ఆశలు చిగురించాయి. వెటర్నరీ వృత్తికి తగిన గౌరవం ఇవ్వాలని, సంస్థాగతంగా ఈ రంగాన్ని బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వి.ఎ.ఐ మరోసారి డిమాండ్ చేసింది.

# మహబూబ్‌నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## ఇంటింటి సర్వే పారదర్శకంగా జరగాలి



**జనగణనలో ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా నమోదు చేయాలి, మే 11 నుంచి జూన్ 9 వరకు ఇళ్ల గణన, లింగాలలో జనగణన ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,**

**నాగర్ కర్నూల్ మే 21 (వుదయం ప్రతినిధి)**

గురువారం జిల్లా లోని అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని లింగాల మండల కేంద్రంలో కొనసాగుతున్న జనగణన ఇండ్ల గణన ప్రక్రియని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి సిబ్బంది సేకరిస్తున్న వివరాలను తనిఖీ చేసి, ప్రతి కుటుంబానికి సంబంధించిన సమాచారం ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. జనగణనలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా ప్రక్రియ కొనసాగించాలని, ప్రజలు కూడా అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్యూమరేటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ------

ఇంటింటి సర్వే సక్రమంగా, పారదర్శకంగా జరిగేలా చూడటం ఎన్యుమరేటర్ల ప్రధాన బాధ్యత అని తెలిపారు. జనగణన2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, నిర్దేశిత నిబంధనల ప్రకారం మొబైల్ యాప్ ద్వారా స్పష్టమైన, కచ్చితమైన వివరాలను సేకరించాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలు గ్రామ స్థాయిలో సమర్థవంతంగా జరగాలని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా అధికారులు కట్టుదిట్టంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు.మొదటి దశలో మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు ఇళ్ల గణన నిర్వహిస్తారని, ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించి, నమోదు చేయాలని ఆదేశించారు. జనగణన సిబ్బంది ప్రజలు అందించిన వివరాలను మాత్రమే నమోదు చేయాలని, ఇతర వివరాల స్వీకరణను చేయకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.


ప్రజలు కూడా ఎన్యూమరేటర్లు అడిగే ప్రశ్నలకు ఎలాంటి దాపరికం లేకుండా ఖచ్చితమైన సమాధానాలు చెప్పాలని, దీనివల్ల ప్రభుత్వానికి సరైన లెక్కలు అందుతాయన్నారు.

## పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల మే 21 (వుదయం ప్రతినిధి)**

శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళా సాంకేతిక శిక్షణా సంస్థలో 202627కు పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు అర్హత గల బాలికల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నందు 3 సంవత్సరాల పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులకు 202627 విద్యా సంవత్సరానికి తల్లిదండ్రుల కోల్పోయిన అనాథ బాలికలు, నిరాశ్రయులు, చైల్డ్ హోమ్స్/మహిళా సంస్థలలో ఉన్న బాలికలు, అక్రమ రవాణాకు గురైన బాధితులు, దివ్యాంగ బాలికలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సంస్థలో సివిల్, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్, సెమీకండక్టర్ టెక్నాలజీ, ల్యాండ్‌స్కేప్ డిజైన్ వంటి డిప్లొమా కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ప్రతి కోర్సులో 60 సీట్ల



చొప్పున మొత్తం 360 సీట్లు ఉన్నాయని చెప్పారు. ఈ మొత్తం సీట్లలో 70% సీట్లు అనాధ, నిరాశ్రయ బాలికలకు కేటాయించ బడినట్లు, అలాగే 3% సీట్లు దివ్యాంగులకు కేటాయించినట్లు తెలిపారు. అర్హతగా కనీసం పదవ తరగతి ఉత్తీర్ణత ఉండాలని, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాయకపోయినా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత విద్యతో పాటు వసతి సౌకర్యం కూడా కల్పించ బడుతుందని తెలిపారు.కుల,ఆదాయ ధృవీకరణ పత్రాలు (అనాధలకు మినహాయింపు), తల్లిదండ్రుల మరణ ధృవీకరణ పత్రం, సంబంధిత సంస్థ నుండి బోనఫైడ్ సర్టిఫికేట్, టీసీ, అధ్యయన ధృవీకరణ పత్రం, పదవ తరగతి మార్కుల మెమో సమర్పించాలన్నారు. అభ్యర్థులు అవసరమైన ధృవీకరణ పత్రాలతో పాటు పూర్తి చేసిన దరఖాస్తులను మే 25,2026లోగా హైదరాబాద్‌లోని డైరెక్టర్, మహిళాభివృద్ధి&శిశు సంక్షేమ శాఖ #83222, మధురానగర్, సారథి స్టూడియో సమీపంలో, యూసఫ్ గూడ,అమీర్‌పేట్, హైదరాబాద్ -500038 కార్యాలయానికి పంపించాలని సూచించారు. మరిన్ని వివరాలకు గద్వాల పాత కలెక్టరేట్‌లోని బాలరక్షా భవన్‌ను సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

## ఇసుక తవ్వకాలు, రవాణాలో పారదర్శకతకు ప్రాధాన్యం

**ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇసుక రవాణా అనుమతులు, ఇసుక రవాణాలో ప్రతి దశలో పర్యవేక్షణ తప్పనిసరి, జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,**

**నాగర్ కర్నూల్ మే 21 (వుదయం ప్రతినిధి)**



జిల్లాలో ఇసుక తవ్వకాలు, రవాణా, సరఫరా వ్యవస్థను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డీఎల్ఎస్‌సీ) సమావేశం నిర్వహించారు. సమావేశానికి అదనపు కలెక్టర్ అమరేందర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,-------

ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే జిల్లాలో ఇసుక రవాణాకు అనుమతులు జారీ చేస్తున్నామని తెలిపారు. నిబంధనల అతిక్రమణను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఇసుక అక్రమ రవాణాకు ఆస్కారం లేకుండా సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పట్టా భూముల్లో ఇసుక రీచుల అనుమతుల అంశాన్ని సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రానున్న వర్షాకాలంలో ఇసుక తవ్వకాలు నిలిచిపోయే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, కొత్త ఆసుపత్రులు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, సాగునీటి ప్రాజెక్టులు తదితర ప్రభుత్వ రంగ నిర్మాణాలకు అవసరమైన ఇసుక కొరత లేకుండా చూడాలని పేర్కొన్నారు. ప్రజలకు నిరంతర ఇసుక సరఫరా అందేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు.వివిధ ఇంజనీరింగ్ విభాగాలతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, నిర్మాణ అవసరాలకు అనుగుణంగా ఏ ఇసుక రీచ్ నుంచి సరఫరా చేయాలనే అంశంపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాకు అవసరమైన ఇసుక లక్ష్యాన్ని నిర్ణయించిన నేపథ్యంలో అన్ని శాఖల నివేదికల ఆధారంగా రీచ్‌లకు అనుమతులు ఇవ్వాలని అధికారులకు సూచించారు."మన ఇసుక - మన వాహనం" పోర్టల్‌లో నమోదు చేసుకున్న వాహనాలకు మాత్రమే ఇసుక రవాణా అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. రవాణా ప్రతి దశలో పర్యవేక్షణ ఉండాలని, ప్రజలకు ఇసుక సులభంగా అందుబాటులోకి రావడంతో పాటు అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక రవాణా అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారులపై ఎలాంటి అదనపు భారం పడకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇసుక రవాణా పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని, ఈ విషయంలో ఎలాంటి అపోహలకు తావు లేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## టి ఆర్ ఎస్ జెండా పండుగను ఘనంగా నిర్వహిద్దాం



**నారాయణపేట మే21 (వుదయం ప్రతినిధి)**

జిల్లా కేంద్రంలో ఈ నెల 26న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న పార్టీ జెండా ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షులు గా వినోళ్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు మయూరి హోటల్ చంద్రు పిలుపునిచ్చారు.గురువారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీకి జిల్లాలో అన్ని వర్గాల ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. మహిళలు, యువత, రైతులు, నిరుద్యోగులు, ఉద్యమకారులు పెద్ద ఎత్తున పార్టీ లో చేరుతున్నారని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని 28 గ్రామాల్లో పార్టీ కమిటీలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఈ నెల 20వ తేదీ నుండి వచ్చే నెల 20వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, మండల కేంద్రాలు నాలుగు మున్సిపాలిటీల్లో జెండా ఆవిష్కరణ పండుగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పార్టీ అధికారం లోకి వస్తే ప్రతి విద్యార్థికి ఉచిత విద్య, ప్రతి పేద కుటుంబానికి ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు. సామాజిక న్యాయం, రైతు సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తామని, యువతకు నాలుగు లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. స్వయం ఉపాధి కోసం బ్యాంకులతో సంబంధం లేకుండా ప్రభుత్వమే రూ.20 కోట్ల వరకు రుణ సహాయం అందించే విధానాన్ని తీసుకువస్తామని పేర్కొన్నారు.నారాయణపేట్ పట్టణ ములో ప్రభుత్వ ఆసుపత్రి లేనందునా ప్రజలు చాలా యిబ్బంది పడుతున్నారు కాబట్టి వెంటనే ఆసుపత్రి నిర్మాణం చెయ్యాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను కేవలం రెండు ఎకరాలకు మాత్రమే పరిమితం చేయడం రైతులకు అన్యాయం అని విమర్శించారు. మిగిలిన ఎకరాలకు కూడా రైతు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చౌక్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి, అనంతరం కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో కొడంగల్ నియోజకవర్గం ఇంచార్జి నీలి జనార్దన్, కొత్త పల్లి మండలం అధ్యక్షులు శివ శంకర్, ఖాజీపూర్ వెంకటప్ప ఆశన్ పల్లి నారాయణ రెడ్డి విట్ల పూర్ భీంశప్ప లతో పాటు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలి



**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల మే 21 (వుదయం ప్రతినిధి)**

జిల్లా అధికార యంత్రాంగం గ్రామ పంచాయతీల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తే వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పురస్కారాలను పొందవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం అందజేసే పంచాయతీ విత్ గుడ్ గవర్నెన్స్ అవార్డుకు జిల్లాలోని ఆరు గ్రామపంచాయతీలు నామినేట్ అయిన నేపథ్యంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ గురువారం తన ఛాంబర్ లో సమావేశమై మాట్లాడారు. గ్రామపంచాయతీలో జనన, మరణ, తదితర ఆన్లైన్ సర్వీసెస్, ఇతర పనితీరుకు సంబంధించి 100కు 90 మార్కులు సాధించిన గ్రామపంచాయతీలు ఈక్యాల మండలం చాగాపురం, ఎర్రవల్లి మండలం పుటాన్ దొడ్డి, మానవపాడు మండలం బోరవెల్లి, గద్వాల మండలం వీరాపూర్, చెనుగోనుపల్లి గ్రామపంచాయతీలు ఉన్నాయన్నారు. నిర్దేశించిన పారామీటర్స్ లో మార్పులు, చేర్పులు ఉంటే చేసి ఈనెల 24వ తేదీలోగా రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలన్నారు. ఎంపికైన గ్రామపంచాయతీకి కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ లో అవార్డును అందజేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఆర్డిఓ ముషాహిదా బేగం, డిపిఓ శ్రీకాంత్, సంబంధిత మండలాల ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో కిడ్నీ రోగులకు మెరుగైన డయాలసిస్ ఆరోగ్య సేవలు ...



**మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి.ఉషారాణి.**

**నాగర్ కర్నూల్ మే 21 (వుదయం ప్రతినిధి)**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో అపెక్స్ కిడ్నీ కేర్ సంస్థ ద్వారా కిడ్నీ రోగులకు తప్పనిసరైన డయాలసిస్ సేవలు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా మెరుగ్గా అందుతున్నట్లు సూపరింటెంట్ డాక్టర్ టి. ఉషారాణి తెలిపారు. నాగర్ కర్నూల్ లో 2018 ఫిబ్రవరి నెలలో కిడ్నీ రోగులకు డయాలసిస్ ఆరోగ్య సేవలు ప్రారంభమైనట్లు ఆమె తెలిపారు.ప్రస్తుతము 10 మిషన్ తో కూడిన బెడ్లు అందుబాటులో ఉన్నాయని, అందులో 9 నెగటివ్ ఉన్నవారికి, ఒక మిషన్ తో కూడిన బెడ్ హెపటైటిస్‌సి,హెపటైటిస్ బి పాజిటివ్ ఉన్నవారికి డయాలసిస్ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ డయాలసిస్ సేవలు ఆసుపత్రిలో గది నెంబర్ 44 లో ఉదయం 6 గంటల నుండి ప్రారంభమై రాత్రి 8 గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు. ఒక్కొక్క కిడ్నీ రోగి అవసరమైన వారానికి రెండు లేదా మూడుసార్లు తప్పక డయాలసిస్ చేస్తున్నట్లు తెలిపారు. కిడ్నీ రోజులకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా డయాలసిస్ అందడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పెన్షన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతిరోజు 25 నుండి 30 మంది వరకు డయాలసిస్ సేవలు చేస్తున్నట్లు తెలిపారు. ఒకరికి డయాలసిస్ చేయుటకు కనీసం నాలుగు గంటల సమయం పడుతుందని అన్నారు.

అధిక ఒత్తిడి, షుగర్ వ్యాధులు నియంత్రణలో ఉంచుకోవాలని ఆమె సూచించారు. డయాలసిస్ రోగులు ఉప్పుతోపాటు నీటిని తాగడం నియంత్రణలో ఉండాలని సూచించారు. వీరికి మెరుగైన ఆరోగ్య సేవలు అందించుటకు నెఫ్రాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ షబానా అందుబాటులో ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నెఫ్రాలజిస్ట్ డాక్టర్ షబానా,సహాయ సంచాలకులు సీజే వసంత్ కుమార్,ఆర్.ఎం. ఓ.లు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ రవి శంకర్,నర్సింగ్ సూపర్డెంట్ మంజుల, నర్సింగ్ అధికారి ఎం .ఆనంద్,డయాలసిస్ కేంద్ర ఇన్చార్జ్ వినోద్,సిబ్బంది శ్రీశైలం,కృష్ణా,శ్రీకాంత్, విద్య, శిరీష,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు..



**మెదక్ జిల్లా వుదయం ప్రతినిధి**

నిజాంపేట మండల కేంద్రంలో గురువారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కొమ్మాట బాబు, కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అమరసేనారెడ్డి, లింగం గౌడ్, లు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు వెనకబడిన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు.దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,పంజా మహేందర్,సర్పంచుల పోరం అధ్యక్షుడు భాను ప్రకాష్ రెడ్డి, లస్మా గౌడ్,బాబు నాయక్,కనక రాజు ,నాగరాజు,చిన్న అంజాగౌడ్, పంజా బాబు, భూమా గౌడ్, సాయి, రవీందర్, పాల్గొన్నారు.

## గీతంలో ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ సదస్సు

**- ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ అరవింద్ సహాయ్, ముఖ్య వక్తగా డాక్టర్ ఇమంది శంకరరావు**

**పటాన్చెరు (వుదయం):**

భారతదేశంలో ప్రాక్టీస్‌ఆధారిత విద్య యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దే లక్ష్యంతో, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లోని స్కూల్ ఆఫ్ బిజినెస్ జూన్ 2627 తేదీలలో పాప్ కాన్ 2026 పేరిట ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ రెండు రోజుల సదస్సును నిర్వహించనుంది. ఆచరణాత్మక విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణుల కోసం భారతదేశపు మొట్టమొదటి ప్రత్యేక సదస్సుగా దీనిని అభివర్ణిస్తూ, గీతం సెంటర్ ఫర్ బిజినెస్ ఎంగేజ్‌మెంట్ చైర్ పర్సన్ డాక్టర్ జోసెఫ్ పాల్ గురువారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సదస్సు దేశంలో ఆచరణాత్మక విద్యావేత్తల కోసం ఒక జాతీయ ఉద్యమానికి నాంది పలుకుతుందని అభిప్రాయపడ్డారు.ఈ సదస్సుకు మేనేజ్ మెంట్ డెవలప్ మెంట్ ఇన్ స్టిట్యూట్ గుర్గావ్ డైరెక్టర్, బిర్లానూ లిమిటెడ్, టాటా ఏఐఏ, మ్యాటర్, బ్రాండ్ స్కేప్స్, వర్ధమాన్ లలో స్వతంత్ర డైరెక్టర్‌గా ఉన్న ప్రొఫెసర్ అరవింద్ సహాయ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని, ఎండీఐ గుర్గావ్ మాజీ చైర్మన్, జీఎంఆర్ గ్రూపు స్వతంత్ర డైరెక్టర్ డాక్టర్ ఇమంది శంకరరావు ముఖ్య వక్తగా కీలకోపన్యాసం చేయనున్నట్టు ఆయన తెలియజేశారు.ఆచరణాత్మక విద్యకు భారతదేశంలో పెరుగుతున్న డిమాండ్ ను దృష్టిలో ఉంచుకుని, పరిశ్రమ నైపుణ్యాన్ని విద్యారంగానికి తీసుకువచ్చే నిపుణులకు అవసరమైన పరికరాలను అందించడానికి, వారిని అనుసంధానించడానికి, సాధికారత కల్పించడానికి పాప్ కాన్ 2026 రూపొందించామన్నారు. ఈ సదస్సులో ప్యానెల్ చర్చలు, నిపుణుల ప్రసంగాలు, కీలకోపన్యాసాలు, కార్యశాలలు, నెట్‌వర్కింగ్ అవకాశాల ద్వారా ఆచరణాత్మక నిపుణులు, విద్యావేత్తల ప్రత్యేక సమ్మేళనం ఉంటుందని డాక్టర్ జోసెఫ్ తెలిపారు.పరిశ్రమ నుంచి విద్యారంగానికి మారడం, ఆచరణాత్మక నిపుణుల అంతర్దృష్టులను విద్యాపరమైన కఠినత్వంతో అనుసంధానించడం, కేస్ స్టడీస్, కేస్ లెట్లకు సహకరించడం, విద్యా రంగంలో వృత్తి అవకాశాలను అన్వేషించడం, నిర్మాణాత్మక పరివర్తన ప్రణాళికలను రూపొందించడం, ఉన్నత విద్యలో ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్ యొక్క అభివృద్ధి చెందుతున్న పాత్రను అర్థం చేసుకోవడం వంటివి ఈ సదస్సులోని ముఖ్యాంశాలుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యావేత్తలు, ఆచరణాత్మక నిపుణుల మధ్య పరిచయాలు, సహకారం, పరస్పర సంభాషణకు కూడా వీలుకల్పిస్తుందన్నారు.ఈ సదస్సు ముఖ్యంగా ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీసు, అసిస్టెంట్ లేదా అసోసియేట్ ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్, అనుబంధ అధ్యాపకులు, అతిథి ఉపన్యాసకులు, బోధనపై ఆసక్తి ఉన్న పారిశ్రామికవేత్తలు, విద్యా రంగంలో వృత్తిని ఆశించే నిపుణులు, కార్పొరేట్ శిక్షకులు, కన్సల్టెంట్లు, అలాగే విద్యా సంస్థల డీన్లు, డైరెక్టర్లు, రిక్రూటర్లకు ఎంతో ఉపయోగపడుతుందని డాక్టర్ జోసెఫ్ పాల్ వివరించారు.

ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు తమ పేర్ల నమోదు, రుసుము తదితర వివరాల కోసం కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ అలేఖ్య మారంను cbe@gitam.edu కు ఈమెయిల్ ద్వారా కానీ, లేదా 96500 89575కు ఫోన్ చేయడం ద్వారా గానీ సంప్రదించాలని ఆయన సూచించారు.

## జూన్ 2న సామూహిక 'ఇందిరమ్మ' గృహ ప్రవేశాలు

**ఈ నెల 30 లోగా పనులు ప్రారంభించకుంటే మంజూరైన ఇళ్లు రద్దు ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలి: అధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశం**

**సిద్దిపేట, మే 21 వుదయం బ్యూరో)**

రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 2వ తేదీన ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా సామూహిక ఇందిరమ్మ గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. ఇందులో భాగంగా సిద్దిపేట జిల్లాలో నిర్మాణంలో ఉండి, స్లాబ్ లెవెల్‌లో ఉన్న ఇళ్లన్నింటినీ పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు.గురువారం సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ 15వ ఆర్థిక సంఘం నిధులు, నూతన ఘన వ్యర్థాల నిర్వహణ2026 తదితర అంశాలపై ఎంపీడీఓలు, ఎంపీఓలు, గృహనిర్మాణ, ఏపీఎం, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మండలాల వారీగా ఇళ్ల మంజూరు, మార్కింగ్, బేస్‌మెంట్, స్లాబ్, గోడల నిర్మాణం మరియు నిధుల చెల్లింపుల వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 30 లోగా పనులు మొదలు పెట్టాలి.. లేదంటే డిలీట్! ఇళ్లు మంజూరై, మార్కింగ్ పూర్తయినా పనులు ప్రారంభించని లబ్ధిదారులను మండల పరిషత్, గృహ నిర్మాణ ఇంజనీరింగ్ అధికారులు గ్రామాల్లో స్వయంగా కలిసి మాట్లాడాలన్నారు. ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ నెల 30వ తేదీ లోగా మార్కింగ్ పెండింగ్‌లో ఉన్న ఇళ్ల పనులను ప్రారంభించాలని, లేనియెడల వాటిని నిబంధనల ప్రకారం రద్దు (డిలీట్) చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. కొత్త సర్పంచ్‌లను భాగస్వామ్యం చేయాలి ఉపాధి హామీ నిధుల కింద మంజూరైన గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాల ప్రహరీ గోడలు, సిసి రోడ్లు, డ్రైనేజీలు, మహిళా సమాఖ్య భవనాలు, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ భవనాల నిర్మాణానికి కాంట్రాక్టర్లు ముందుకు రాని పక్షంలో, కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లతో సమావేశం ఏర్పాటు చేసి పనులు మొదలయ్యేలా చూడాలని ఎంపీడీఓలు, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. చేసిన పనికి ప్రతిరోజూ ఎఫ్‌టీఓ జనరేట్ చేయాలని, జూన్ 15లోగా ఈ పనులన్నీ పూర్తి కావాలని గడువు విధించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సబ్ సెంటర్ల మేజర్, మైనర్ రిపేర్లను సైతం వెంటనే పూర్తి చేయాలన్నారు. ఉదయం 7 గంటలకే ఉపాధి పనుల పర్యవేక్షణ జిల్లాలో ప్రస్తుతం ఉపాధి హామీ కింద రోజువారీ కూలీల సంఖ్య 53 వేలుగా ఉందని, ఈ సంఖ్యను మరింత పెంచాలని కలెక్టర్ సూచించారు. లేబర్ సంఖ్య పెరిగితేనే మెటీరియల్ కాంపోనెంట్



కింద చేపట్టే అభివృద్ధి పనులు పెరుగుతాయన్నారు. ప్రతి గ్రామానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేయాల సంఘాల మహిళలతో సమావేశమై ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. కేవలం రోడ్ల వెంబడే కాకుండా, ఎక్కువ సంవత్సరాలు మనుగడ సాగించేలా అనువైన స్థలాలను (సైట్‌లను) ముందుగానే గుర్తించాలని ఎంపీడీఓలను ఆదేశించారు. చేయూత పెన్షన్లకు సంబంధించిన 'ఫేస్ రికగ్నిషన్' (ముఖ గుర్తింపు) ప్రక్రియను వేగవంతం చేయాలి. లబ్ధిదారులు మరణించిన కేసుల్లో (డెత్ కేస్) తప్పనిసరిగా మరణ ధృవీకరణ పత్రాలను సేకరించాలి. నూతన ఘన వ్యర్థాల నిర్వహణ2026 కు సంబంధించిన నిధులను ప్రాధాన్యత క్రమం ప్రకారం, సర్పంచ్ జనరల్ బాడీ నేతృత్వంలోని తీర్మానానికి లోబడి వినియోగించుకోవాలి. పంచాయతీరాజ్ కమిషనర్ ఇచ్చిన నియమావళిని గ్రామాల్లో పగడ్బందీగా అమలు చేయాలి.

ఈ సమీక్షా సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ రమేష్, డీఆర్‌డీఓ జయదేవ్ ఆర్య, డీపీఓ రవీందర్, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ మరియు వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## వైష్ణవి హత్య కేసులో సంచలన మలుపు.. తెరపైకి కొత్తకోణం!

**జడ్చర్ల, (వుదయం ప్రతినిధి)**





జడ్చర్ల పట్టణానికి చెందిన వైష్ణవి (23)ని హైదరాబాద్‌కు చెందిన మణితేజ గొంతుకోసి హత్య చేయగా.. స్థానికుల దాడిలో మృతిచెందాడు. అయితే నిందితుడు రెండు హత్యాయత్నం కేసులో జైలుకెళ్లాడు. ఈ నెల 16న ఘటన చోటు చేసుకోగా.. పోలీసుల విచారణలో కొత్త కోణం వెలుగు చూసింది. హైదరాబాద్ ఉప్పల్ ప్రాంతంలో ల్యాండ్రీ షాపు నిర్వహించే తన్నీరు మణితేజ(28) తన దుకాణంలో పార్ట్‌నర్‌గా ఉన్న వ్యక్తితో వ్యాపారంలో విభేదాలు రావడంతో అతడిపై పెట్రోలు పోసి నిప్పంటించేందుకు యత్నించాడు. ఈ కేసులో జైలుకు వెళ్లి రెండు వారాల కిందటే బయటకు వచ్చాడు. జడ్చర్ల నిమ్మబావిగడ్డ ఎర్రసత్యం కాలనీకి చెందిన వైష్ణవి గతంలో హైదరాబాద్‌లో ఉద్యోగం చేసే సమయంలో మణితేజ ఆమెకు పరిచయమయ్యాడు. వారి మధ్య ఫోన్ సంభాషణలు నడిచినట్లు పోలీసుల విచారణలో తేలింది. యువతికి పోలేపల్లి సెజ్‌లోని ఓ కార్పొరేట్ పాఠశాలలో ఉద్యోగం రావడంతో జడ్చర్లకు వచ్చేసింది. ఈ క్రమంలో ఆమెకు పెళ్లి చూపులయ్యాయి.మణితేజ ఆమెకు తరచూ ఫోన్ చేస్తూ బెదిరింపులకు పాల్పడేవాడు.


ఆమె వివరాలు తెలుసుకున్న నిందితుడు ఈ నెల 16న జడ్చర్లకు వచ్చాడు. ఆమె పాఠశాలలో విధులు ముగించుకొని ఇంటికి వెళ్తుండగా.. గొంతు కోసి హత్య చేశాడు. ఆగ్రహించిన స్థానికులు అతడిని కట్టేసి బండరాళ్లతో కొట్టంతో తీవ్రంగా గాయపడ్డాడు. మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

ఈ ఘటనపై కేసులు నమోదు చేసి పోలీసులు విచారణ చేపట్టగా.. నిందితుడి మానసిక స్థితి సరిగా లేకపోవడం వల్లే హత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది.

మణితేజ గురించి వైష్ణవి కుటుంబ సభ్యులకు ఏ విషయం తెలియదు. అతడి మానసిక స్థితి, వ్యవహార శైలి తెలియక వైష్ణవి సైతం ముందుజాగ్రత్త పడకపోవడంతో ముప్పు మృత్యురూపంలో ముంచుకొచ్చింది.

## రాజీవ్ గాంధీ అందించిన సేవలు చిరస్మరణీయం

**మక్తల్: (వుదయం ప్రతినిధి)**



మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి నేడు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మంత్రి వాకిటి శ్రీహరి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఆధునిక భారత నిర్మాణంలో రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. దేశంలో సమాచార సాంకేతిక రంగానికి బలమైన పునాదులు వేసి, యువతకు నూతన అవకాశాల దారులు తెరిచిన మహానేత అని మంత్రి కొనియాడారు. కంప్యూటర్ విప్లవం, టెలి కమ్యూనికేషన్ రంగ అభివృద్ధి, పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం వంటి కీలక సంస్క చేయాలన్న రాజీవ్ గాంధీ ఆశయాలను కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం కూడా అభివృద్ధి, డిజిటల్ పురోగతి, క్రీడలు, ఉపాధి అవకాశాల కల్పనకు కట్టుబడి పనిచేస్తోందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**వెల్దండ మే 21 (వు దయం)**



దివంగత భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ, వర్ధంతి వేడుకలు బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర భూపతిరెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి మోతిలాల్ నాయక్, గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ, వెంకటయ్య గౌడ్, ఉప సర్పంచ్ శీను, పర్వత రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, మట్ట భరత్ గౌడ్, గ్రామ వార్డు సభ్యులు కిష్టాల్, ముదిగొండ రమేష్, టౌన్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జంగిలి ఆనంద్ రాజ్, నారాయణపూర్ సర్పంచ్ తారా సింగ్ మాజీ సర్పంచ్ పంతులు నాయక్, రఘునాయక్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతిని నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాగుబోతుల రోడ్డుకే టాప్ ప్రాధాన్యం..!



**రద్దీ రహదారులు వదిలేసి.. కృష్ణా రోడ్డుపైనే కోట్ల పనులా? ఉపాధి కోల్పోయిన చిరు వ్యాపారులు.. అధికారుల తీరుపై ప్రజల్లో ఆగ్రహం**

**గద్వాల మే 21 (వుదయం ప్రతినిధి)**

గులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల పట్టణ ప్రజలు నిత్యం ట్రాఫిక్‌తో నరకం చూస్తున్న రహదారులను పక్కన పెట్టి పెద్దగా రాకపోకలు కూడా లేని కృష్ణా రోడ్డును విస్తరించడంపై గద్వాలలో తీవ్ర చర్చ జరుగుతోంది. గద్వాల నుంచి కృష్ణా నదికి వెళ్లే ఈ రహదారి ప్రధానంగా వాకింగ్, సాయంత్రం విహారం,యువత బైక్ రైడిం గ్‌లకే ఉపయోగపడుతుందని స్థానికులు చెబుతున్నారు. అలాంటి రోడ్డును 50 అడుగుల విస్తరణ పేరుతో అభివృద్ధి చేయడంపై ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇక పట్టణంలోని గద్వాల రాయచూర్, గద్వాల ఐజ రహదారులు మాత్రం రోజూ ట్రాఫిక్‌తో కిక్కిరిసిపోతు న్నాయి. ఇరుకు రోడ్ల కారణంగా ప్రజలు, వ్యాపారులు వాహనదారులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నా ఆసమస్యలను పట్టిం చుకోకుండా కృష్ణా రోడ్డుపైనే ప్రత్యేక శ్రద్ధ చూపడంపై ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.దుకాణాలు తొలగింపు.. స్తంభాలు యథాతథం!రోడ్డు విస్తరణ పేరుతో చిన్న దుకాణాలు, బండ్ల వ్యాపారులను తొలగించిన అధికారులు.. రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను మాత్రం అలాగే వదిలేయడంపై విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. మా బతుకుదెరువు తీసేసే ముందు కనీసం మౌలిక వసతులు సరిచూడాల్సింది అంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముందుగా డ్రైనేజీ.. తర్వాత రోడ్డు కదా?రోడ్డు పక్కనే ఇప్పటికే డ్రైనేజీ వ్యవస్థ ఉండటంతో ముందుగా డ్రైనేజీ మార్పులు, విద్యుత్ స్తంభాల తొలగింపు చేపట్టాల్సిం దని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. ఆ పనులు పూర్తయ్యాకే రహదారి విస్తరణ చేస్తే బాగుండేదని అంటున్నారు.పెద్ద రోడ్డు.. రేసింగ్‌లకు అడ్డా?ఇప్పటికే యువత చిన్న రోడ్లపైనే బైక్ రేసింగ్ చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తుం డగా ఇప్పుడు విశాలమైన రహదారి రావడంతో మరింత ప్రమాదకర పరిస్థితులు తలెత్తే అవకాశముందని పట్టణవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు."కృష్ణా రోడ్డుకే ఎందుకింత ప్రేమ?"పట్టణంలో అసలు అభివృద్ధి అవసరమైన రహదారులు ఉండగానే.. కృష్ణా రోడ్డుకే ఎందుకింత ప్రాధాన్యం ఇస్తున్నారన్నది ప్రజలకు అర్థంకాని ప్రశ్నగా మారింది. "ఊరికి చేసిన సేవ.. శవానికి చేసిన సింగారం" అన్నట్లుగా కాకుండా, ప్రజలకు ఉపయోగపడే పనులపైనే దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# నిల్వ ఉన్న మక్కలను వెంటనే కొనుగోలు చేయాలి

**తరుగు పేరుతో రైతులను మోసం చేస్తోంది ప్రభుత్వం సీపీఎం నేత సాగర్ గన్నీ బ్యాగులు, లారీలు ఏర్పాటు చేసి ధాన్యం తరలించాలని డిమాండ్**

**నాగర్ కర్నూల్, మే 21 (వుదయం ప్రతినిధి)**



మార్కెట్ యార్డులో నిల్వ ఉన్న మొక్కజొన్నలను వెంటనే కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డును బుధవారం సీపీఎం బృందంతో కలిసి సందర్శించిన ఆయన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మూడు నెలల ముందే నివేదిక ఇచ్చినా నిర్లక్ష్యం జిల్లాలో 2,05,935 ఎకరాల్లో మొక్కజొన్న సాగైందని, దిగుబడిపై మూడు నెలల క్రితమే వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలకు నివేదిక ఇచ్చినా అధికారులు ముందుచూపు లేకుండా వ్యవహరించారని సాగర్ విమర్శించారు. కొనుగోళ్లు ప్రారంభమై నెల 15 రోజులైనా కేంద్రాల్లోనే మక్కలు నిల్వ ఉన్నాయని, అకాల వర్షాలకు రైతులు రాత్రింబవళ్లు కాపలా కాయాల్సి వస్తోందన్నారు.తరుగు పేరుతో మోసం ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2400 ఉండగా బ్యాగులు లేవని, లారీలు లేవని సాకులు చెప్పి కొనుగోలు చేయకపోవడంతో రైతులు మధ్య దళారులకు రూ.1600కే అమ్మి నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరుగు పేరుతో రైతులను ప్రభుత్వం మోసం చేస్తోందని ఆయన ఆరోపించారు. దళారులు అదే ధాన్యాన్ని ప్రభుత్వానికి రూ.2400కు అమ్మి లాభపడుతున్నారని మండిపడ్డారు.35 లక్షల బ్యాగులకు 20 లక్షలే జిల్లాకు దాదాపు 35 లక్షల గన్నీ బ్యాగులు అవసరం కాగా ఇప్పటివరకు 20 లక్షల బ్యాగులే సమకూర్చారని, అందులోనూ 30 శాతం బ్యాగులు పలుకుబడి ఉన్న రైతులకు ఇచ్చారని తెలిపారు. హమాలీల కొరతతో, లారీలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే అన్నీ ఏర్పాటు చేసి ధాన్యం తరలించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ రైతు సమస్యల పరిష్కారంలో విఫలమైందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాలు పెంచి నిల్వ ఉన్న ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు, కార్యదర్శివర్గ సభ్యులు ఆర్. శ్రీనివాసులు, కందికొండ గీత, దేశ్య నాయక్, జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య, కొంపల్లి అశోక్, తారా సింగ్, హనుమంతు, మధు, వెంకటేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రాణాలకు జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక**

**నారాయణపేట మే21 (వుదయం ప్రతినిధి)**



నారాయణ పేట జిల్లా కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో ఈ నెల 22 న ఉదయం 9:30 గంటలకు నిర్వహించే జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్యశాఖ, పాడి పరిశ్రమ అభివృద్ధి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరవుతున్నారనీ జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక తెలిపారు. జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# అధికారులు నిబద్ధతతో పనిచేయాలి

**గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల మే 21 (వుదయం ప్రతినిధి)**



గ్రామ పంచాయతీల అభివృద్ధికి సంబంధిత అధికారులు నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.చేయూత పథకంకు సంబంధించి గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లాలోని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయితీ కార్యదర్శులు, వార్డ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామ పంచాయితీ కార్యదర్శులు తమ గ్రామాలకు సరిగ్గా వెళ్లకుండా ఫేక్ హాజరు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. ప్రతి మంగళవారం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించాలని, ప్రతి శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తనిఖీ చేయాలని ఆదేశించిన ప్పటికీ సరిగ్గా అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో నిరక్షరాస్యులైన ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలు వర్తించేందుకు పంచాయతీ కార్యదర్శులు సహకరించాలన్నారు. సర్పంచులకు, సెక్రటరీలకు తెలియకుండా గ్రామాల్లో బాల్యవివాహాలు జరగవని, ఇలాంటి వివాహాలను ఆపేందుకు నిర్లక్ష్యం వహించే అధికారులపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి నెల రెండో మంగళవారం విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించా లన్నారు. జిల్లాలో పోక్సో కేసులు పెరుగుతున్నాయని చిన్నారులపై అఘాయిత్యాలను నిర్మూలించేందుకు కృషి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం కావడానికి తమ వంతుగా సహకరించాలని సూచించారు. జూన్ 25వ తేదీలోగా ప్రభుత్వ పాఠశాలలలో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కావాలని ఆదేశించారు. మున్సిపాలిటీ లలో విధులు నిర్వహించే వార్డు అధికారులు కూడా తమ ప్రాంతంలోని ప్రజల ఇబ్బందులను తెలుసుకుంటూ పరిష్కరించేందుకు తమ వంతుగా కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ఉత్తమ సేవలు అందించే గ్రామపంచాయతీ కార్యదర్శులకు, సంబంధిత సర్పంచులకు జూన్ రెండున తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రకటించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఆర్డిఓ ముషాహిదా బేగం, ఇతర అధికారులు, శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలపై పర్యవేక్షణ అవసరం



**గూగుల్ మీట్ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల మే 21 (వుదయం ప్రతినిధి)**

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ప్రత్యేక అధికారులుగా నియమింపబడ్డ వారందరూ నిరంతరం పర్యవేక్షణ చేస్తూ కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి మొక్కజొన్న కొనుగోలు, ఇతర అంశాలపై సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ లో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. గద్వాల, ఐజ, క్యాతురు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద పెద్ద మొత్తంలో నిల్వలు ఉండడంతో అదనపు లారీలను ఏర్పాటు చేసి ఈ నెల 26వ తేదీ లోగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఆయా కొనుగోలు కేంద్రాలకు సంబంధించి గోదాముల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలోనూ సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని ఈనెల 26వ తేదీలోగా కొనుగోలు ప్రక్రియ పూర్తి అయ్యేలా వేగవంతం చేయాలన్నారు. తహసిల్దారులు పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించుకొని జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ కూడా వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈనెల 22న నిర్వహించే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంను విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, ఆర్డిఓ శ్రీనివాసరావు, మార్క్ఫెడ్ డిఎం చంద్రమౌళి, డిటీఓ టీవీ రావు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రాజకీయ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలి



**రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**

**నాగర్ కర్నూల్ మే 21 (వుదయం ప్రతినిధి)**

ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమంలో భాగంగా ప్రతి రాజకీయ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లను నియమించి బూత్ లెవల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సూచించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జూన్ 15 నుంచి చేపట్టానున్న ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం నిర్వహణపై భారత ఎన్నికల సంఘం లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) షెడ్యూల్ను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరంగా తెలియజేశారు. షెడ్యూల్ ప్రకారం జూన్ 15 నుండి 24 వరకు సన్నాహక కార్యక్రమాలు, బూత్ల మ్యాపింగ్, బీఎల్ ఓలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి ఓటర్ల వివరాలను ధృవీకరించనున్నట్లు చెప్పారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్ మరియు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు, అనంతరం సెప్టెంబర్ 28 వరకు సెప్టెంబర్ వాటి పరిష్కారం చేపట్టి అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ప్రతి రాజకీయ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లను నియమించి బూత్ లెవల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇంటింటి సర్వే, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన మరియు డూప్లికేట్ ఓటర్ల తొలగింపు, చిరునామా మార్పులు వంటి కార్యక్రమాల్లో రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో కొల్లాపూర్ ఆర్డీఓ బన్సీలాల్ , కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవి కుమార్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఆధునిక భారత నిర్మాత స్వర్గీయ రాజీవ్ గాంధీ

**టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి. వుదయం**



భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి పట్టణంలోని రాజీవ్ పార్కులో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఆధునిక భారత నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని, యువతకు అవకాశాలు కల్పించడంలో, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ , సాంకేతిక రంగ అభివృద్ధికి పునాది వేయడంలో రాజీవ్ గాంధీ చేసిన. కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన సేవలు. తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. అనంతరం సంగారెడ్డి ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రి లో నిర్మలా జగ్గారెడ్డి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, ధైర్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్, సి డి సి చైర్మన్ గడిలా రామ్ రెడ్డి,సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కూన సంతోష్, ప్రభు గౌడ్ , కౌన్సిలర్లు తోపాజి వీణ హరీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ..



**మెదక్ జిల్లా వుదయం ప్రతినిధి**

నిజాంపేట మండల పరిధిలోని కాసింపూర్ తండా గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ రామచందర్ నాయక్ ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత విజృంభించడంతో ఉపాధి హామీ కూలీలకు ఉపశమనం కోసం 100 మజ్జిగ ప్యాకెట్లను అందించామన్నారు.

ఉపాధి హామీ కూలీలు ఎండ తీవ్రతకు జాగ్రత్తలు తీసుకోవాలని ఉదయం పూటనే పనులు ముగించుకొని త్వరగా ఇళ్లల్లోకి వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రమేష్, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, వార్డు సభ్యులు రాజు,జ్యోతి, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

**జూలై 31 వరకు ఆన్‌లైన్‌లో గడువు: సిద్దిపేట జిల్లా సంక్షేమ అధికారి చ. శారద**

**సిద్దిపేట, మే 21 (వుదయం బ్యూరో)**

వివిధ రంగాలలో అసాధారణ ప్రతిభ కనబరిచిన బాలబాలికలకు అందించే ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ (బాలల అవార్డు) 2026 కొరకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిద్దిపేట జిల్లా సంక్షేమ అధికారి శారద ఒక ప్రకటనలో తెలిపారు. సిద్దిపేట జిల్లా పరిధిలో సాంస్కృతిక కళలు, క్రీడలు, సమాజ సేవ, పాండిత్యం, సాహస రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాలలు సంబంధిత సపోర్టింగ్ డాక్యుమెంట్లతో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. జూలై 31 నాటికి 5 నుండి 18 సంవత్సరాల లోపు వయస్సు గల బాలబాలికలు ఈ అవార్డుకు అర్హులు. ఈ దరఖాస్తులను కేవలం ఆన్‌లైన్ ద్వారా మాత్రమే స్వీకరిస్తారు. అర్హులైన అభ్యర్థులు 31 జూలై 2026 లోగా తమ దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుంది. అర్హతలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం కేంద్ర ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ https://awards.gov.in/Home/AwardLibrary లో పరిశీలించవచ్చు. మరిన్ని వివరాలు లేదా సందేహాల కొరకు సిద్దిపేట సమగ్ర జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్ కాంప్లెక్స్), దుద్దిల్ల లోని రెండవ అంతస్తులో గల రూమ్ నెంబర్: S 28 లోని 'జిల్లా బాలల పరిరక్షణ విభాగాన్ని సంప్రదించాలని లేదా ఫోన్ నెంబర్: 9494996177 లో సంప్రదించవచ్చని జిల్లా సంక్షేమ అధికారి చ. శారద ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వృద్ధురాలిని బురిడీ కొట్టించి చైన్ స్నాచింగ్.. 90 నిమిషాల్లోనే దొంగను పట్టిన పోలీసులు!

**సిద్దిపేట/హుస్నాబాద్, మే 21 (వుదయం ప్రతినిధి)**



వృద్ధురాలి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, పింఛను ఇప్పిస్తానని నమ్మబలికి ఆమె మెడలోని బంగారు గొలుసును దొంగిలించిన నిందితుడిని హుస్నాబాద్ మరియు నేర పరిశోధన విభాగం (సిసిఎస్) పోలీసులు కేవలం ఒకటిన్నర గంటల వ్యవధిలోనే చాకచక్యంగా పట్టుకున్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పోలీసుల కథనం ప్రకారం... అల్లెపు కృష్ణ అనే వ్యక్తి అయిలేని లక్ష్మీ (76) అనే వృద్ధురాలిని సమీపించి, ఆమెకు నెలకు రూ. 4,000 పింఛను ఇప్పిస్తానని నమ్మించాడు. స్థానిక గాయత్రి బ్యాంకులో వరుసలో ఎంతమంది ఉన్నారో చూసి వస్తానని చెప్పి నమ్మబలికాడు. అనంతరం బ్యాంకు వద్దకు వెళ్లి వచ్చి.. లోపల ఒక వ్యక్తికి తులనాత్మక ఫోటో కోసం పుస్తెలతాడు కావాలని, కాసేపు ఇస్తే ఫోటో దిగిన వెంటనే తెచ్చిస్తానని మాయమాటలు చెప్పాడు. ఆ మాటలు నమ్మిన వృద్ధురాలి మెడలో నుంచి దాదాపు రెండున్నర తులాల బంగారు గొలుసును తీసుకుని నిందితుడు క్షణాల్లో పరారయ్యాడు నిఘా కెమెరా ఫుటేజ్ ఆధారంగా వేట.. బాధితురాలు ఇచ్చిన సమాచారం మేరకు హుస్నాబాద్ పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. ఘటనా స్థలానికి స్థానిక ఉప రక్షక భట అధికారి (ఎస్ఐ) లక్ష్మారెడ్డి, కానిస్టేబుల్ నరేష్ చేరుకొని అక్కడి నిఘా (సీసీ) కెమెరాల దృశ్యాలను (ఫుటేజ్‌ను) పరిశీలించి నిందితుడి రూపురేఖలను గుర్తించారు. వెంటనే నేర పరిశోధన విభాగం (సిసిఎస్) ఇన్స్‌పెక్టర్ పెండ్యాల దేవేందర్ మరియు వారి బృందం రంగంలోకి దిగి, ఆ దృశ్యాలను విశ్లేషించారు. దొంగతనం జరిగిన కేవలం 90 నిమిషాల వ్యవధిలోనే హుస్నాబాద్ బస్సు నిలయం (బస్టాండ్) వద్ద నిందితుడైన అల్లెపు కృష్ణను పోలీసులు విజయవంతంగా అదుపులోకి తీసుకున్నారు. రక్షక భట సిబ్బందికి సీపీ అభినందనలు:హుస్నాబాద్ సహాయ పోలీస్ కమిషనర్ (ఏసీపీ) ఎస్. సదానందం పర్యవేక్షణలో అత్యంత వేగంగా ఈ కేసును ఛేదించి నిందితుడిని పట్టుకున్న నేర పరిశోధన విభాగం ఇన్స్‌పెక్టర్లు పెండ్యాల దేవేందర్, రవీందర్, సబ్ ఇన్స్‌పెక్టర్ తిరుపతి, హుస్నాబాద్ సబ్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మారెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు యాదగిరి, నగేష్ మరియు కానిస్టేబుల్ నరేష్‌లను సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కేసును బట్టి సమాజంలో నిఘా (సీసీ) కెమెరాల ప్రాముఖ్యత ఎంతగా ఉందో అర్థమవుతుందని హుస్నాబాద్ ఏసీపీ సదానందం పేర్కొన్నారు. నేరాల నియంత్రణకు, నిందితులను త్వరగా పట్టుకోవడానికి ఈ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని, కావున ప్రజలందరూ తమ ఇళ్లు, వ్యాపార సముదాయాల వద్ద నిఘా కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్‌పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం



**సంగారెడ్డి వుదయం**


జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేయడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.ప్రజలకు కార్యక్రమంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తూ ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని సూచించారు.

ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనేలా రాజకీయ పార్టీలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు ముందుకు రావాలి



**జాతీయ హరిత దళం జిల్లా కోఆర్డినేటర్ భాను ప్రకాష్**

**నారాయణపేట టౌన్ మే21 (వుదయం ప్రతినిధి)**

పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు ముందుకు రావాలని జాతీయ హరిత దళం జిల్లా కోఆర్డినేటర్ భాను ప్రకాష్ అన్నారు. సమ్మర్ క్యాంపులో జాతీయ హరిత దళం నారాయణపేట జిల్లా ఆధ్వర్యంలో పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నపొర్ల లో పర్యావరణ విద్యపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పర్యావరణ విద్యపై అవగాహన చిత్రలేఖన పాటల పోటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాతీయ హరిత దళం జిల్లా కోఆర్డినేటర్ హెచ్ భాను ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలి భూమిపై ఎన్నో రకమైనటువంటి కాలుష్యాలు ఉంటాయి . వాటిలో వాయు కాలుష్యం వల్ల ప్రజలకు అస్తమా ఊపిరితిత్తులు డం అడవులను నరికి వేయడం వల్ల వర్షాలు తగ్గి మానవులకు జంతువులకు ఎంతో నష్టం ఏర్పడుతుందని అన్నారు. సింగిల్ కవర్లు ప్లాస్టిక్ బాటిల్ వల్ల భూమిలో 400వందల సంవత్సరాలు కరగకుండా ఉండడం వల్ల జంతువులు చనిపోతాయని గ్లోబల్ వార్నింగ్ వార్మింగ్ వల్ల భూమి వేడెక్కడం జరుగుతుందని విద్యార్థులకు సూచించారు. మనమందరము ప్రతి ఇంటికి చెట్టు నాటి సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. చిత్రలేఖ పోటీలలో ప్రథమ బహుమతి ఎం కీర్తన ,ద్వితీయ బహుమతి జి దివ్య, తృతీయ బహుమతి లక్ష్మి గెలుపొందగావారికి బహుమతులు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సమ్మర్ క్యాంప్ ఇంచార్జ్ తిరుపతి నాయక్, డ్రాయింగ్ మాస్టర్ లక్ష్మణ్, సమ్మర్ క్యాంప్ వాలంటరీస్ రాజ్ కుమార్ ,మారుతి ,అంబాదాస్, విద్యార్థులు పాల్గొన్నారు

# కుకునూర్ పల్లిలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**కుకునూర్ పల్లి, : వుదయం**

సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విరూపాక శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విరూపాక శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ సమాచార, సాంకేతిక రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన ఘనత, కీర్తి రాజీవ్ గాంధీకే దక్కుతుందని కొనియాడారు. ఆధునిక భారతదేశ నిర్మాణానికి ఆయన వేసిన పునాదులను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు ఇండ్ల కనకయ్య ముదిరాజ్, కందూరి ఐలయ్య లకుడారం, పిఏసీఎస్ డైరెక్టర్ నర్సింహా చారి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి జన్మదిన వేడుకలు


**కల్వకుర్తి మే 21 (వు దయం)**

బారాస సీనియర్ నేత రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి జన్మ దిన వేడుకలు బుధవారం నియోజక వర్గంలో ఘనంగా నిర్వహించారు కడ్తాల్, ఆమనగల్, వెల్దండ, తలకొండపల్లి, మాడుగుల, కల్వకుర్తి, మండల కేంద్రాల్లో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ర్యాలీతో వెళ్లి గోలి శ్రీనివాస్ రెడ్డికి స్వాగతం పలికి ఆయన చేత కేక్ కట్ చేయించి తినిపించి శాలువాలు పూలమాలల తో ఘనంగా సన్మానించారు ప్రధాన రహదారి కూడా పెద్ద ఎత్తున ఫ్లెక్సీ డు ఏర్పాటు చేశారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పుట్ట రామిరెడ్డి,,

వెంకటయ్య గౌడ్ ఐజాక్, జంగిలి నిరంజన్, జోగయ్య, జంగిలి ఆనంద్, జంగిల్యాదగిరి, శేఖర్, నాగుల్ నాయక్, కొండల్ యాదవ్, నరసింహ ముదిరాజ్ భీమయ్య గౌడ్, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# చక్కని ఆరోగ్యం

## బాలింతలూ.. వీటిని అశ్రద్ధ చేయద్దట!



ప్రసవానంతరం మహిళల శరీరంలో ఎన్నో మార్పులు చోటుచేసుకుంటాయి. బరువు తగ్గడం/పెరగడం, జుట్టు రాలిపోవడం, మూడ్‌స్వింగ్స్.. వంటివి చాలామందిలో కనిపించడం సహజం. అయితే వీటి మాదిరిగానే కొన్ని ఇతర లక్షణాలు, సమస్యల్ని సర్వసాధారణమే అనుకొని నిర్లక్ష్యం చేస్తుంటారు కొందరు. ఇది దీర్ఘ కాలంలో ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని చెబుతున్నారు నిపుణులు. అందుకే బాలింతల్లో ఈ లక్షణాలు, సమస్యలు కనిపిస్తే అశ్రద్ధ చేయద్దని, వెంటనే వైద్యుల్ని సంప్రదించాలని సూచిస్తున్నారు. ఇంతకీ ఏంటా సమస్యలు? తెలుసుకుందాం రండి..

బిడ్డకు జన్మనిచ్చే క్రమంలో శరీరం శక్తిని కోల్పోయి నీరసించిపోతుంది. ఆ తర్వాతా ఐదారు వారాల పాటు ఈ నీరసం, అలసట ఇలాగే కొనసాగుతుంటుంది. ప్రసవానంతరం తీసుకునే ఆహారం, విశ్రాంతితో ఈ సమస్య క్రమంగా దూరమవుతుంది. కానీ కొంతమందిలో ఈ లక్షణాలు వారాల తరబడి అలాగే వేధిస్తుంటాయి. అయితే ప్రసవం తర్వాత ఆరు వారాలు దాటినా, చక్కగా విశ్రాంతి తీసుకున్నా.. శరీరంలో అలసట, నీరసం కనిపిస్తే.. అది రక్తహీనత, థైరాయిడ్, విటమిన్ లోపం వల్ల అయి ఉండచ్చంటున్నారు నిపుణులు. అందుకే దీన్ని నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్‌ని సంప్రదించి తగిన చికిత్స తీసుకుంటే.. ఇటు తల్లికి, అటు పాలు తాగే బిడ్డకూ మంచిదని చెబుతున్నారు. అది సుఖ ప్రసవమైనా, సిజేరియన్ అయినా.. డెలివరీ తర్వాత బ్లీడింగ్ అవడమూ సహజమే! అయితే క్రమంగా తగ్గుతూ కొన్ని వారాల తర్వాత ఆగిపోతుంది. అయితే కొంత మందిలో ఇది వారాల తరబడి కొనసాగుతూనే ఉంటుంది. మరికొందరిలో గడ్డల మాదిరిగా రక్తస్రావం అవుతుంటుంది. ఈ లక్షణాలు గమనిస్తే నిర్లక్ష్యం చేయద్దంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ఆరు వారాల తర్వాత కూడా బ్లీడింగ్, స్పాటింగ్ కనిపిస్తే.. అది ఇన్ఫెక్షన్, హార్మోన్ల అసమతుల్యత.. వంటి సమస్యలకు సూచన కావచ్చంటున్నారు. కాబట్టి వైద్యులను సంప్రదించి.. అసలు సమస్యేంటో తెలుసుకొని త్వరితగతిన చికిత్స తీసుకోవడం మంచిదని చెబుతున్నారు. ప్రసవానంతరం కొంతమందిలో మూత్ర విసర్జన చేస్తున్నప్పుడు మంట రావడం, మూత్రనాళ సంబంధిత ఇన్ఫెక్షన్లు సహజమే! అయితే కోలుకునే కొద్దీ ఇవి తగ్గిపోవడానికి బదులు తీవ్రమవుతుంటాయి. సుదీర్ఘ ప్రసవం, ఈ సమయంలో ఉపయోగించే క్యాథెటర్ వల్ల మూత్రాశయానికి గాయమవడం.. వంటివీ మూత్ర విసర్జన సమయంలో మంట తగ్గకపోవడానికి కారణాలే అంటున్నారు నిపుణులు. కాబట్టి రోజులు గడిచే కొద్దీ మంట తీవ్రమైతే డాక్టర్‌ని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలంటున్నారు. అలాగే కొంతమందిలో ప్రసవం తర్వాత తుమ్మినా, దగ్గినా మూత్రం పడుతుంటుంది. డెలివరీ సమయంలో కటి వలయపు కండరాలు బలహీన పడడం వల్ల ఇలా జరుగుతుంటుందట. ఈ సమస్యను దూరం చేసుకోవాలంటే.. కటి వలయపు కండరాల్ని తిరిగి దృఢంగా చేసుకోవడం ముఖ్యం. ఇందుకోసం డాక్టర్ సమక్షంలో ఫిజియోథెరపీ తీసుకోవడం మేలంటున్నారు నిపుణులు. డెలివరీ తర్వాత ఒంటి నొప్పులూ సహజమే! అయితే కోలుకునే కొద్దీ ఇవి తగ్గిపోతుంటాయి. అలా తగ్గకుండా నెలల తరబడి నడుం నొప్పి, కీళ్ల నొప్పులు, కటి భాగంలో నొప్పి కొనసాగితే అలర్ట్ అవ్వాలంటున్నారు నిపుణులు. ప్రసవం వల్ల కోర్ కండరాలు బలహీనపడడం, కటి భాగంపై పడే ఒత్తిడి, బిడ్డకు పాలిచ్చే సమయంలో సరైన భంగిమలో కూర్చోకపోవడం.. వంటివి ఈ నొప్పులు దీర్ఘ కాలం పాటు కొనసాగడానికి కారణమవుతాయట! అందుకే ఆలస్యం చేయకుండా డాక్టర్‌ని సంప్రదించి ఫిజియోథెరపీ, ఇతర చికిత్సలు తీసుకోవడం మేలంటున్నారు. ఇక వక్షోజాల్లో నొప్పికి వాటిలో ఏర్పడే పాల గడ్డలు కారణమంటున్నారు. కాబట్టి నిర్ణీత వ్యవధుల్లో బిడ్డకు పాలివ్వడం వల్ల ఇవి ఏర్పడకుండా జాగ్రత్త పడచ్చు.. లేదంటే డాక్టర్ సలహా మేరకు తక్షణ ఉపశమనం పొందే చిట్కాల్ని పాటించచ్చు. ప్రసవం తర్వాత హార్మోన్ల స్థాయుల్లో హెచ్చుతగ్గుల వల్ల మూడ్‌స్వింగ్స్ సహజమే! ఫలితంగా కోపం, చిరాకు, డల్‌గా అనిపించడం.. వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే రోజులు గడిచే కొద్దీ ఇవి దూరమవుతుంటాయి.

## ‘కీరాదోస’తో.. ఆరోగ్యం!

మండే ఎండలో శరీరానికి చలువనిచ్చేలా ఏదైనా తింటే బాగుండనిపిస్తోందా? అయితే ఉందిగా కీరాదోస. ఎన్నో పోషకాలు నిండి ఉన్న ఈ దోసకాయ వల్ల పలు ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఎండాకాలంలో ఎక్కువగా లభ్యమయ్యే ఈ కీరా ఆరోగ్యానికే కాదు.. అందాన్ని పెంచడంలోనూ ముఖ్య పాత్ర పోషిస్తుందంటున్నారు నిపుణులు. అందుకే ఎండాకాలంలో దీన్ని నేరుగా తీసుకోవడంతో పాటు సలాడ్స్‌లోనూ ఉపయోగిస్తుంటారు. ఈ క్రమంలో కీరాదోసకాయ వల్ల ఆరోగ్యానికి ఇంకా ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో తెలుసుకుందాం రండి..



ఎండాకాలంలో శరీరంలోని నీరంతా చెమట రూపంలో బయటికి వెళ్లిపోతుంది. తద్వారా శరీరం శక్తిని కోల్పోతుంది. కాబట్టి కోల్పోయిన నీటితో పాటు శక్తిని తిరిగి పొందడానికి కీరాదోస బాగా ఉపయోగపడుతుందట. అలాగే ఇందులో ఉండే విటమిన్ ఎ, బి, సిలు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయట. నీటి శాతం ఎక్కువగా ఉండే పదార్థాల్లో కీరాదోస కూడా ఒకటి. దీన్ని తినడం వల్ల శరీరం కోల్పోయిన నీటిని తిరిగి పొందచ్చు. తద్వారా శరీరానికి చలువ కూడా చేస్తుంది. కళ్లు అలసిపోవడం, కళ్ల కింద క్యారీ బ్యాగ్స్.. వంటి సమస్యలతో బాధపడుతున్న వారు చల్లటి కీరాదోస ముక్కల్ని కళ్లపై కాసేపు పెట్టుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుందట. చర్మ ఆరోగ్యానికి మేలు చేసే పొటాషియం, మెగ్నీషియం, సిలికాన్.. వంటి ఖనిజాలు ఇందులో ఎక్కువ మొత్తంలో ఉంటాయి. కాబట్టి చర్మానికి సంబంధించిన రకరకాల బ్యూటీ ట్రీట్‌మెంట్లలో కీరాను ఉపయోగిస్తుంటారు. ఇందులో ఉండే సిలికా వల్ల జుట్టు, గోళ్లు దృఢంగా తయారవుతాయట. అలాగే ఇది చర్మానికి సహజసిద్ధమైన మాయిశ్చరైజర్‌గా కూడా పనిచేస్తుందని చెబుతున్నారు నిపుణులు. కీరాదోసకాయ రసాన్ని తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత అదుపులో ఉంటుందట. అందుకే జ్వరంతో బాధపడుతున్న వారికి దీన్ని ఎక్కువగా ఇస్తుంటారంటున్నారు నిపుణులు. ఇందులో ఉండే పీచు పదార్థం జీర్ణశక్తిని పెంచడంలో తోడ్పడుతుంది. అలాగే నోటి దుర్వాసనను పోగొట్టి తాజా శ్వాసను అందించడంలో కీరాదోస బాగా ఉపయోగపడుతుందట. కీరాలో ఎక్కువగా ఉండే విటమిన్ 'కె' మనం తీసుకున్న ఆహారం నుంచి శరీరం ఎక్కువ మొత్తంలో క్యాల్షియం గ్రహించేలా చేస్తుందట. తద్వారా ఎముకలు దృఢంగా తయారవుతాయని చెబుతున్నారు.

## ఇలా చేద్దాం...

కొంత మందికి చిన్నతనంలోనే ముఖంపై ముడతలు, గీతలు వస్తుంటాయి. దీంతో చిన్న వయస్సులోనే వృద్ధాప్య ఛాయలు కనిపిస్తాయి. మరి ఈ సమస్యను నివారించుకోడానికి పౌష్టికాహారం ఒక్కటే మార్గం అంటున్నారు నిపుణులు. టొమాటోలో ఉండే లైకోపీన్ సూర్యుడి నుంచి వెలువడే అతినీల లోహిత కిరణాల నుంచి చర్మానికి రక్షణ కల్పిస్తుంది. వీటిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల రక్తప్రసరణ మెరుగై చర్మానికి మెరుపు వస్తుంది. తేనెలో ఉండే ఔషధ గుణాలు చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో సహాయపడతాయి. అందుకే తేనెను ఆహారంలో భాగం చేసుకోవడంతో పాటు, పలు ఫేస్ ప్యాక్స్‌లోనూ వాడచ్చు. చర్మానికి ఉపయోగపడే బ్యాక్టీరియా పెరుగులో ఉంటుంది. దీనివల్ల చర్మం లోలోపలి నుంచి మెరుపు సంతరించుకుంటుంది. చర్మంపై వచ్చే అలర్జీ, దద్దుర్లను తగ్గించడంలోనూ పెరుగులో ఉండే ప్రొబయోటిక్స్ తోడ్పడతాయి. ఓట్స్, గోధుమ, బార్లీ.. వంటి వాటిని మనం రోజూ ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల చర్మంపై ముడతలు, గీతలు వంటి వృద్ధాప్య ఛాయలు దరిచేరకుండా జాగ్రత్త పడొచ్చంటున్నారు నిపుణులు. మన శరీరంలో ఎప్పటికప్పుడు కొత్త చర్మ కణాలు ఉత్పత్తి అయితే చర్మం తాజాగా, యవ్వనంగా కనిపిస్తుంది. అలాగే సరిపడినంత నీరు తాగాలి. చర్మం ముడతలు పడకుండా యవ్వనంగా కనిపించాలంటే మన శరీరంలో నీటిశాతం తగినంత ఉండాలి. కాబట్టి నీటి శాతం అధికంగా ఉండే పండ్లను తీసుకోవాలి. వీటితో పాటు యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే పండ్లు, కూరగాయలు ఎక్కువ మొత్తంలో తినడం అలవాటు చేసుకుంటే వృద్ధాప్య ఛాయలు రాకుండా నివారించుకోవచ్చు.



## చలువ చేసే కులిత్ కలాన్..



ఈ వేసవి దాహాన్ని తీర్చుకోవడానికి పండ్ల రసాలు, బార్లీ, మజ్జిగ, సబ్జా నీళ్లంటూ చాలానే పరిష్కారాలు వెతుక్కుంటాం. కానీ ఈసారి గోవా, మహారాష్ట్ర సమ్మర్ స్పెషల్ పానీయం ‘కులిత్ కలాన్’ ట్రై చేసి చూడండి. ఉలవలు, మజ్జిగ, కొన్ని పోపు దినుసులతో ప్రత్యేక పద్ధతిలో దీన్ని తయారుచేస్తారు. ఒకప్పుడు అక్కడ పెద్దవాళ్లు పాటించిన ‘కలాన్’ అనే ప్రత్యేక పద్ధతిలో దీన్ని తయారుచేయడం వల్ల వేడి చేసే గుణం తగ్గి వేసవిలో శరీర ఉష్ణోగ్రతల్ని సమతుల్యం చేస్తుందట. దీనికోసం రాత్రంతా నానబెట్టిన ఉలవల్ని మరుసటి రోజు ఉదయం కడిగి, ఎక్కువ నీళ్లుపోసి ఉడికించుకోవాలి. తర్వాత వాటిలో మిగిలిన నీటిని తీసి చల్లార్చాలి. సరిపడా మజ్జిగ, సన్నగా తరిగిన పచ్చిమిర్చి ఒకటి, రుచికి సరిపడా ఉప్పు, చిటికెడు పంచదార వేసి బాగా కలపాలి. తర్వాత ఒక పాన్‌లో కాస్త నెయ్యి, జీలకర్ర, ఇంగువ వేసి ముందుగా తయారుచేసి పెట్టుకున్న కులిత్(ఉలవల నీళ్ల మజ్జిగ)ను ఈ పోపులో పోయాలి. కాస్త గోరువెచ్చగా అయ్యాక స్టవ్ ఆపేయాలి. లాభాలు...: ముందురోజు నుంచీ నానడం వల్ల ప్రొబయాటిక్‌గానూ పని చేస్తుంది. ఇది ఎండల్లో వచ్చే కడుపు ఉబ్బరం, మలబద్ధకం, అజీర్తిని తగ్గిస్తుంది. వీటిలో అమైనో ఆమ్లాలు, ఐరన్, ప్రొటీన్ పుష్కలంగా ఉండి ఎండవల్ల వచ్చే నీరసాన్ని తగ్గించి తక్షణ శక్తినిస్తాయి. బరువు తగ్గాలనుకునే వాళ్లకు ఇది మంచి డైట్ డ్రింక్. ఆకలిని తగ్గించి కడుపు నిండుగా అనిపిస్తుందట.

## ఈ గింజలతో అందంగా..!




చర్మాన్ని లోలోపలి నుంచి మెరిపించే సహజసిద్ధమైన పదార్థాల్లో సబ్జా గింజలు ఒకటి. వీటిని ఆహారంగా తీసుకుంటే జీవక్రియలన్నీ సజావుగా సాగుతాయి. ఈ గింజలను తీసుకోవడం వల్ల ఆరోగ్యపరంగానే కాదు.. సౌందర్యపరంగానూ ఎన్నో ప్రయోజనాలు పొందచ్చంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి.. వాహనాల నుంచి వెలువడే పొగ, కాలుష్యం కారణంగా.. చర్మం కాంతిని కోల్పోతుంది. దుమ్ము, ధూళి ప్రభావం వల్ల చర్మంపై మొటిమలు వచ్చే అవకాశం ఎక్కువ. ఈ క్రమంలో చర్మాన్ని లోలోపలి నుంచి శుభ్రం చేయాలంటే సబ్జా గింజలు అందుకు సరైన ఎంపిక అంటున్నారు నిపుణులు. వీటిలో ఉండే సహజ డీటాక్స్ గుణాలు చర్మం లోపలి పొరల్లో చేరిన టాక్సిన్లను బయటకు పంపిస్తాయట. దీనివల్ల సౌందర్య సమస్యలు తగ్గి చర్మం మెరుపును సంతరించుకుంటుందని చెబుతున్నారు నిపుణులు.

కొంతమందికి ముప్పైల్లోకి రాగానే చర్మం ముడతలు పడుతుంటుంది. దీనివల్ల చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు కనిపిస్తాయి. అయితే ఇలా కనిపించకుండా ఉండటం కోసం చాలామంది యాంటీ ఏజింగ్ క్రీంలను వాడుతుంటారు. ఈ సమస్యకు సబ్జా గింజలు కూడా మేలైన పరిష్కారం చూపుతాయంటున్నారు నిపుణులు. వీటితో తయారుచేసిన ఫేస్‌ప్యాక్ వేసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుందట. చెంచా కొబ్బరి నూనెలో సరిపడినంత సబ్జా గింజల పొడిని కలపాలి. ఈ పేస్ట్‌ని ముఖానికి రాసుకొని ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకుంటే సరిపోతుంది. సబ్జా గింజలు చర్మానికే కాదు జుట్టుకు కూడా మేలు చేస్తాయట. దీనిలో ఉండే విటమిన్ 'కె', బీటా కెరోటిన్, ప్రొటీన్లు.. వెంట్రుకలు, కుదుళ్లు దృఢంగా మారేలా చేస్తాయట. అలాగే ఇవి కురులకు పోషణను అందించి మృదువుగా మారేలా చేస్తాయట. సబ్జా గింజలను రోజూ ఆహారంలో భాగం చేసుకుంటే జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తుందంటున్నారు నిపుణులు.

ఇవి సహజసిద్ధమైనవే అయినా కొంతమందికి పడకపోవచ్చు.. అందువల్ల ఒకసారి వాడి చూసి ఎలాంటి సమస్యలూ లేవనుకున్నప్పుడే.. నిపుణుల సలహాతో కొనసాగించడం మంచిది.


## కుదుళ్లలో దురద.. తగ్గాలంటే..!

ఎక్కువ రోజులు నూనె రాసుకోకపోవడం, కుదుళ్లలోని చర్మం పొడిబారిపోవడం వల్ల చుండ్రు, పేలు.. వంటి సమస్యలొస్తాయి. ఫలితంగా తలలో దురద పుడుతుంది. ఈ సమస్య తీవ్రమైతే జుట్టు దృఢత్వాన్ని కోల్పోయి ఎక్కువగా రాలిపోయే ప్రమాదం ఉంటుందంటున్నారు నిపుణులు. అలా జరగకుండా ఉండాలంటే ఈ చిట్కాలు మేలు చేస్తాయని చెబుతున్నారు. కొంత మంది సమయం లేకనో లేదంటే ముఖం జిడ్డుగా కనిపిస్తుందనో.. తలకు నూనె రాయరు. దీంతో కుదుళ్లు పొడిబారిపోయి దురద వస్తుంది. అలాగే జుట్టు కూడా నిర్జీవమైపోతుంది. అందుకే కొబ్బరి, బాదం, ఆలివ్.. వంటి నూనెల్ని కనీసం వారానికోసారైనా తలకు పట్టించాలంటున్నారు నిపుణులు. దీనివల్ల దురద రాకుండా ఉండడంతో పాటు.. జుట్టు కూడా పట్టులా మెరుస్తుందంటున్నారు. సరైన రక్తప్రసరణ లేకపోవడం వల్ల కూడా కుదుళ్ల ఆరోగ్యం దెబ్బతింటుంది. కాబట్టి నూనె రాసుకునే ముందు దాన్ని కాస్త గోరువెచ్చగా చేసుకుని.. దాంతో కుదుళ్లపై కాసేపు మసాజ్ చేయాలి. ఫలితంగా కుదుళ్లకు రక్తప్రసరణ బాగా జరిగి దురద తగ్గే అవకాశం ఉంటుందట. నూనె రాసిన తర్వాత జిడ్డుగా ఉందనిపిస్తే.. కాసేపయ్యాక గాఢత తక్కువగా ఉన్న షాంపూతో తల స్నానం చేస్తే జుట్టు సిల్కీగా మారుతుందట. చాలా మంది తలస్నానం చేసిన తర్వాత జుట్టు పూర్తిగా ఆరకముందే గట్టిగా జడ వేసుకోవడం లేదంటే రబ్బర్ బ్యాండ్ పెట్టుకోవడం లాంటివి చేస్తుంటారు. దీనివల్ల జుట్టు కుదుళ్లు పూర్తిగా ఆరవు. దీంతో ఆ ప్రదేశంలో ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఎక్కువ. ఇలాంటి సందర్భాల్లో కూడా దురద వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి జుట్టు పూర్తిగా ఆరేదాకా అలా వదిలేయడం లేదంటే వదులుగా ఫ్లక్కర్ పెట్టుకొని వదిలేయడం మంచిదంటున్నారు నిపుణులు. తలలో దురద తగ్గించడంలో ఆహారానిదీ కీలక పాత్రే. ఈ క్రమంలో సూక్ష్మ పోషకాలు అధికంగా ఉండే పండ్లు, కూరగాయలు, నట్స్.. వంటివి రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి. దీనివల్ల కుదుళ్లు దృఢంగా మారి జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. దురద కూడా తగ్గుతుందని చెబుతున్నారు నిపుణులు.



## పుచ్చకాయ తెల్లటి తొక్క కూడా ఆరోగ్య నిధే

వేసవి కాలంలో తరచూ తినే పండ్లలో పుచ్చకాయకు ప్రత్యేక స్థానం ఉంటుంది. దాని తియ్యని, రసభరితమైన ఎరుపు భాగం మాత్రమే ఎక్కువగా తింటూ, బయట ఉండే తెల్లటి పొరతో కూడిన పచ్చని తొక్కను మాత్రం వృథాగా పారేస్తుంటారు.



అయితే పోషకాహార నిపుణులు చాలా మంది పారేసే ఆ భాగమే అసలు ఆరోగ్యానికి మరింత ప్రయోజనకరమని చెబుతున్నారు. పుచ్చకాయలోని తెల్లటి తొక్క భాగం లో శరీరానికి అవసరమైన అనేక పోషకాలు ఉంటాయి. పుచ్చకాయ తెల్లటి భాగంలో ఉండే పోషకాలు, దాని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి నిపుణులు వివరిస్తున్నారు.గుండె ఆరోగ్యానికి..పుచ్చకాయలోని తెల్లటి తొక్క భాగంలో ఉండే ఎల్-సి అనే అమినో ఆమ్లం శరీరంలో ఆర్జినిన్‌గా మారి నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తికి దోహదపడుతుంది. ఈ ప్రక్రియ రక్తనాళాలను సడలించి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. దీని వల్ల గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. అంతేకాకుండా ఈ తెల్లటి తొక్కలో ఫైబర్, విటమిన్ సి, విటమిన్ బి6, రైబోఫ్లేవిన్, విటమిన్ ఎ, ప్రీకర్సర్లు వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా, శరీర మెటబాలిజాన్ని సపోర్ట్ చేస్తాయి. అలాగే శరీరంలోని రక్తనాళాల పనితీరును మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి.అనేక విధాలుగా తీసుకోవచ్చు..పుచ్చకాయ తొక్కను ఆహారంలో చేర్చుకోవడం చాలా సులభం. దీనిని స్మూతీల్లో కలపవచ్చు, చట్నీగా తయారు చేసుకోవచ్చు, కూరలలో వేపుడు రూపంలో వాడుకోవచ్చు లేదా పచ్చడి (పికిల్)గా కూడా ఉపయోగించవచ్చు. ఇలా చేస్తే రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలు కూడా పొందవచ్చు. సాధారణంగా వృథా చేసే పుచ్చకాయ తొక్కలోనే గుండె ఆరోగ్యానికి ఉపయోగపడే ముఖ్యమైన పోషకాలు దాగి ఉన్నాయి. కాబట్టి ఇకపై పుచ్చకాయ తిన్న తర్వాత ఆ తెల్లటి భాగాన్ని పారేయకుండా, తెలివిగా వాడుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## గ్రాసిమ్ డివిడెండ్ 500%

ఆదిత్య బిర్లా గ్రూపు సంస్థ గ్రాసిమ్ ఇండస్ట్రీస్, జనవరి మార్చి త్రైమాసికానికి ఏకీకృత ప్రాతిపదికన రూ.3,802.23 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. 202425 ఇదే కాల లాభం రూ.2,973.26 కోట్లతో పోలిస్తే ఇది 27.8% అధికం. భవన నిర్మాణ సామగ్రి, ఆర్థిక సేవలు, సెల్యులాజిక్ ఫైబర్స్ వ్యాపారాలు రాణించడం ఇందుకు తోడ్పడింది. కార్యకలాపాల ఆదాయం రూ.44,267.20 కోట్ల నుంచి 15.43% పెరిగి రూ.51,101.11 కోట్లకు చేరింది. ఒక త్రైమాసికంలో తమకు ఇదే అత్యధిక ఆదాయమని కంపెనీ తెలిపింది. మొత్తం వ్యయాలూ 13.55% పెరిగి రూ.46,281.78 కోట్లుగా నమోదయ్యాయి. ఇతర వనరుల ద్వారా వచ్చిన ఆదాయంతో కలిపి మొత్తం ఆదాయం రూ.51,328.60 కోట్లుగా ఉంది.




# ఈ కంపెనీలు లాభపడ్డాయ్..!



భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ వైరల్ 'మెలోడీ' మూమెంట్ పుణ్యమా అని ఈ చాక్లెట్ తయారు చేసిన 'పార్లే' పేరు నెట్టింట మార్మోగింది. అది కాస్తా 'పార్లే ఇండస్ట్రీస్'కు కలిసొచ్చింది. మెలోడీతో దీనికి ఏం సంబంధం లేనప్పటికీ.. స్టాక్ మార్కెట్లలో ఈ కంపెనీ షేర్లు రాణిస్తున్నాయి. అయితే, ఇప్పుడే కాదు.. గతంలోనూ ఇలా పేర్ల గందరగోళంతో వేరే కంపెనీలు కారణం లేకపోయినా భారీగా లాభపడిన సందర్భాలు న్నాయి. అవేంటో ఓసారి చూద్దాం..! మెలోడీ చాక్లెట్లను పార్లే ప్రొడక్ట్స్ సంస్థ తయారుచేస్తోంది. ఈ కంపెనీ స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ కాలేదు. ఇప్పుడు మెలోడీ మూమెంట్‌తో పార్లే పేరు వైరల్ అవడంతో అదే పేరుతో స్టాక్ ఎక్స్ఛేంజీ ల్లో ఉన్న పార్లే ఇండస్ట్రీస్ షేర్లలో ర్యాలీ కొనసాగుతోంది. వరుసగా రెండో రోజు ఈ కంపెనీ షేర్లు గురువారం అప్పర్ సర్క్యూట్‌ను తాకాయి. 2021లో కొవిడ్ మహమ్మారి భారత్ సహా యావత్ ప్రపంచాన్ని వణికించింది. ఆ సమయంలో మెడికల్ ఆక్సిజన్, ఆక్సిజన్ సిలిండర్ల పేర్లు వార్తల్లో మార్మోగాయి. దీంతో ఆక్సిజన్ పేరుతో ఉన్న కంపెనీల షేర్లు రాణించాయి. అలా 'బాంబే ఆక్సిజన్' కంపెనీ షేర్లు కూడా పెరిగాయి. వాస్తవానికి ఈ కంపెనీ ఆక్సిజన్ తయారీ వ్యాపారం నుంచి 2019లోనే బయటి కొచ్చి నాన్ బ్యాకింగ్ ఫైనాన్షియల్ కంపెనీగా మారింది. కానీ, పేరు అదే ఉండటంతో కొవిడ్ సమయంలో షేరు విలువ భారీగా పెరిగింది. 2021 మార్చి 31న దాదాపు రూ.11వేలు ఉన్న షేరు విలువ.. ఆ ఏడాది ఏప్రిల్ 20 నాటికి ఏకంగా రూ.25,500కు పెరగడం గమనార్హం. ఒకానొక దశలో ఈ అసాధారణ ధరపై కంపెనీ నుంచి బీఎస్ఈ వివరణ కూడా కోరాల్సి వచ్చింది. 2021 జనవ రిలో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ 'యూస్ సిగ్నల్' అంటూ కేవలం రెండు పదాల పోస్ట్ చేశారు. నాడు మెసేజింగ్ యాప్ 'వాట్సప్'లో గోప్యతపై ఆందోళనలు వ్యక్తమైన సమయంలో 'సిగ్నల్' మెసేజింగ్ యాప్‌ను వినియోగించా లనే ఉద్దేశంతో మస్క్ ఆ పోస్ట్ పెట్టారు.

# జీతం నుంచే నేరుగా మ్యూచువల్ ఫండ్లలోకి..

మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడుల విధానాన్ని మరింత సులభ తరం చేసే దిశగా మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ కీలక అడుగు వేసింది. తగిన రక్షణ చర్యలతో, కొన్ని ప్రత్యేక సందర్భాల్లో మూడో వ్యక్తి చెల్లింపులనూ అనుమతించాలని ప్రతిపాదించింది. ప్రధా నంగా, ఉద్యోగుల తరపున యాజమాన్యాలు చేసే చెల్లింపులు, అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు (ఏఎంసీలు) డిస్ట్రిబ్యూటర్లకు ఇచ్చే కమీషన్లు థర్డ్–పార్టీ చెల్లింపుల పరిధిలోకి వస్తాయని వెల్ల డించింది. ప్రస్తుత నిబంధన ప్రకారం, మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెట్టేందుకు చెల్లింపులు.. నేరుగా మదుపరుల సొంత బ్యాంకు ఖాతా నుంచే జరగాలి. ఈ లావాదేవీలన్నీ ఆర్‌బీఐ



ఆమోదించిన చెల్లింపుల వ్యవస్థలు, సెబీ గుర్తింపు పొందిన క్లియరింగ్ కార్పొరేషన్ల ద్వారా మాత్రమే సాగాలి. ఈ విషయంలో పరిశ్రమ వర్గాల నుంచి కొంతకాలంగా వస్తున్న సూచనల ఆధారంగా, ఈ విధానాన్ని సమీక్షించాలని సెబీ నిర్ణయించింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం నిబంధనలకు లోబడి, మదుప రుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలగకుండా, కొన్ని ప్రత్యేక సందర్భాల్లో మూడో పక్షం చెల్లింపులకు వెసులుబాటు కల్పించాలని తాజాగా ప్రతిపాదించింది. మదుపరులకు పెట్టుబ డులను సులభతరం చేయడంతో పాటు, ఈ విధానం దుర్విని యోగం కాకుండా, పటిష్ఠమైన రక్షణ కవచాన్ని ఏర్పాటు చేయ డమే తమ లక్ష్యమని సెబీ స్పష్టం చేసింది. ఉద్యోగుల తరపున యాజమాన్యాలు: ఉద్యోగుల జీతాల నుంచి కొంత మొత్తాన్ని మిన హాయించి, వారి తరపున యాజమాన్యాలు నేరుగా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెట్టొచ్చు. ఉద్యోగులకు యాజమాన్యాలు కల్పించే పొదుపు, వివిధ ప్రయోజనాల విధానాలకు అనుగు ణంగా సెబీ దీనిని ప్రతిపాదించింది. ఈ విధానం ద్వారా ఏఎంసీ లు జీతాల కోత ద్వారా వచ్చే సమీకృత చెల్లింపులను సులభంగా స్వీకరించొచ్చు. ఏఎంసీలు మ్యూచువల్ ఫండ్ పంపిణీదారుల (డిస్ట్రిబ్యూటర్ల)కు ఇచ్చే ట్రయల్ కమీషన్‌కు బదులుగా, ఆ మొత్తాన్ని మ్యూచువల్ ఫండ్ యూనిట్ల రూపంలో చెల్లించే విధానాన్ని సెబీ ప్రతిపాదించింది. ఏఎంసీ, డిస్ట్రిబ్యూటర్ల మధ్య అంగీకారంతో ఇలా యూనిట్లను కేటాయించడం వల్ల, పంపిణీదా రులూ దీర్ఘకాలికంగా పొదుపు, పెట్టుబడులు పెట్టేందుకు ప్రోత్సాహం లభిస్తుందన్నది సెబీ అంచనా.
థర్డ్–పార్టీ చెల్లింపుల్లో మనీ లాండరింగ్‌లాంటి వాటిని నిరోధిం చేందుకు సెబీ కఠిన రక్షణ చర్యలు ప్రతిపాదించింది.

# ఐపీవోకు స్పేస్‌ఎక్స్..





అమెరికా బిజినెస్ టైకూన్ ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్ సంస్థ వాల్‌స్ట్రీట్ చరిత్రలోనే అతి పెద్ద పబ్లిక్ ఇష్యూకు రంగం సిద్ధం చేసింది. ఈ ఐపీవో వచ్చేనెల SPCX అనే టికర్ సింబల్‌తో ఆరంభం కావచ్చు. ఇప్పటికే ఐపీవోకు సంబంధించిన ఫైలింగ్‌ను ఈ సంస్థ పూర్తి చేసింది. స్పేస్ ఎక్స్‌లో ఎలాన్ మస్క్‌కు భారీ సంఖ్యలో వాటాలున్నాయి. ఈ ఐపీవోతో అతడు బిలియనీర్ హోదా నుంచి ప్రపంచం లోనే తొలి ట్రిలియనీర్ (లక్ష కోట్ల డాలర్లకు అధిపతి)గా ఘనత సాధించే అవకాశం ఉంది. స్పేస్‌ఎక్స్ విలువే 1.25 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. దీనిలో మస్క్ వాటాలు 600 బిలియన్ డాలర్లను దాటిపోయాయి. గతేడాది మస్క్ 500 బిలియన్ డాలర్ల సంపద ఉన్న వ్యక్తిగా రికార్డు సృష్టించారు. తాజాగా టెస్లా లిస్టింగ్‌తో అతడి సంపద ట్రిలియన్ డాలర్లను దాటిపోతుంది. గతేడాది స్పేస్‌ఎక్స్ ఎక్స్‌ప్లొరేషన్ టెక్నాలజీస్ అధికారికంగా 18.6 బిలియన్ డాలర్లు ఆదాయం సంపాదించగా.. 4.9 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూసింది. స్పేస్ ఎక్స్ వద్ద రాకెట్లు, ఇతర పరికరాల రూపంలో 102 బిలియన్ డాలర్ల ఆస్తులున్నాయి. అదే సమయంలో 60.5 బిలియన్ డాలర్ల అప్పులు కూడా ఉన్నాయి. దీంతోపాటు దాదాపు అర్ధ బిలియన్ డాలర్ల విలువైన న్యాయపోరాటాలను ఎదు ర్కొంటోంది. గ్రోక్ వంటి వాటిపై కేసులు ఉన్నాయి. దీంతోపాటు సోషల్ మీడియా వేదిక ఎక్స్ యజమాని కూడా స్పేస్ ఎక్సే. మరోవైపు చాట్ జీపీటీ మాతృసంస్థ ఓపెన్ ఏఐ కూడా ఐపీవోకు వచ్చేందుకు రంగం సిద్ధం చేసుకొంది. ఇది కూడా వాల్‌స్ట్రీట్ నుంచి వచ్చిన అతిపెద్ద ఐపీవోల్లో ఒకటిగా నిలిచే అవకాశం ఉంది. ఇప్పటికే ఓపెన్ ఏఐ విలువను ప్రైవేటు ఇన్వెస్టర్లు 850 బిలియన్ డాలర్లుగా లెక్కించారు. గోల్డ్‌మన్‌శాక్స్, మోర్గాన్ స్టాన్లీ వంటి బ్యాంకులతో ఫైలింగ్ కోసం సన్నాహాలు చేస్తోంది. ఈ ఏడాది నాలుగో త్రైమాసికంలో ఐపీవో మార్కెట్లోకి వచ్చే అవకాశం ఉంది. ఓపెన్ ఏఐ వంటి సంస్థ ఓ పబ్లిక్ కంపెనీలా కనిపించడం, ప్రవర్తిం చడం మంచిదని దాని సీఎఫ్‌వో సారా ఫ్రెయిర్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు దీనిని బలోపేతం చేస్తున్నాయి.

# ఈ ఏడాది లేఆఫ్‌లు లేనట్లే..



కృత్రిమ మేధను విస్తృతంగా వినియోగంలోకి తెస్తున్న టెక్ కంపెనీలు వేలాదిమంది ఉద్యోగులకు లేఆఫ్‌లు ప్రకటిస్తున్నాయి. ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా తన వర్క్‌ఫోర్స్‌లో 10 శాతం మందిని తొలగించే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించింది. ఈ ఏడాదిలో మరికొంత మందిని తొలగించే అవకాశాలున్నాయని వార్తలు వచ్చాయి. అయితే ఈ ఏడాది మరిన్ని లేఆఫ్‌లు ఉండక పోవచ్చని ఉద్యోగులకు పంపిన మెయిల్‌లో సీఈఓ జుకర్‌బర్గ్ (Mark Zuckerberg) వెల్లడించారు. ''విజయం దానంతట అది వచ్చేది కాదు. ఏఐ మన జీవితంలో అత్యంత ప్రభావాన్ని చూపించే సాంకేతికత. ఆ టెక్నాలజీని వేగంగా అందిపుచ్చుకునే సంస్థలే తర్వాత తరానికి ఒక మార్గం చూపిస్తాయి. ఈ కంపెనీ అభివృద్ధిలో భాగమైన వారికి గుడ్‌బై చెప్పడం ఎప్పుడూ బాధించే విషయమే. అది నేను అనుభవిస్తున్నాను'' అని పేర్కొన్నారు. ఐరోపా, అమెరికా, సింగపూర్‌లలో కొందరు ఉద్యోగులకు 'ఇంటి నుంచి పని' చేసే అవకాశం కల్పించి.. అంతలోనే ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు 'ఇ-మెయిల్' ద్వారా సమాచారాన్ని మెటా (Meta) పంపింది. అదే సమయంలో వారికి ఎంతమేర ప్యాకేజీ ఇస్తున్నారన్న దానిపైనా చర్చ మొదలైంది. అమెరికా వరకు చూస్తే.. లేఆఫ్ అయిన ఉద్యోగికి 16 వారాలకు సమానమైన బేస్ పేతో పాటు ఉద్యోగంలో కొనసాగిన ప్రతి ఏడాదికి రెండు వారాల వేతనాన్ని అందిస్తారని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఆ ఉద్యోగితో పాటు ఆ కుటుంబానికి 18 నెలల హెల్త్‌కేర్ కవరేజ్ అందుతుంది. అమెరికా వెలుపల ఉద్యోగం కోల్పోయిన వారికి అటూఇటూగా ఇలాగే చెల్లించ నున్నారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఐటీ, ఎఫ్ఎంసీజీ స్టాక్స్‌పై ఒత్తిడి కారణంగా సూచీలు ప్రభావితమ య్యాయి. ఉదయం లాభాల్లో ట్రేడయిన సూచీలు.. చివరికి నష్టాల్లోకి జారుకున్నాయి. సెన్సెక్స్ 135.03 పాయింట్లు నష్టపోయి 75,183.36 పాయింట్ల వద్ద ముగియగా.. నిఫ్టీ 4.30 పాయింట్ల నష్టంతో 23,654.70 వద్ద స్థిరపడింది. ఆర్‌బీఐ రంగ ప్రవేశంతో డాలరుతో రూపాయి విలువ 63 పైసలు బలపడి 96.23కు చేరుకుంది. ఉదయం 75,732.42 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 75,318.39) లాభాల్లో ప్రారంభ మైన సూచీ.. ఇంట్రాడేలో 74,996.78 – 75,945.79 మధ్య కద లాడింది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఇండిగో, బీఈఎల్, ట్రెంట్, అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ 104 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4518 డాలర్ల వద్ద కొనసాగుతోంది.





## అదంతా ఫేక్.. ఆ సంతకమూ ఫోర్జరీనే: కీర్తి అజాద్




భారత్‌కు తొలి వన్డే ప్రపంచ కప్ అందించిన కెప్టెన్ కపిల్ దేవ్. 1983లో లార్డ్స్ వేదికగా జరిగిన ఫైనల్‌లో వెస్టిండీస్‌ను చిత్తు చేసిన టీమ్‌ఇండియా కప్పును సొంతం చేసుకుంది. అప్పుడు ఆటగాళ్లు పెద్ద ఎత్తున సెలబ్రేషన్స్ చేసుకున్నారని.. పార్టీ కోసం భారీగా ఖర్చు పెట్టారని సోషల్ మీడియాలో ఓ ఇమేజ్ వైరల్‌గా మారింది. షాంపైన్లు, ఆల్కహాల్, సిగరెట్లను ఆర్డర్ చేసినట్లుగా ఉన్న ఓ బిల్లు చక్కర్లు కొడుతోంది. దీంతో నాటి జట్టులో సభ్యుడిగా ఉన్న కీర్తి అజాద్ తాజాగా దీనిపై స్పందించారు. ''సోషల్ మీడియాలో వస్తున్నట్లుగా ఆ బిల్లు ఫేక్. మేమెప్పుడూ బిల్లులో చూపించిన హోటల్‌లో బస చేయలేదు. ఫైనల్‌కు ముందు లార్డ్స్ మైదానం పక్కనే ఉన్న వెస్ట్‌మోర్‌లాండ్ హోటల్‌లో ఉన్నాం. 1983 జూన్ 25న జరిగిన మ్యాచ్‌లో గెలిచి కప్పును అందుకొన్నాం. విజయోత్సవాలు మరుసటి రోజు ఉదయం వరకూ కొనసాగాయి. అంతేకానీ, బిల్లుపై ఉన్నట్లుగా ద గ్రోస్వెనర్ హోటల్‌కు మేం వెళ్లలేదు. ఆ బిల్లు నకిలీది. అందులో ఉన్న కపిల్ దేవ్ సంతకం కూడా ఫోర్జరీనే'' అని కీర్తి అజాద్ పోస్టు పెట్టారు.

# రాంచీకి ధోని.. ఆ జాబితాలో చోటు గల్లంతే!




ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ క్రేజ్‌కు కారణం ఎంఎస్ ధోని. ఐదు కప్పులను అందించిన సారథి. గత రెండు సీజన్ల లోనూ ఆఖర్లో బ్యాటింగ్‌కు వచ్చి అభిమానులను అలరిం చాడు. ఇప్పుడు కూడా అలానే వస్తాడని ఫ్యాన్స్ ఆశగా ఎదు రుచూశారు. అతడు పూర్తిస్థాయిలో ఫిట్‌గా లేకపోవడం తోనే బరిలోకి దిగలేదని సీఎస్‌కే కోచింగ్ సిబ్బంది చెబుతోంది. ఇప్పటికే సీఎస్‌కే 13 లీగ్ మ్యాచులు ఆడేసింది. ఇక తన చివరి మ్యాచ్‌ను గుజరాత్ టైటాన్స్‌తో ఇవాళ అహ్మదాబాద్ వేదికగా ఆడనుంది. ఈ మ్యాచ్‌లో నైనా ధోని ఆడతాడని ఎదురుచూసే అభిమానులకు నిరాశే ఎదురైంది. ధోని అహ్మదాబాద్‌కు కాకుండా రాంచీ వెళ్లినట్లు వార్తలు వస్తున్నాయి. ఎందుకు వెళ్లాడనేది మాత్రం కారణాలు తెలియరాలేదు.
ప్రస్తుతం సీఎస్‌కే 12 పాయింట్లతో ఏడో స్థానంలో ఉంది. తన చివరి మ్యాచ్‌లో విజయం సాధిస్తే 14 పాయింట్లు అవుతాయి. అప్పుడు ఆర్ఆర్, పంజాబ్, కేకేఆర్ తమ ఆఖరి పోరులో ఓడితే సీఎస్‌కే ప్లేఆఫ్స్‌కు చేరే అవకాశం ఉంది. ఒకవేళ నాకౌట్‌కు చెన్నై చేరితే ధోని ఆడే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఎలిమినేటర్ మ్యాచ్‌లోనే ఆడాల్సిఉం టుంది. మే 27న ముల్లన్‌పూర్ వేదికగా ఎలిమినేషన్ జరగ నుంది.
ఐపీఎల్ తొలి సీజన్‌లో ఆడిన నలుగురు ప్లేయర్లు ఇంకా కొనసాగుతున్నారు. ధోని మినహా.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, మనీశ్ పాండే మాత్రమే ప్రతి సీజన్‌లో కనీసం ఒక్క మ్యాచ్ ఆడారు. వారి జాబితాలో ధోని చేరాలంటే ఈ ఆఖరి మ్యాచ్‌లో లేదా ప్లేఆఫ్స్‌కు చేరుకుంటే అందులోనైనా ఆడాలి. అది జరగకపోతే మాత్రం ధోని ఆ ముగ్గురు సాధించిన రికార్డును అందుకోలేడు.

# రఘువంశీ 'కంకషన్' వివాదం..



కీలక సమయంలో కోల్‌కతా నైట్‌రైడర్స్ పుంజుకుంది. వరుస విజయాలతో తామూ ప్లేఆఫ్స్ రేసులో ఉన్నామని చెప్పింది. తాజాగా ముంబయి ఇండియన్స్‌ను చిత్తు చేసిన కేకేఆర్ పాయింట్ల పట్టికలో ఆరో స్థానానికి చేరుకుంది. అయితే, కంకషన్ సబ్‌స్టిట్యూట్ వివాదం ఇప్పుడు కోల్‌కతాను వార్తల్లో నిలిపింది. దానికి కేకేఆర్ అసిస్టెంట్ కోచ్ షేన్ వాట్సన్ సమాధానం ఇచ్చాడు. ఇంతకీ అసలేం ఏం జరిగిందంటే? క్యాచ్‌ను అందుకొనే క్రమంలో వరుణ్ చక్రవర్తిని ఢీకొని కేకేఆర్ వికెట్ కీపర్ రఘువంశీ గాయపడ్డాడు. దీంతో అతడు బ్యాటింగ్ చేయలేదు. రఘువంశీ స్థానంలో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా తొలుత రమణ్‌దీప్‌ను కేకేఆర్ అడిగింది. అయితే లైక్ టు లైక్ సబ్‌గా కుదరదని చెప్పడంతో తేజస్విని ఆడించింది. ఈ నిర్ణయంపై సోషల్ మీడియాలో తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. రఘువంశీ తలకు దెబ్బ తగల్లేదని.. అలాంటప్పుడు ఎలా కంకషన్ సబ్ తీసుకుంటారని కామెంట్లు వచ్చాయి. అయితే, ఈ నిర్ణయంపై కేకేఆర్ కోచ్ షేన్ వాట్సన్ స్పష్టత ఇచ్చాడు. 'క్యాచ్‌ను అందుకొనేందుకు ప్రయత్నించి దురదృష్టవశాత్తూ రఘువంశీ గాయప డ్డాడు. వరుణ్ చక్రవర్తిని ఢీకొనడంతో రఘువంశీ మెడ నొప్పితో బాధపడ్డాడు. అసౌకర్యంగా కనిపించాడు. తలనొప్పి, తల తిరగడం వంటి లక్షణాలతో బ్యాటింగ్ చేయలేకపోయాడు. నాణ్యమైన బ్యాటర్‌ను మేం కోల్పోయాం. అందుకే, కంకషన్ తీసుకోవాల్సి వచ్చింది'' అని వాట్సన్ వెల్లడించాడు.

## ఇప్పుడు ఏంటనేదే ముఖ్యం: సాయి సుదర్శన్



ఐపీఎల్‌లో వరుసగా మూడో సీజన్‌లోనూ 500+ పరుగులు చేసిన గుజరాత్ బ్యాటర్‌గా సాయి సుదర్శన్ కొనసాగుతున్నాడు. ఈ ఎడిషన్‌లోనూ ఆరెంజ్ క్యాప్ రేసులో ఉన్నాడు. వైభవ్ సూర్యవంశీ (579), మిచెల్ మార్ష్ (563), హెన్రిచ్ క్లాసెన్ (555) తర్వాత సాయి సుదర్శన్ (554)దే స్థానం. ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు చేరుకున్న గుజరాత్ టైటాన్స్ ఇవాళ చెన్నై సూపర్ కింగ్స్‌తో చివరి లీగ్ మ్యాచ్ ఆడేందుకు సిద్ధమైంది. తాను పరుగులు చేయని రోజులను ఎక్కువగా పట్టించుకోనని.. వాటి నుంచి నేర్చుకుని మెరు గైన ఆటతీరు ప్రదర్శించేం దుకు ప్రయత్నిస్తానని సాయి సుదర్శన్ వెల్లడించాడు. 'ప్రతి మ్యాచ్ నుంచి పాఠాలు నేర్చుకుంటా. పరుగులు చేయలే దంటే ఏం పొరపాటు చేశానో తెలుసుకుంటా. తర్వాత మ్యాచుల్లో ఆ తప్పులను సరిదిద్దుకుంటా. నన్ను నేను మెరు గుపర్చుకుని బరిలోకి దిగుతా. ఇప్పుడు మేం టోర్నీ కీలక దశకు చేరుకున్నాం. గత మ్యాచుల ఫలితాలను మోసుకుపో కూడదు. ఫ్రెష్‌గా స్టార్ట్ చేయకపోతే.. ఆ మ్యాచ్ తాలూకా జ్ఞాపకాలు మెదడును తినే స్తాయి. అందుకే, వాటికి వీలైనంత దూరంగా ఉండేం దుకు ప్రయత్నిస్తా. మ్యాచ్‌లో బాగా ఆడి గెలిచామనుకోండి. ఆ కాన్ఫిడెన్స్‌ను తర్వాత మ్యాచ్ కు తీసుకెళ్తా. అంతేకానీ, అక్క డ బాగా ఆడామని సాధన చేయకుండా ఉండలేను. టీ20 క్రికెట్‌లో చాలా వేగంగా మార్పులు జరుగుతుం టాయి. పరిస్థితులకు అనుగుణంగా అడ్జస్ట్ అయిపోవాలి. అలా ప్రణాళికలను సరిగ్గా అమలు చేయగలిగితే అంతకు మించిన ఉత్తమం మరొకటి ఉండదు'' అని సాయి తెలి పాడు. ''మా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఒక మాస్టర్ మైండ్. గేమ్‌ను చాలా బాగా అర్థం చేసుకుంటాడు. వ్యూహాత్మకంగా దృఢమైన వ్యక్తి. జట్టు కోసం స్వేచ్ఛగా ఆడమని ప్రోత్సహిం చే సారథి. బౌలర్లపై ఎటాకింగ్ చేసే సమయంలోనూ.. నేను ఉన్నానంటే అతడు యాంకర్ పాత్ర పోషిస్తాడు.

# భారత్‌లో ఫిఫా ప్రపంచకప్ ప్రసారాలు లేనట్లేనా?

ప్రపంచవ్యాప్తంగా ఫుట్‌బాల్‌కు ఉన్న క్రేజ్ అంతాఇంతా కాదు. ఇక ఫుట్‌బాల్ వరల్డ్ కప్‌ను కోట్లాది మంది వీక్షిస్తారు. కానీ, భారత్‌కు వచ్చేసరికి క్రికెట్‌నే ఎక్కు వమంది ఆదరిస్తారు. ఫుట్‌బాల్‌ను చూసే ఫ్యాన్స్ ఉన్నప్పటికీ.. అదేమంత పెద్ద సంఖ్యలో ఉండదు. భారీ ప్రైజ్‌మనీ ఉండే ఫిఫా వరల్డ్ కప్ (Fifa World Cup 2026) జూన్ 12 నుంచి మొదలవుతుంది. భారత్ మినహా అంతర్జాతీయంగా



వరల్డ్ కప్ మ్యాచ్‌ల ప్రసార హక్కులను ఇప్పటికే కేటాయించారు. కానీ, ఇక్కడ మాత్రం ప్రసార హక్కుల కోసం ఎవరూ ముందుకురాకపోవడం గమనార్హం. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రసారభారతిలో కనీసం కీలక మ్యాచుల నైనా ఉచితంగా ప్రసారం చేయాలని దిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. అయితే, అది తమ బాధ్యత కాదని హైకోర్టుకు ప్రసారభారతి తెలియజేసింది. దీంతో ప్రపంచ కప్ మ్యాచ్‌లను చూసే అవకాశం భారత అభిమానులకు కష్టంగా మారనుంది. ఈ సారి వరల్డ్ కప్ మ్యాచులకు యూఎస్ఏ, కెనడా, మెక్సికో ఆతిథ్యం ఇస్తున్నాయి. మొత్తం 104 మ్యాచుల్లో 90 గేమ్‌లు భారత కాలమానం ప్రకారం అర్ధరాత్రి సమయంలోనే మొదలవుతాయి. జులై 20న జరగనున్న ఫైనల్ అర్ధ రాత్రి 12.30 గంటలకు ప్రారంభమవుతుంది. ఆ సమయంలో మ్యాచ్‌లకు వ్యూయర్‌షిప్ పెద్దగా ఉండదనే కారణంతో మీడియా హక్కులను సొంతం చేసు కొనేందుకు పెద్ద సంస్థలు ముందుకు రాలేదు. భారత్‌కు ఫుట్‌బాల్ జట్టు ఉన్నప్ప టికీ ఆసియా స్థాయి వరకే పోటీ పడుతోంది. అందులోనూ బైచుంగ్ భూటియా, సునీల్ ఛెత్రి వంటి స్టార్లు మాత్రమే అభిమానులకు సుపరిచితులు. మిగతా వారి గురించి పెద్దగా తెలియదు. ఇక ప్రపంచ కప్ వంటి మహా సంగ్రామంలో తలపడే అవకాశం ఇప్పటి వరకూ టీమ్‌ఇండియాకు రాలేదు.

# వుదయం సినిమా
MOVIE TIME!

## దుల్కర్ సల్మాన్, వే ఫారర్ ఫిల్మ్స్ 'ఐ యామ్ గేమ్'
### ఆగస్టు 20న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్

**వుదయం సినిమా** దుల్కర్ సల్మాన్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'ఐ యామ్ గేమ్' రిలీజ్ డేట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. దుల్కర్ సల్మాన్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం 2026 ఆగస్టు 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ప్రస్తుతం డబ్బింగ్‌తో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దుల్కర్ సల్మాన్‌కు చెందిన వే ఫారర్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఈ చిత్రం నిర్మిస్తున్నారు.



## #చిరుబాబీ2 / #చిరు158
# రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం



**వుదయం:** మెగాస్టార్ చిరంజీవి, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ బాబీ కొల్లి క్రేజీ కాంబినేషన్ లో వచ్చిన 'వాల్తేర్ వీరయ్య' సంచలనాత్మక మాస్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ ద్వయం మరో భారీ ప్రాజెక్ట్ – #చిరుబాబీ2 / #చిరు158 తో అలరించబోతున్నారు. ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత వెంకట్ కె నారాయణ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. కన్నడ, తమిళ, హిందీ భాషల్లో పలు భారీ ప్రాజెక్టులను అందించిన తర్వాత, కేవీఎన్ ప్రొడక్షన్స్ వారి తొలి తెలుగు చిత్రం ఇది.ఇప్పటికే వరుస అప్డేట్స్‌తో భారీ అంచనాలు సృష్టించిన ఈ చిత్రం నేడు ఘనంగా పూజా కార్యక్రమాల తో ప్రారంభమైంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, నాగబాబు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ కార్యక్రమం మరింత వైభవంగా మారింది. ఈ మెగా త్రయం వేదికను పంచుకోవడం అభిమానులకు కనులవిందు చేసింది. పవన్ కళ్యాణ్ క్లాప్‌బోర్డ్ కొట్టగా, సుష్మిత కొణిదెల కెమెరా స్విచ్ ఆన్ చేశారు. వి.వి. వినాయక్ ఫస్ట్ షాట్‌కు గౌరవ దర్శకత్వం వహించారు. బి. గోపాల్, కోదండరామి రెడ్డి, నాగబాబు చిత్ర బృందానికి స్క్రిప్ట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖ దర్శకు లు, నిర్మాతలు హాజరయ్యారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ నుంచి లోహిత్ తన బృందంతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



# 'ది ఇండియా స్టోరి' టీజర్ త్వరలో విడుదల



**వుదయం:** జీ స్టూడియోస్, ఎంఐజి ప్రొడక్షన్ & స్టూడియోస్ సమర్పణ ఆకట్టుకునే పోస్టర్‌తో ఆసక్తిని రేకెత్తించిన 'ది ఇండియా స్టోరి' మేకర్స్ తాజాగా మరో కీలక అప్డేట్ ఇచ్చారు. కాజల్ అగర్వాల్, శ్రేయాస్ తల్పాడే ప్రధాన పాత్రల్లో నటిస్తు న్న ఈ సోషియో–నేషనల్ డ్రామా టీజర్ త్వరలో విడుదల కానుందని ప్రకటించా రు. జీ స్టూడియోస్ సమర్పణలో, ఎంఐజీ ప్రొడక్షన్ & స్టూడియోస్‌తో కలిసి రూపొందుతున్న ఈ చిత్రం 2026 జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.చెట్టన్ డీకే దర్శకత్వం లో, సాగర్ బి షిండే రచించి నిర్మిస్తున్న 'ది ఇండియా స్టోరీ: స్లో పాయిజన్ ఇన్ ప్రోగ్రెస్' రసాయనాల దుర్వినియోగం, ముఖ్యంగా పురుగుమందుల వ్యవసా యం వల్ల ప్రజల ఆరోగ్యంపై పడుతున్న ప్రభావాలను ప్రధానాంశంగా తీసుకుని తెరకెక్కుతోంది. ఇటీవల విడుదలైన పోస్టర్ ఈ చిత్రంలోని తీవ్రమైన, ఆలోచింపజేసే అంశంపై ఒక బలమైన సంకేతాన్ని ఇచ్చింది.ఒక వ్యక్తి లేదా ఒక కుటుంబ కథను దాటి, దేశవ్యాప్తంగా లక్షలాది మందిని ప్రభావితం చేస్తున్న సామాజిక సంక్షోభాన్ని ఈ చిత్రం ప్రతిబింబించనుంది. పరిశ్రమల నిర్లక్ష్యం, దాని వల్ల దాగి ఉన్న ప్రమాదాలు, సమాజంలో అవగాహన, బాధ్యత ఎంత అవసరమో ఈ కథ ద్వారా చూపించబోతున్నారు. త్వరలో రానున్న టీజర్ ప్రేక్షకులను 'ది ఇండియా స్టోరీ' ప్రపంచంలోకి మరింతగా తీసుకెళ్తుందని మేకర్స్ తెలిపారు.

# బీఏ రాజు 5వ వర్ధంతి సందర్భంగా
## ఆయన సేవలకు నివాళి

**వుదయం:** చిత్ర పరిశ్రమతో పాటు అభిమానులు సైతం బీఏ రాజు స్ఫూర్తివంతమైన ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటున్నారు. మే 21న ఆయన అయిదవ వర్ధంతి సందర్భంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమపై ఆయన వేసిన చెరగని ముద్రను గుర్తు చేసుకుందాం.నలభై ఏళ్లకు పైగా సాగిన కెరీర్‌తో బీఏ రాజు ఒక గొప్ప మార్గదర్శకుడిగా నిలిచారు. ఫిల్మ్ జర్నలిస్ట్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, మ్యాగజైన్, వెబ్‌సైట్ హెడ్, నిర్మాతగా ఆయన ఎనలేని సేవలు అందించారు. లెజెండరీ సూపర్ స్టార్ కృష్ణకి పీఆర్‌ఓగా తన ప్రయాణాన్ని మొదలుపెట్టి, అద్భుతంగా పబ్లిసిటీ బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత ప్రముఖ ఫిల్మ్ జర్నలిస్ట్‌గా ఎదిగి, సూపర్ హిట్ వీక్లీ, క్రేజీ వరల్డ్ వంటి పత్రికలకు సంపాదకుడిగా పనిచేశారు. సినిమా పట్ల ఆయనకున్న అంకితభావం, అభిరుచి ప్రతి దశ లోనూ కనిపించాయి.జర్నలిజానికే పరిమితం కాకుండా సూపర్ హిట్ ఫ్రెండ్స్, ఆ తర్వాత ఆర్జే సినిమాస్ బ్యానర్ల పై నిర్మాతగా మారారు. 'ప్రేమలో పవని కళ్యాణ్', 'చంటిగాడు', 'లవ్లీ', 'వైశాఖం' వంటి గుర్తుండిపోయే చిత్రాలను అందించారు. తన సతీమణి, దివంగత బి. జయతో కలిసి నిర్మించి న చిత్రాలు ప్రేక్షకుల హృదయాలకు చేరువయ్యా యి. కథ చెప్పడంలో, సినిమా నిర్మాణంలో ఆయనకున్న నైపుణ్యం వాటిలో స్పష్టంగా కనిపిస్తుంది.తన కెరీర్‌లో ఎందరో ప్రముఖులతో సన్నిహిత సంబంధా లు ఏర్పరచుకున్నారు. దర్శకులు, నటులు, టెక్నీషియన్లకు విలువైన సలహాలు, మద్దతు ఇచ్చారు. ఆయ న వృత్తి నిబద్ధత, నిజాయితీ ఆయనకు అందరి గౌర వాన్ని సంపాదించిపెట్టాయి. సినిమాపై ఆయనకున్న విస్తృతమైన జ్ఞానం, అంకితభావం స్ఫూర్తిని ఇస్తాయి. ఎవర్‌గ్రీన్ సూపర్ స్టార్ కృష్ణ, సూపర్ స్టార్ మహేష్ బాబుతో బీఏ రాజు గారికి ప్రత్యేక అనుబంధం ఉంది. ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, ఎందరో జర్నలిస్టులకు మార్గదర్శిగా ఉన్న ఆయ న వారసత్వం నేటి తరం ఫిల్మ్ మేకర్లను, మీడియా ప్రతినిధులలో కొనసాగుతూనే ఉంది. ఈ సందర్భంగా సినిమాపై అపారమైనప్రేమతో, తెలుగు సినిమా సంస్కృతిని సుసంపన్నం చేసిన బీఏ రాజుస్మృతికి నివాళులు అర్పిస్తున్నాం. ఆయనను దగ్గరగా చూసిన వారి మనసుల్లో ఆయన స్ఫూర్తి సజీవంగా ఉంటుంది. తెలుగు చలన చిత్ర పాత్రి కేయ రంగానికి బీఏ రాజు చేసిన విశిష్ట సేవలు ఎప్పటి కీ నిలిచి పోతాయి.



# "ఆత్మకథ" టైటిల్ & ట్రైలర్ లాంచ్ ఈవెంట్

**వుదయం:** ఈవెంట్ వారాహి ఎంటర్టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై సోమేష్ నిర్మాతగా శ్రీనివాస్ బండ్రెడ్డి రచనా దర్శకత్వంలో రానున్న చిత్రం ఆత్మ కథ – యాన్ అన్ టోల్డ్ స్టోరీ. సినీ ప్రముఖులు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేతుల మీదగా ఈ చిత్ర టైటిల్, అలాగే ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. జెమిని సురేష్ హీరోగా రూప హీరోయిన్ గా చేయగా 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వి, సమ్మెట గాంధీ, షకలక శంకర్, తాగుబోతు రమేష్, ధనరాజ్, నాగ మహేష్, బలగం విజయలక్ష్మి, శ్రీనివాస్ నాయుడు తదితరులు కీలకపాత్రలు పోషించారు. ఈ కార్యక్రమానికి తెలుగు చిత్ర నిర్మాతల మండలి సెక్రటరీ తుమ్మల ప్రసన్నకుమార్ గారు, నటుడు కె.వి ప్రదీప్, నటి కరాటే కళ్యాణి తదితరులు పాల్గొన్నారు. శ్రేయాంశ్ సంగీతాన్ని అందించిన ఈ చిత్రానికి గోపి డిఓపిగా చేయగా రాఘవేంద్ర రెడ్డి ఎడిటింగ్ చేశారు. ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ భాషలలో విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు శ్రీనివాస్ గుండ్రెడ్డి మాట్లాడుతూ... "నేను ఇతర భాషలలో కూడా సినిమాలు చేశాను. ప్రతి సినిమాకు నా వెనుక ఉండి నన్ను సపోర్ట్ చేస్తూ వచ్చిన వ్యక్తి మా అన్నయ్య ప్రసన్న గారు. చెప్పిన బడ్జెట్ లో ఒక సినిమా చేశాను అంటే దానికి ఎంతో మంది సహకారం ఉండటం వల్లనే. అలాగే చిత్ర పోస్ట్ ప్రొడక్షన్ సమయంలో నాకు ఎంతో సహాయం చేసిన వ్యక్తి రామకృష్ణ అన్నయ్య. ఈ చిత్ర నిర్మాత మా ఇంటి ఓనర్, ఆయన కుమారుడే ఈ సినిమాకు సంగీతాన్ని అందించారు.




## సిరివెన్నెల సీతారామశాస్త్రికి ఆస్తులను మించిన ఆత్మీయులున్నారు

**వుదయం:** ఎదుటి వారికి సహాయం చేయడమే కానీ, ఇతరులను సహాయం అడగడం ఆయనకు తెలియదు– ఆయన మా తెలుగువాడని, ప్రతి తెలుగువారు గర్వంగా చెప్పుకొనేంత గొప్ప మహనీయులు– 'సిరివెన్నెల స్మృతివనం' శంకుస్థాపన కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు శ్రీ కె. నాగబాబు ఆస్తులను మించిన ఆత్మీయులను సంపాదించుకున్న మహనీయులు, ఆయన మా తెలుగువాడని, ప్రతి తెలుగువారు గర్వంగా చెప్పుకునేంత గొప్ప కవి శ్రీ చెంబోలు (సిరివెన్నెల) సీతారామశాస్త్రి అని శ్రీ కె. నాగబాబు స్పష్టం చేశారు. అనకాపల్లి నియోజకవర్గం గాంధీనగర్‌లో రూ.39.70 లక్షల జీ.వీ.ఎం.సీ. నిధులతో, అనకాపల్లి శాసనసభ్యులు శ్రీ కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్మించతల పెట్టిన 'సిరివెన్నెల స్మృతివనం'కు శాసన మండలి సభ్యులు శ్రీ కె. నాగబాబు చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు.



## 'నాగబంధం' విరాట్ కర్ణ యాక్షన్-ప్యాక్డ్ పోస్టర్

**వుదయం:** భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న మైథలాజికల్ యాక్షన్–అడ్వెంచర్ 'నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్' పై రోజు రోజుకీ అంచనాలు పెరుగుతున్నాయి. దర్శకుడు అభిషేక్ నామా, హీరో విరాట్ కర్ణ క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఈచిత్రం ప్రతి ప్రమోషనల్ అప్డేట్‌తో దేశవ్యాప్తంగా ఆకట్టుకుంటుంది. భారతీయ పురాణాలు, అడ్వెంచర్, ప్రాచీన రహస్యాలు, దైవిక శక్తులు, హై–ఆక్టేన్ యాక్షన్ అంశాలతో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు ఇప్పటివరకు చూడని సినిమాటిక్ అనుభూతిని అందించనుంది.



## 'వడ్డీ కాసుల వాడ' టైటిల్ లాంచ్



**వుదయం:** కింగ్ మంచు మనోజ్ స్టైలిష్ కమ్‌బ్యాక్‌కు రంగం సిద్ధమైంది. వీటీవీ సమర్పణలో ఏకే ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్ పై 'వడ్డీ కాసుల వాడ' సినిమాను ప్రకటించారు. మనోజ్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన 'వడ్డీ కాసుల వాడ' టైటిల్ కాన్సెప్ట్ వీడియో సోషల్ మీడియాలో దూసుకెళ్తుంది. ఈ వీడియోకు అద్భుతమైన స్పందన వస్తుంది. టైటిల్ క్యాచీగా ఉండడం, మనోజ్ మ్యానరిజానికి తగ్గట్టుగా ఉండడంతో అందరిని ఇట్టే ఆకట్టుకుంది. వీరి కాంబినేషన్ లో 2010లో బిందాస్ సినిమా వచ్చింది.

## 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు'
# టీజర్ లాంచ్ ఈవెంట్



**వుదయం:** హీరో, నిర్మాత వడ్డే నవీన్వడ్డే జిష్ణు సమర్పణలో వడ్డే క్రియేషన్స్ బ్యానర్ మీద వడ్డే నవీన్ హీరోగా, నిర్మాతగా రూపొందించిన చిత్రం 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు'. కమల్ తేజ నార్ల ఈ మూవీతో దర్శకుడిగా పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాలో వడ్డే నవీన్, రాశి సింగ్, శిల్పా తులస్కర్, వివేక్ రఘువంశీ, రఘుబాబు, శివన్నారాయణ, వడ్లమాని శ్రీనివాస్, జ్వాలా కోటి, దేవి ప్రసాద్, సూర్య, బాబా బాస్కర్, ప్రమోదిని, సాథ్విక్ రాజు, అంజలి ప్రియ, గాయత్రి చాగంటి తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ మూవీని జూన్ 19న విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో గురువారం నాడు మూవీ టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్‌లో..హీరో, నిర్మాత వడ్డే నవీన్ మాట్లాడుతూ .. 'మా నాన్న గారు చనిపోయిన తరువాత నేను నటిస్తున్న, నిర్మిస్తున్న మొదటి చిత్రమిది. నేను ఎప్పుడూ హైదరాబాద్ లోనే ఉన్నాను. ఫ్యామిలీతోనే ఉంటున్నాను. నేను ఎక్కువగా బయట కనిపించను. కానీ నా గురించి మీడియా, అభిమానులు మాత్రం ఎప్పుడూ గుర్తు చేసుకుంటూనే ఉన్నారు. అందుకు థాంక్స్. బ్రేక్ తీసుకున్నాను, వచ్చింది. నా వద్దకు వచ్చిన కథలు నచ్చలేదు, నచ్చిన కథలు నా వద్దకు రాలేదు. ఎన్నో కథలు విన్నాను. త్రిమూర్తులు పాత్ర గురించి మాత్రమే కమల్ చెప్పాడు. 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు' అనే టైటిల్ కూడా చెప్పాడు. అయితే కథ, స్క్రిప్ట్ మీద ఏడాది పాటు ఇద్దరం వర్క్ చేశాం. కథ మొత్తం రెడీ అయ్యాక షూటింగ్‌కి వెళ్లాం. హై క్వాలిటీ స్టాండర్డ్‌లో ఉంటుంది. కంటెంట్ కూడా కొత్తగా ఉంటుంది. అందరం కలిసి ఓ ఫ్యామిలీలా ఈ మూవీ కోసం పని చేశాం. రాశీ గారు అద్భుతమైన నటి. జూన్ 19న స్ట్రాంగ్ కంటెంట్‌తో 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు' ఆడియెన్స్ ముందుకు వస్తోంది. మా చిత్రం అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda,RTC X Roads, Hyderabad - 500020, Telangana.
Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.